Companies driven by speed *Choose AP.*

ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES
ALL GLOBAL DELEGATES

Summit of Ideas, Impact, and International Partnerships.

For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 103 | విజయవాడ, శుక్రవారం 14 నవంబర్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 14 November 2025 | Rs

Companies driven by speed *Choose AP.*

ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES
ALL GLOBAL DELEGATES

Summit of Ideas, Impact, and International Partnerships.

For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

ANDHRA PRADESH
India's Sunrise State

30th CII PARTNERSHIP® SUMMIT 2025
TECHNOLOGY, TRUST AND TRADE: NAVIGATING THE NEW GEOECONOMIC ORDER
14th–15th Nov, 2025 | Visakhapatnam

Issued by : Director, Information & Public Relations Dept., Andhra Pradesh.

Companies driven by speed *Choose AP.*

ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES

Summit of Ideas, Impact, and International Partnerships.

India's biggest global business summit is back!
And it is bolder than ever.

Scan for
More Details



For Registration, Visit www.partnershipsummit.com | For Queries, Contact partnership.summit@cii.in

అసైన్డ్ చట్ట సవరణపై 15న చర్చావేదిక

- ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదల భూములు పెద్దలకు కట్టబెట్టడానికి చేపట్టిన అసైన్డ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ నెల 15వ తేదీన రాష్ట్ర స్థాయి చర్చా వేదిక నిర్వహించనున్నట్లు ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, ఆవుల శేఖర్ తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగే ఈ చర్చ వేదికలో ప్రజా సంఘాలు, మేధావులు, సామాజిక సంఘాల నాయకులు పాల్గొని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై తమ వంతు సూచనలు, సలహాలు అందజేయాలని కోరారు. అసైన్డ్ భూములను అనర్హులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం ఈ చట్టాన్ని సవరిస్తూ 99 ఏళ్ల లీజులు ఇవ్వాలని ఈ నెల 10వ తేదీన నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిందని పేర్కొన్నారు.

ఆలయం బయట మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారిని గురువారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి టిటిడి అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయం బయట మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు లక్షల గృహాలకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రతి ఇంటి నుండి ఒక్క పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి, మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సినీ నటులు అంజలి, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

పెట్టుబడులు అడ్డుకునేందుకు జగన్ కుయుక్తులు

- మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నంలో జరిగే సమ్మిట్‌లో రాష్ట్రానికి రాబోతున్న లక్షల కోట్ల పెట్టుబడులను అడ్డుకునేందుకు మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుయుక్తులు పన్నుతున్నారని మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు.

టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువగళంలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇటువంటి వాతావరణం చెడగొట్టడానికి మాఫియా శక్తులు జగన్ నేతృత్వంలో పనిచేస్తున్నాయని విమర్శించారు. ఇటాంటి కుట్రలకు పాల్పడి చాలామంది జైళ్లకు వెళ్లారని, మిగిలిన వాళ్ల జాబితా కూడా సిద్ధంగా ఉందన్నారు.

ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం

పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది లేకుండా చూస్తాం

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో యుద్ధప్రాతిపదికన అనుమతులు

ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి ప్రణాళికలు

ఇండియా - యూరప్ బిజినెస్ పార్టనర్‌షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేసి యుద్ధప్రాతిపదికన కేవలం 45 రోజుల్లోనే ఎపిలో కంపెనీలకు అనుమతులు ఇస్తున్నామని, త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డేటా సెంటర్ కూడా రెండు, మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోందన్నారు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు.. ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తామని ప్రకటించారు. గురువారం విశాఖలో ఇండియా - యూరప్ బిజినెస్ పార్టనర్‌షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్ - యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పొపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, ఆర్మేనియా తదితర దేశాల ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి సహా వివిధ కంపెనీల చైర్మన్లు, సిఇఒలు, సిఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రపంచ మార్కెట్లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా ఉంటుందని తెలిపారు. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశముందని తెలిపారు. ప్రకృతి సేద్యంతో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్‌గా మారిందని తెలిపారు.

ఇండియా - యూరప్ బిజినెస్ పార్టనర్‌షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ఎపిలో ఉన్న అవకాశాలను పరిశీలించి ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని యూరప్ దేశాల పారిశ్రామికవేత్తలను కోరారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారనుందని, అందులో ఎపి ముందుంటుందని తెలిపారు. రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి, ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సిఎం వివరించారు. విశాఖ అద్భుతమైన సాగర తీర నగరమని, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని, అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఎఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోందని తెలిపారు. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటవుతోందన్నారు.

త్వరలో స్పేస్ సిటీ ఏర్పాటు

గతంలో ఐటిని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించామని చంద్రబాబు తెలిపారు. మారిన పరిస్థితుల్లో జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని, వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉందని తెలిపారు. త్వరలో స్పేస్ సిటీని ఎపిలో ఏర్పాటు చేయనున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత పెరిగిందని, సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఎపి బలంగా ఉందని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని, అందులో 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలన్నారు. ఎపికి వస్తున్న డేటా సెంటర్లకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తామని వివరించారు. పెద్ద ఎత్తున పోర్టులను నిర్మిస్తున్నామని తెలిపారు. నౌకా నిర్మాణ రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి విజన్

- 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో గూగుల్ డేటా సెంటర్ రాక
- విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో చంద్రబాబు

విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రాభివృద్ధి కోసం ఓ విజన్ తయారు చేసి అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించిందని, వాటిలో ముంబై, వారణాసి, సూరత్, విశాఖ ఉన్నాయని తెలిపారు. ఎపి అభివృద్ధికి ప్రధాని సహకారం పుష్కలంగా ఉందని వివరించారు. గురువారం సాయంత్రం విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ డాక్యుమెంట్‌ను నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యంతో కలిసి ఆయన సంయుక్తంగా ఆవిష్కరించారు. చంద్రబాబు మాట్లాడుతూ.. విశాఖ అత్యంత నివాస యోగ్య నగరమని పేర్కొన్నారు. 2038కి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, 2047కు అగ్రస్థానంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని, దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారని విమర్శించారు. కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. రూ.2.66 లక్షల కోట్ల ఎంఒయులను సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కంటే ముందే చేసుకున్నామని తెలిపారు. 17 నెలల్లోనే రాష్ట్రానికి 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగామని వివరించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో గూగుల్ డేటా సెంటర్ వస్తోందని, అనకాపల్లిలో దాదాపు రూ.లక్ష కోట్లతో స్టీల్‌ప్లాంట్ రానుందని చెప్పారు. తొమ్మిది జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్.. ఆర్థిక శక్తిగా ఆంధ్రప్రదేశ్‌ను నిర్దేశించే మోడల్‌గా నిలువనుందని పేర్కొన్నారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ (విఇఆర్) మాస్టర్ ప్లాన్ - 2040కు రూపకల్పన చేశామని, తూర్పుతీరంలో విఇఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్‌వేగా పనిచేస్తుందని చెప్పారు. తొమ్మిది జిల్లాలతో కూడిన విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు అన్ని వనరులూ ఉన్నాయని, ఈ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో తానే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తానని తెలిపారు.

నీట్, ఐఐటిల్లో ఉచిత శిక్షణ

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలల్లో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్ మొదటి ఏడాది నుంచే నీట్, ఐఐటిల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బాలురు, బాలికలకు వేర్వేరుగా శిక్షణ ఉంటుందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసి బిడ్డలకు ఉన్నత విద్యావకాశాలు అందించాలన్న లక్ష్యంతో సిఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. విశాఖలోని సింహాచలం ఎంజెపి పాఠశాలలో బాలురకు, శ్రీ సత్యసాయి జిల్లా టేకులోడు ఎంజెపి పాఠశాలలో బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ అందజేస్తామని, ప్రస్తుతం విద్యా సంవత్సరం నుంచే ఈ శిక్షణ కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఎంజెపిల్లో నీట్, ఐఐటిల్లో ఉచిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకులాల జూనియర్ ప్రన్సిపాళ్లకు పదోన్నతులు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 11 మంది జూనియర్ ప్రిన్సిపాళ్లకు, సీనియర్ ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు కల్పిస్తామన్నారు.

ఇ-క్రాప్‌కు కొర్రీ!

- ఈ సీజన్‌లో వన్‌బి విస్తీర్ణం మాత్రమే నమోదు
- నిషేధిత భూముల రైతుల్లో అయోమయం
- ఆ భూముల జాబితాను జాయింట్ కలెక్టర్ వద్దకు పంపామని చెబుతున్న విఎఎలు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

కోడూరు మండలం దింటిమెరకలో గుమ్మడి సాంబశివరావు నాలుగు ఎకరాలు, శ్రీరాంపురంలో కొప్పనాతి బుల్లియ్య మూడున్నర ఎకరాలు, కోడూరులో పెదపూడి శేషయ్య మూడు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇవి అనాధీన భూములు 22 ఎ (బి) జాబితాలో ఉన్నాయి. ఇ-క్రాప్ జాబితాలో నిషేదిత భూముల్లోని పంటల వివరాలు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. దీనిపై విఎఎలను అడిగితే జాయింట్ కలెక్టర్‌కు జాబితా పంపామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఈ ముగ్గురు రైతుల సమస్య మాత్రమే కాదు... కృష్ణా జిల్లా కోడూరు, నాగాయలంక మండలాల్లో 28 వేల ఎకరాలు 22 ఎ (బి)లో (నిషేదిత భూములు) (అనాధీన) జాబితాలో ఉన్నాయి. రైతులు పండించిన పంటలకు ఇ-క్రాప్ నమోదు ప్రక్రియను ప్రభుత్వం పూర్తిగా మార్చేసింది. దీంతో, 2025-26 ఖరీఫ్ సీజన్లో 22 'ఎ' జాబితాలోని నిషేధిత భూముల్లో సాగవుతున్న పంటల ఇ-క్రాప్ నమోదు గందరగోళంలో పడింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం రావాలన్నా, పండించిన ధాన్యం, ఇతర ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవాలన్నా ఇ-క్రాప్ నమోదును ప్రభుత్వం తప్పనిసరి చేసింది. 2024-25 ఖరీఫ్, రబీ సీజన్లలో వన్-బి అడంగల్‌తో సంబంధం లేకుండా 22 'ఎ' నిషేధిత భూముల్లో పండించిన పంటల వివరాలనూ గ్రామీణ వ్యవసాయ సహాయకులు (విఎఎ) ఇ-క్రాప్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

ఈ భూముల్లో పండిన ధాన్యం ఉత్పత్తులను కొనుగోలు చేసింది. 2025-26 సీజన్లో ఈ భూముల్లో పండిన పంటలను విఎఎలకు క్షేత్రస్థాయిలో ఇ-క్రాప్ నమోదు చేసే అవకాశాన్ని కల్పించలేదు. దీంతో, ఈ భూముల జాబితాలను జిల్లా జాయింట్ కలెక్టర్ మాత్రమే పరిశీలించి ఇ-క్రాప్ చేస్తారని విఎఎలు రైతులకు చెబుతున్నారు. కృష్ణా జిల్లాలో 18,354 ఎకరాలు 22 (ఎ) షరతులుగల పట్టా భూముల జాబితాలో ఉన్నాయి. 2022 సంవత్సరంలో ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించారు. ఈ క్రమంలో కొన్ని అక్రమాలు జరిగాయంటూ ఈ భూములను టిడిపి కూటమి ప్రభుత్వం తిరిగి నిషేధిత జాబితాలో చేర్చింది. ఇప్పుడు ఈ భూముల్లో సాగు చేస్తున్న పంటలను ఇ-క్రాప్‌లో చూపకపోవడంతో పంట నష్టపరిహారం పొందే విషయంలోనూ, పంటను అమ్ముకొనే విషయంలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇ-క్రాప్‌లో చూపాలని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

అధికారం వచ్చాక మాట మార్చారు

- భూ బ్యాంక్ పేరుతో రియల్ ఎస్టేట్
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్, అమరావతి బ్యూరో

అధికారం రాక ముందు ఒక మాట, వచ్చిన తరువాత ఒక రకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య విమర్శించారు. గురువారం కర్నూలు సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తాను అధికారంలోకి వస్తే సంపద సృష్టించి అభివృద్ధి చేస్తానని చంద్రబాబు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 17 నెలల కాలంలో రూ.రెండులక్షల 50 వేల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని పరిశ్రమలు స్థాపించారు? ఎన్ని ఉత్పత్తులు పెంచారు? ఎంత సంపద సృష్టించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరుతో కార్పొరేట్ సంస్థలకు భూములు దోచిపెడుతున్నారని విమర్శించారు. విశాఖలో టిసిఎస్‌కు ఎకరా 19 పైసల చొప్పున కట్టబెట్టారని, ఈ ప్రాజెక్టు వలన ఎంతమందికి ఉపాధి వస్తుందో చెప్పాలని ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం షిర్డీసాయి కంపెనీకి భూములు కేటాయించడాన్ని వ్యతిరేకించిన చంద్రబాబు నేడు అదే షిర్డీసాయి కంపెనీకి 8,600 ఎకరాల భూములు ఎలా కట్టపెట్టారని ప్రశ్నించారు. భూ బ్యాంక్ పేరుతో నియోజకవర్గానికి లక్ష ఎకరాలు గుర్తించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కర్నూలు జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు కడతాననడం దుర్మార్గమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అవలంబిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో సమరశీల పోరాటాలు చేస్తామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, పి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం 18న ఆందోళనలు

సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలన్న సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీన ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. కేంద్రంలో మోడీ అధికారం చేపట్టినప్పటి నుంచీ దళితులు, గిరిజనులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ తరహాలో రాష్ట్రంలోనూ జనగణన సందర్భంగా కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

భూమి లీజు కాలపరిమితి 66 ఏళ్లకు పెంపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నియోజకవర్గ, మండల కేంద్రాల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీలకు భూములు లీజుపై కేటాయించే ఉత్తర్వులను ప్రభుత్వం సవరించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2017లో విడుదల చేసిన ఉత్తర్వుల్లో అర్హత కలిగిన పార్టీలకు నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 0.30 ఎకరాల భూమిని 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన కేటాయించడం, అనంతరం పార్టీ మనుగడలో ఉంటే లీజును 99 ఏళ్లకు పునరుద్ధరించడం వంటి అంశాలు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లీజు కాలపరిమితిని 66 ఏళ్లకు సవరిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

దీక్ష చేస్తున్న విల్సన్‌కు, సుధాకు మద్దతు తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, అంద్ర మాల్యాద్రి

అంబేద్కర్ భవన్ పూర్తి చేయాలని నిరవధిక దీక్ష

- మద్దతు తెలిపిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విఎస్ఆర్, కెఎస్ లక్ష్మణరావు, మాజీ మంత్రి డొక్కా
- అధికారుల హామీతో దీక్ష విరమణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని ఎసి కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్, డిగ్రీ కళాశాల ప్రాంతీయ విద్యా సంచాలకుల కార్యాలయ ప్రాంగణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జాషువా భవన్ నిర్మాణ పనులను తక్షణం ప్రారంభించి పూర్తి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుధా మూకిరి గురువారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు పూలమాల వేసి ప్రారంభించారు. దీక్షలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, సిపిఎ నగర కార్యదర్శి నళినీకాంత్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.వినయ్‌కుమార్ పాల్గొని మద్దతు పలికారు. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ... భవనాలను పూర్తి చేసి, ఎస్‌సి, ఎస్‌టి, పేద విద్యార్థులకు పోటీ పరీక్షలలో శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవనం పూర్తి అయ్యేలోపు మరొక భవనంలో స్టడీ సెంటర్ ఏర్పాటు చేసి, కోచింగ్ ప్రారంభించాలని కోరారు. గుంటూరు ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ వెంకటేశ్వర్లు నిరవధిక దీక్ష వద్దకు వచ్చి సిఎస్ఆర్ నిధుల ద్వారా ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ భవన్ పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. వివిధ సంఘాల నాయకులు ఎ.కిషోర్, కైలా జయసుధ, బత్తుల అనిల్, మద్దు ప్రేమ జ్యోతి బాబు తదితరులు మద్దతు పలికారు.

కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్

పరిశ్రమల చూపు ఎపి వైపు

- ఐటి కంపెనీల శంకుస్థాపనలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి - మధురవాడ, ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు కంపెనీల యజమానులు మొగ్గుచూపుతున్నారని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో జరుగుతున్న సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన గురువారం మధురవాడ ఐటి సెజ్‌లో ఐదు కంపెనీలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రూ.3,800 కోట్లతో ఏర్పాటు చేసే ఈ కంపెనీల ద్వారా సుమారు 30 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రానున్న నేపథ్యంలో ఇతర కంపెనీలూ క్యూ కడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని సైతం అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. నాడు సిఎం చంద్రబాబు హైదరాబాద్‌ను ఎలా అభివృద్ధి చేశారో అలానే ఎపిని చేసి చూపించనున్నామన్నారు. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. లోకేష్ భూమి పూజ చేసిన కంపెనీల్లో సైల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్ వేర్, టెక్ తమ్మిన, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె రహేజా మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్, కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఉన్నాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఎపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గనుల వేలం కోసం ప్రీ ఆక్షన్ కమిటీల ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గనుల వేలానికి ముందు భూమి షెడ్యూలింగ్ సమస్యల పరిష్కారానికి గనులు, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రీ ఆక్షన్ కమిటీలు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి కమిటీకి చైర్మన్‌గా గనుల శాఖ డైరెక్టర్, కన్వీనర్‌గా జాయింట్ డైరెక్టర్, సభ్యులుగా రెవెన్యూ, అటవీ శాఖల జాయింట్ డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్ స్థాయికి తక్కువ కానటువంటి సంబంధిత శాఖల అధికారిని నియమించాలని స్పష్టం చేశారు. ఈ కమిటీ జిల్లా స్థాయి కమిటీల నుంచి వచ్చిన నివేదికలను, సిఫార్సులను సమీక్షించడం, జిల్లాలో ముందుస్తు వేలం కార్యకలాపాల పురోగతిని పర్యవేక్షించడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం వంటి చర్యలను తీసుకుంటుంది. రెండు నెలలకు ఒక పర్యాయం సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీకి చైర్మన్‌గా జిల్లా జాయింట్ కలెక్టర్, కన్వీనర్‌గా గనుల శాఖ జిల్లా అధికారి, సభ్యులుగా రెవెన్యూ, అటవీ శాఖల జిల్లా అధికారులు, ఆహ్వానితులుగా ఆయా మండలాల తహశీల్దారులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సంబంధిత శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గనుల శాఖ సూచించిన అన్ని ప్రధాన ఖనిజ బ్లాక్‌ల భౌగోళిక నివేదికలు, బ్లాక్ సరిహద్దులను సమీక్షించడం, భూమి వర్గీకరణ, యాజమాన్య స్థితి, అటవీ ఓవర్‌లైన్‌లను పరిశీలించడం, రాష్ట్రస్థాయి కమిటీ సమీక్ష కోసం సమగ్ర నివేదికలు సమర్పించడం వంటి అంశాలను ఈ కమిటీలు నిర్వహించాలని, ప్రతి నెలా సమావేశం కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చిట్టంవలస పిఎస్‌పి 1800 మెగావాట్లకు పెంపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అల్లూరి సీతారామరాజు జిల్లా చిట్టంవలస నవయుగకు చెందిన పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుతూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం 800 మెగావాట్ల సామర్థ్యాన్ని 1800 మెగావాట్లకు పెంచేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం జివో 94ను విడుదల చేశారు. నెడ్‌కాప్ ఎమ్‌డి ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం తీసుకునట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రైవాడ రిజర్వాయర్ నుంచి ఈ ప్రాజెక్టుకు వన్ టైం ఫిల్లింగ్ కింద 26.40 ఎంసిఎం నీటి కేటాయింపులు ఉంటాయని తెలిపారు.

గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం

- మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్లలో గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఢిల్లీలో జరిగిన గిరిజన వ్యాపార సమ్మేళనం-2025లో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువాల్ ఓరంతో కలిసి మంత్రి పియూష్ గోయల్ మాట్లాడారు. గిరిజన వర్గాలకు సాధికారత కల్పించేందుకు, వారి చేతి వృత్తి నైపుణ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించడానికి సంయుక్తంగా కృషి చేస్తామని గోయల్ పేర్కొన్నారు. ఎగుమతి సామర్థ్యం ఉన్న అన్ని గిరిజన ఉత్పత్తులకు వివిధ మార్గాల ద్వారా వాణిజ్య శాఖ నుంచి పూర్తి మద్దతును అందిస్తామన్నారు.

చైనాలో సాంకేతిక తరంగం

- బ్యాకింగ్ రంగాన్ని మించిన ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ వృద్ధి
- అధునాతన టెక్ ఆవిష్కరణల ద్వారా ప్రపంచ అభివృద్ధికి ఊతం

6

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 103 | విజయవాడ, శుక్రవారం 14 నవంబర్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 14 November 2025 | Rs

స్పిన్నర్లకు స్వర్గధామం... 10

దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ నేటినుంచే.. • ఉదయం 9.30గం॥ల నుంచి

విఎంఆర్‌డిఎ సిబ్బందిని ప్రశ్నిస్తున్న సర్పంచ్, స్థానిక రైతులు (ఫైల్)

భోగాపురంలో రహస్య భూ సర్వే

భూముల గుర్తింపునకు ప్రత్యేక బృందం

విఎంఆర్‌డిఎ ఆధ్వర్యాన రియల్ ఎస్టేట్‌కు సన్నాహాలు?

ఐటి పరిశ్రమల పేరిట మరికొంత

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతంలో రహస్య భూ సర్వే జరుగుతోంది. విఎంఆర్‌డిఎ ఆధ్వర్యాన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారికి, ఎయిర్‌పోర్టు రహదారులకు సమీపంలోగల భూములను గుర్తించేందుకు విఎంఆర్‌డిఎ ఆధ్వర్యాన ప్రత్యేక బృందాన్ని నియమించింది. ఎంత భూమి దొరికితే అంత గుర్తించాలని రెవెన్యూ, సర్వే సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. మూడు పంటలు పండే వ్యవసాయ భూమి అయినా, కోనసీమను తలపించే కొబ్బరి తోటలైనా, చివరకు పేద రైతుకున్న పది సెంట్ల భూమైనా లాక్కొని లేఅవుట్లు వేయాలని నిర్దేశించింది. అక్కడక్కడా భౌతిక పరిస్థితులు ఆటంకంగా మారినా... కనీసం 20 ఎకరాలు ఉన్న ప్రతి ప్రదేశాన్ని ల్యాండ్ పార్సిల్ మిగతా 6లో

నాకు తెలీదు..

విఎంఆర్‌డిఎ తరపున ఏం చేస్తున్నారో నాకు తెలియదు. అధికారికంగా నాకు ఎలాంటి సమాచారమూ లేదు. ఆ సిబ్బంది మాత్రం నా దగ్గరకు వచ్చి వెళ్తున్నారు. అంతే...

ఎం.రాములమ్మ, తహశీల్దార్, భోగాపురం మండలం

మాకు చెప్పకుండా మా ఊరిలో సర్వేలా?

పంచాయతీకి ఎటువంటి సమాచారం లేకుండా మా పంచాయతీ పరిధిలో సర్వేలు చేస్తున్నారు. ఎందుకని అడిగితే చెప్పడం లేదు. ఇప్పటికే ఎయిర్‌పోర్టు పేరిట భూములు లాక్కోవడంతో చాలావరకు రైతులు, పేదలు భూములు కోల్పోయారు. ఇంకా మాకు తెలియకుండా దోచుకుందామనుకుంటే చూస్తూ ఊరుకునేది లేదు. రహస్య సర్వేలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

మట్టా అయ్యప్ప రామకృష్ణారెడ్డి, గూడెపువలస సర్పంచి

ఎవరి ధీమా వారిదే !

- నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

పాట్నా : దేశవ్యాప్తంగా ఆసక్తి రేపిన బీహార్ శాసన ఎన్నికల ఫలితాలు, అలాగే తెలంగాణలోని జూబ్లీహిల్స్ సహా పలు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపు, ఫలితాలు ఒకే రోజు కావడంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం పూర్తి చేసింది. ఎగ్జిట్‌పోల్స్ సర్వే ఫలితాలు వచ్చినా.. ఎన్‌డిఎ, మహాగట్‌బంధన్ గెలుపు తమదంటే.. తమదేనంటూ ధీమా వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో రెండు విడతల్లో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లెక్కబెట్టేందుకు కౌంట్‌డౌన్ మొదలైంది. శుక్ర వారం బీహార్‌లోని 243 స్థానాలకు జరిగే కౌంటింగ్‌కు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశామని కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) తెలిపింది. లెక్కింపు కేంద్రాలకు 243 మంది పరిశీలకులు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలో 243 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఒలు) ఓట్ల లెక్కింపును నిర్వహిస్తారు. ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో-అబ్జర్వర్‌తో కూడిన 4,372 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పోల్ అథారిటీ తెలిపింది. అభ్యర్థులు నియమించిన 18 వేల మందికి పైగా కౌంటింగ్ ఏజెంట్లు కూడా లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షిస్తారని పేర్కొంది. ఉదయం 8 గంటలకు లెక్కింపు మొదలవుతుంది. మధ్యాహ్నానికి కల్లా అంచనాగా విజేత ఎవరో తేలిపోనుంది. సిఇసి ఆదేశాల ప్రకారం.. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఉదయం 8.30 గంటలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఇవిఎంలు) లెక్కింపు ప్రారంభమవుతుంది. కాగా కౌటింగ్ సందర్భంగా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆర్‌జెడి తన శ్రేణులను ఇప్పటికే జాగృతపర్చింది. ఇవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పరిణామాలను పరిశీలిస్తూవుండాలని, కౌంటింగ్ సమయంలోనూ అప్రమత్తంగా ఉండాలని ఆర్‌జెడి అధినేత తేజస్వీ యాదవ్ కార్యకర్తలను ఆదేశించారు.

సిఐఐ సదస్సుకు ఒక్కరోజు ముందే..

భారీగా ఒప్పందాలు

35 సంస్థలతో ఎంఓయులకు నిర్ణయం • రెన్యూ పవర్ సంస్థతో రూ.62 వేల కోట్లకు ఒప్పందం

రెన్యూ కంపెనీతో ఎంఒయు కుదుర్చుకుంటున్న సిఎం చంద్రబాబు, నారా లోకేష్ తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఐఐ సదస్సుకు ఒక్క రోజు ముందే వివిధ సంస్థలతో చర్చల ప్రక్రియను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఒప్పందాలు కుదుర్చుకుంది. బుధవారం సాయంత్రానికే విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ వెంటనే స్వయంగా చర్చల్లో భాగస్వాములయ్యారు. గురువారమంతా ఇదే ప్రక్రియ సాగింది. ఫలితంగా 35 సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకోవడానికి నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్రప్రభుత్వ అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రానికే వీటిలో ఆరు సంస్థలతో ఒప్పందాల ప్రక్రియ పూరయ్యింది. మిగిలిన సంస్థలతో కూడా రాత్రిలోగా ఒప్పందాలను పూర్తి చేస్తామని అధికారులు ప్రకటించారు. వీటిలో సిఆర్‌డిఎకు సంబంధించి ఎనిమిది, ఇంధనరంగంలో ఐదు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో నాలుగు, మౌళికాభివృద్ధి రంగంలో మూడు, పరిశ్రమల రంగంలో తొమ్మిది ఒప్పందాలు ఉన్నాయి. రెన్యూ పవర్ సంస్థతో రూ.62 వేల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేసుకున్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ముందస్తు ఒప్పందాల్లో ఇదే పెద్దదని అధికారులు చెబుతున్నారు. అలాగే ఇ జౌల్ సంస్థతో మరో రూ.19 వేల కోట్ల పెట్టుబడిపై ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే తైవాన్ దేశానికి చెందిన ప్రయివేటు ఇండస్ట్రియమ్ పార్క్‌తో రూ.1200 కోట్ల, కోరమాండల్ సంస్థతో రెండు వేల కోట్లు, హీరో ఫ్యూచర్ ఎనర్జీ సంస్థతో 15 వేల కోట్లతో, జూల్ సంస్థతో రూ.1500 కోట్లతో ఒప్పందాలు జరిగాయి.

రెన్యూతో బాబు, లోకేష్ చర్చలు

పవర్ సెక్టార్‌లో కీలకమైన రెన్యూ సంస్థతో నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి లోకేష్ చర్చించారు. రాష్ట్రంలో రూ.82 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సిఇఒ సుమంత్ సిన్హా సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆ వెంటనే ఇందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం కూడా చేసుకున్నారు. తక్కువ ధరకే విద్యుత్‌ను విని యోగదారులకు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా చంద్రబాబు సిన్హాకు వివరించారు. గూగుల్ డేటా విశాఖ వస్తున్న నేపథ్యంలో అందుకు అవసరమైన విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు తాము సిద్ధమని సిన్హా ముఖ్యమంత్రికి చెప్పారు. అనంతరం మీడియా ప్రతినిధులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడుతూ రెన్యూ పవర్ గతంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిందని, తిరిగి ఇప్పుడు వస్తున్నదని చెప్పారు. రెన్యూ పవర్ ఆధ్వర్యాన అనంతపురంలో దేశంలోనే అతి పెద్దదైన 2.8 గిగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. రైతులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసే ఆలోచన కూడా రెన్యూ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనిపైనా సిన్హాతో ముఖ్యమంత్రి చర్చించారు.

4 గిగావాట్లకు ఒప్పందం

విద్యుత్ రంగంలోనే మరో నాలుగు గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అనకాపల్లిలో టాయ్ పార్కు ఏర్పాటుచేసేందుకు పాల్స్ ప్లష్ సంస్థ, రామాయపట్నం వద్ద ఫర్నీచర్ క్లస్టర్ సిటీని ఏర్పాటుచేసేందుకు స్వీడన్‌కు చెందిన జూల్ గ్రూప్ సంస్థలు ముందుకు వచ్చాయి.

ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం

- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో యుద్ధప్రాతిపదికన అనుమతులు
- ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి ప్రణాళికలు
- ఇండియా - యూరప్ బిజినెస్ పార్టనర్‌షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు

2

మాజీ మంత్రి పెద్దిరెడ్డిపై కేసు

- అటవీ భూముల ఆక్రమణ వీడియో విడుదల చేసిన పవన్ కల్యాణ్
- విచారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

చిత్తూరు జిల్లాలోని అటవీ భూములను ఏరియల్ సర్వే చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి, వైసిపి నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కేంద్రంగా చిత్తూరు జిల్లా అటవీ భూముల వ్యవహారంలో కీలక మలుపు చోటుచేసుకుంది. ఆయనతోపాటు, ఆయన కుటుంబ సభ్యులపై అటవీ శాఖ కేసు నమోదు చేసింది. ఎ1గా ఎంపి మిథున్‌రెడ్డిని పేర్కొంది. విచారణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కొద్ది రోజుల క్రితం ఈ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించిన డిప్యూటీ ముఖ్యమంత్రి, రాష్ట్ర పర్యావరణ అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డితోపాటు, ఆయన కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అటవీభూములను ఆక్రమించారని పేర్కొంటూ గురువారం వీడియోను విడుదల చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన విడుదల చేసిన వీడియోలో మంగళంపేట అటవీ భూములను ఆక్రమించారని, రెవెన్యూ రికార్డులను కూడా తారుమారు చేశారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలోనూ పవన్ కల్యాణ్ ఈ విషయాలను ప్రస్తావించిన విషయం తెలిసిందే. తాజాగా వీడియోను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయడంతో పాటు, తక్షణమే విజిలెన్స్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పవన్ కల్యాణ్ ఈ ఆదేశాలు జారీచేసిన కాసేపటికే అటవీశాఖ రంగంలోకి దిగింది. చిత్తూరు జిల్లా పులిచెర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భారత న్యాయసంహిత ప్రకారం రాష్ట్ర అటవీ చట్టంలోని 61(2), 20(1), (డి)(2), 52(డి) ప్రకారం కేసులు నమోదు చేసింది. ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎ1గాను, ఎ2గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎ3గా పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, ఎ4గా పెద్దిరెడ్డి ఇందిరమ్మ పేర్లను నమోదు చేశారు. గురువారం సాయంత్రం మిగతా 8లో

నేటి నుంచి 'సదరం' స్లాట్లు

- ఉచితంగానే సేవలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వికలాంగుల కోసం నిర్వహించే 'సదరం' స్లాట్ల బుకింగ్ శుక్రవారం నుంచి పున:ప్రారంభించనున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సాంకేతిక కారణాలతో సెప్టెంబర్ నెలాఖరు నుంచి నిలిచిన బుకింగ్‌లు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. డిసెంబర్ నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే వెయిటింగ్ లిస్టులో వేచి ఉన్న సుమారు 10వేల మందికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. వికలాంగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సర్టిఫికెట్ ముద్రణను ఉచితంగానే జారీచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సోమవారం సామాజిక ఆస్పత్రుల్లో, మంగళవారం ప్రాంతీయ, జిల్లా, బోధనాస్పత్రుల్లో వైద్యుల ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

అమెరికాలో ముగిసిన షట్‌డౌన్

- బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం
- ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం

ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై సంతకం చేస్తున్న ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ఎట్టకేలకు ముగిసింది. అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్.. బుధవారం ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై సంతకం చేశారు. దీంతో అమెరికా చరిత్రలోనే 43 రోజుల పాటు కొనసాగిన అత్యంత సుదీర్ఘమైన ఈ షట్‌డౌన్ అధికారికంగా ముగిసినట్టయ్యింది. ఈ షట్‌డౌన్‌తో వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులు వేతనం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక విమానాలు ఆలస్యమయ్యాయి. కొన్ని రద్దు కూడా అయ్యాయి. ఫుడ్ బ్యాంకుల ముందు పొడవైన క్యూలు కనిపించాయి. ఇప్పుడు షట్‌డౌన్ ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఓవల్ ఆఫీస్‌లో సంతకం చేసే ముందు ట్రంప్ మాట్లాడారు. "ఈ రోజు మేము స్పష్టమైన సందేశాన్ని పంపిస్తున్నాం. మేము ఎప్పుడూ దోపిడీకి తలవంచం" అని అన్నారు.

కాంగ్రెస్ ఆమోదం తర్వాత బిల్లుపై సంతకం

అంతకముందు అమెరికా ప్రతినిధుల సభ షట్‌డౌన్ ఎత్తివేతకు సంబంధించిన బిల్లును ఆమోదించింది. రిపబ్లికన్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఈ సభలో 222-209 తేడాతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. ఆ తర్వాత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంతకం కోసం బిల్లును పంపారు. కాంగ్రెస్ ఆమోదించిన రెండు గంటల తర్వాత ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్ సంతకం చేసే కార్యక్రమం జరిగింది. ట్రంప్ సంతకంతో ఫెడరల్ ఉద్యోగులు గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) నుంచే తిరిగి తమ పనిలో చేరే అవకాశం ఉంది. ఈ బిల్లును ఇప్పటికే సెనెట్ ఆమోదించిన విషయం విదితమే.

తీవ్ర ప్రభావాన్ని చూపిన షట్‌డౌన్

అమెరికా దేశ చరిత్రలో ఈ షట్‌డౌన్ నిలిచిపోనున్నది. ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి అమెరికాలోని ఆర్థిక వృద్ధి, ఫెడరల్ సేవలు, ప్రజల జీవనంపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్నే చూపింది. సుమారు 14 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులకు జీతాలు ఆలస్యమయ్యాయి. సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్ఏపీ) వంటి ఆహార సహాయ పథకాలు 4.2 కోట్ల మంది అమెరికన్లకు ఆటంకాన్ని కలిగించాయి. కొన్ని అధికారిక అంచనాల ప్రకారం ఈ షట్‌డౌన్ ఆర్థిక వృద్ధిని మిగతా 6లో

ఢిల్లీలో గాలి నాణ్యత పెంచడానికి యంత్రాల ద్వారా నీటిని వెదజల్లుతున్న దృశ్యం

మాస్కులు ధరించినా ఫలితం లేదు

- ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో వాయు కాలుష్యం అత్యంత తీవ్రమైన స్థాయిల్లో వుండడం పట్ల అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేవలం ముఖానికి మాస్కులు ధరించడం కూడా సరిపోదని వ్యాఖ్యానిస్తూ వీడియో కాన్ఫరె న్సింగ్ ద్వారా విచారణలకు హాజరు కావాల్సిందిగా సీనియర్ న్యాయవాదులకు సూచించింది. వర్చువల్‌గా అవకాశం వున్నపుడు వారు రోజూ కోర్టుకు రావడం ఎందుకని ప్రశ్నించింది. ఈ వాయు కాలుష్యం శాశ్వత నష్టాన్ని కలగచేస్తుంది, అందువల్ల దయచేసి వీడియో కాన్ఫరెన్సింగ్ అవకాశాన్ని ఉపయోగించుకోవడం మంచిదని సీనియర్ న్యాయవాదులను ఉద్దేశిస్తూ జస్టిస్ పి.ఎస్.నరసింహా వ్యాఖ్యానించారు. దీనిపై చీఫ్ జస్టిస్‌తో కూడా చర్చిస్తామని చెప్పారు. గురువారం ఉదయమే దట్టమైన పొగమంచుతో ఢిల్లీ ప్రజలకు తెల్లవారిన నేపథ్యంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు వెలువడ్డాయి. వరుసగా మూడో రోజు కూడా ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలోనే వుంది. దీనివల్ల ఆరోగ్య వంతులైన వ్యక్తులు కూడా తీవ్రమైన ముప్పులను ఎదుర్కోనాల్సి వస్తుంది. ఇప్పటికే శ్వాసకోశ లేదా హృదయ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మరింత ప్రమాదానికి గురవుతారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విషయాన్ని ప్రాధాన్యతగా స్వీకరించి విచారణకు చేపట్టాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరడంతో 17వ తేదిన విచారణ చేపడతామని ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ చెప్పారు.

అల్ ఫలా వర్శిటీ సభ్యత్వం రద్దు

ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో భారత విశ్వవిద్యాలయాల సంఘం నిర్ణయం

- మరోవైపు నాక్ షోకాజ్ నోటీసులు
- వర్శిటీలో కొనసాగుతున్న సోదాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై విచారణ జరుపుతున్న దర్యాప్తు సంస్థలు ప్రస్తుతం హర్యానాలోని 'అల్ - ఫలా విశ్వవిద్యాలయం'పై దృష్టిని కేంద్రీకరించిచాయి. గురువారం కూడా ఈ విశ్వవిద్యాలయంలో దర్యాప్తు సంస్థలు సోదాలు నిర్వహించాయి. పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత విశ్వ విద్యాలయాల సంఘం (ఎఐయు).. 'ఆల్ ఫలా' వర్శిటీకి సభత్వాన్ని రద్దు చేసింది. ఈ మేరకు గురువారం నాడు ఎఐయు ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) కూడా అల్ ఫలా వర్శిటీకి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆ విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో గుర్తింపు గురించి తప్పుడు సమాచారం ప్రచురించినందుకుగానూ ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలిపింది. 'అల్-ఫలా వైద్య కళాశాల న్యాక్ గుర్తింపు పొందకుండానే తన వెబ్‌సైట్ గుర్తింపు ఉందని బహిరంగా ప్రదర్శించింది. కనీసం అక్రిడేషన్ కోసం దరఖాస్తు కూడా చేసుకోలేదు. ఇది పూర్తిగా తప్పు. ప్రజలను, ముఖ్యంగా తల్లిదండ్రులు, విద్యార్థులను తప్పుదారి పట్టించడమే అవుతుంది' అని నోటీసుల్లో పేర్కొంది.

రూం నంబర్ 13లో ప్లానింగ్

అల్ ఫలా యూనివర్సిటీలో దర్యాప్తు అధికారుల తనిఖీల్లో అనేక సంచలన విషయాలు వెలుగుచూసినట్లు జాతీయ మీడియా తన కథనాల్లో పేర్కొంది. ఆ కథనాల ప్రకారం..అక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు తనిఖీల్లో గుర్తించారు. ఇందులో ఇప్పటికే అరెస్టైన మరో డాక్టర్ ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్రకుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను ఉమర్, ముజమ్మిల్ సేకరించినట్లు తెలిసింది. ఈ గదిలో సోదాలు జరిపిన పోలీసులు కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అటు ముజమ్మిల్‌తో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గదిలో సోదాలు చేసిన అధికారులు మూడు డైరీలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులకు లభించిన డైరీలో ఏముంది?

ఈ డైరీలను పరిశీలించిన దర్యాప్తు అధికారులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో వరుస పేలుళ్లకు వీరు ప్రణాళికలు చేసినట్లు గుర్తించారు. 4 నగరాల్లో ఇద్దరు చొప్పున మొత్తం 8 మంది పేలుళ్లకు కుట్ర పన్నినట్లు తెలిపారు. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు మిగతా 6లో

విజయవాడలో దారుణం

- పట్టపగలే నడిరోడ్డుపై భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి- విజయవాడ

విజయవాడ నగరంలో పట్టపగలే నడిరోడ్డుపై భార్యను భర్త కిరాతకంగా హత్య చేశాడు. స్థానికుల కథనం ప్రకారం... విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న సరస్వతి (25), భవానీపురంలోని శ్రేయాస్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న విజయ్ 2022 ఫిబ్రవరి 14న ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ప్రస్తుతం రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. అనుమానంతో భార్యతో భర్త తరచూ గొడవపడుతుండేవాడు. దీంతో, గత కొంతకాలంగా కుమారుడితో కలిసి సరస్వతి వేరుగా ఉంటోంది. ఈ క్రమంలో ఆమెపై భర్త కక్ష పెంచుకున్నాడు. విన్స్ ప్రైవేటు ఆస్పత్రిలో విధులు ముగించుకుని గురువారం ఇంటికి వెళ్తున్న సరస్వతిని విజయవాడలోని స్వాతి ప్రెస్ సమీపంలో మెడపై పొడిచి, గొంతుకోసి హత్య చేశాడు. నిందితుడిని సూర్యారావుపేట పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంపాదకీయం

ఆకలి భారతం!

భారతదేశం ఇంకా తీవ్ర ఆకలితో ఉన్న దేశాల జాబితాలోనే ఉందని ఐక్య రాజ్యసమితి తాజా నివేదిక వెల్లడించటం- మన పాలకులు చెప్పే గొప్పలను తుత్తునియలు చేస్తోంది. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా అవతరించామంటూ మోడీ ప్రభుత్వం మోగిస్తున్న డాంబికాల ఢంకాకు ఆకలి సూచి అందించిన అంకెల సమాచారం పెద్ద చిల్లునే పెట్టింది. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) లో భాగంగా రూపొందించిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ) ప్రకారం... ప్రపంచంలో ఎక్కువమంది ఆకలితో నిద్రపోతున్న ఐదు దేశాల్లో మనదీ ఒకటి. మనదేశంలో 24.3 కోట్ల మంది రోజూ ఆకలితోనో, అర్ధాకలితోనో పొద్దుబుచ్చుతున్నట్టు ఐక్యరాజ్య సమితి అధ్యయనంలో తేలింది. ఆకలి విషయంలో పాకిస్తాన్, ఇథియోపియా, నైజీరియా, కాంగో సరసన మన దేశమూ ఉండడం చాలా శోచనీయం. ప్రపంచంలో 110 కోట్ల మంది ఆకలితో అల్లాడుతుంటే- అందులో 40 శాతం మంది ఈ ఐదు దేశాల్లోనే ఉన్నారు.

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సహకారంతో యుఎన్‌డిపి 127 దేశాల్లో ఈ సర్వేను నిర్వహించింది. ప్రజలకు ఆహారం మెరుగ్గా అందుతున్న దేశాల్లో మనది 102వ స్థానం కావటం ఆందోళనకరం. మనపక్కన ఉన్న శ్రీలంక (61), నేపాల్ (72), బంగ్లాదేశ్ (85) మనకన్నా ముందు స్థానాల్లో ఉన్నాయి. ఇటీవలి కాలంలో తీవ్ర రాజకీయ సంక్షోభాలను ఎదుర్కొన్న ఈ దేశాలు తమ ప్రజలకు తగినంత ఆహారం సమకూర్చటం లో మనకన్నా ముందు పీఠిన నిలవటం గమనార్హం.

మనదేశం ఆహార ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ- ఆకలి, పోషకాహారలోపం కొనసాగటం అత్యంత అసమతుల్య ఆర్థికాభివృద్ధికి అద్దం పడుతోంది. సంపన్నులు మరింత సంపన్నులు కావటం, పేదలు మరింత పేదలుగా దిగజారటం అసమ అభివృద్ధిలోని తీవ్రమైన దుర్లక్షణం. మనదేశంలో సంపన్నుల అభివృద్ధి పథాలు, వారి కొరకు నిర్మితమయ్యే సౌకర్యాల స్వర్గధామాలు ప్రాచుర్యం పొందినంతగా- సామాన్యుల స్థితిగతులు, పేదల రోజువారీ బతుకు పాట్లు ప్రచారం పొందవు. చర్చలోకి రావు. కానీ, రోజుకు నూట అరవై రూపాయల ఆదాయం కూడా పొందలేని పౌరులు పుష్కలంగా ఉన్న దేశం మనది. ఇండియాలో ఆహార పంపిణీలో తీవ్రమైన అంతరం ఉందని, పేదరికం, పిల్లల్లో పోషకాహార లోపం, పారిశుధ్య లోపం హెచ్చుస్థాయిలో ఉన్నాయని యుఎన్‌డిపి నివేదిక ఎత్తిచూపింది.

మనదేశంలో కార్పొరేట్ల అడుగులకు మడుగులొత్తే ప్రజావ్యతిరేక పాలక విధానాలు దారిద్ర్యాన్ని పెంచటానికి కారణమవుతున్నాయి. పిల్లల చదువులకు, కటుంబ సభ్యుల వైద్యావసరాలకు ఉన్న ఆస్తులను, ఆదాయాలను కోల్పోతున్న కుటుంబాలు ఏటేటా పెరుగుతున్నాయని కోవిడ్ కాలం నాటి దుర్భర పరిస్థితి వెల్లడి చేసింది. మౌలికమైన విద్యా వైద్య రంగాల్లో పెనవేసుకుపోయిన ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ సామాన్యుల ఉసురు తీస్తున్నాయి. దేశానికి తిండిని అందించే వ్యవసాయ రంగంలో నిత్యం సంక్షోభం ఆవహించే ఉంటుంది. గిట్టుబాటు ధర లేకపోవటం, మార్కెట్టు సమస్యలు, పెట్టుబడులు ఏటేటా పెరగటం ... ఆ రంగాన్ని ఆధారంగా చేసుకొని బతుకుతున్న కోట్లాది కుటుంబాలను అతలాకుతలం చేస్తున్నాయి. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ల కేంద్రంగా తప్ప- సామాన్య ప్రజల జీవనావసరాలకు ఆలంబనగా పాలకుల విధానాలు ఉండడం లేదు. ఈరీత్యా పైకి అభివృద్ధి పూనకాలను ప్రచారంలో ఊదరగొడుతున్నా - పునాది రంగాలు ఊతం లేక విలవిల్లాడుతున్నాయి.

ఈ వాస్తవాలను మరుగున పర్చి, దేశాన్ని ఉద్వేగాలూ, ఉన్మాదాలతో ఊగించటం మోడీ ప్రభుత్వం ఒక వ్యూహంగా సాగిస్తోంది. ఈ ధోరణి ఏ సమస్యనూ పరిష్కరించదు. ప్రపంచంలో 82 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతుంటే - అందులో 20 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నారు. రోజూ పస్తులతో పడుకుంటున్న అన్నార్తుల్లో 24 శాతం మంది మనవాళ్లే! ఆకలి, పోషకాహార లేమి కారణంగా రోజూ 4500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఇలాంటి దుస్థితి నుంచి బయటపడాలంటే కార్పొరేట్లను పెంచి పోషించే నయా ఉదార విధానాలకు స్వస్తి చెప్పాలి. దుర్భర దారిద్ర్యాన్ని తరిమి కొట్టటానికి కేరళ వామపక్ష ప్రభుత్వం చేపట్టిన విధానాన్ని అనుసరించాలి. కళ్లు మిరుమిట్లు గొలిపే ఉపాధి రహిత అభివృద్ధి వల్ల ఉపయోగం లేదు. ప్రజల కనీస అవసరాలను తీర్చే సమతుల అభివృద్ధి, స్థిరమైన ఆదాయ కల్పన ఇప్పుడు అత్యవసరం. అప్పుడే ఆకలికి చెల్లుచీటి రాయగలం. చరమగీతం పాడగలం.

మహనీయుల మాట



ప్రపంచాన్నే కాదు, మనల్ని కూడా అర్థం చేసుకోనీకుండా అడ్డగించే సంకుచిత మత దృక్పథం నుంచి, లోకాతీత పారలౌకిక ఊహా సౌధాల భ్రమల నుంచి మనం బయటపడాలి. వర్తమానంతో, ఈ జీవితంతో, ఈ ప్రపంచంతో, మన చుట్టూ వున్న ఈ ప్రకృతితో ముఖాముఖి పోరాడాలి.

- జవహర్‌లాల్ నెహ్రూ,
భారత తొలి ప్రధాని.

Jawaharlal Nehru

విశ్లేషణ

నిజమైన 'కేరళ కథ'

కేరళ దేశంలోనే దుర్భర దారిద్ర్యాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా, ప్రపంచంలోనే ద్వితీయ ప్రాంతంగా నిలిచి 2025 నవంబరు 1న చరిత్ర సృష్టించింది. 2021 మే 21న కేరళలో రెండవసారి ఏర్పడిన వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం (ఎల్.డి.ఎఫ్) తొలి క్యాబినెట్ సమావేశంలోనే దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకాన్ని (ఇ.పి.ఇ.పి) చేపడతామని ప్రకటించింది. నాలుగున్నర సంవత్సరాల నిరంతర కృషి ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించింది.

ఈ పథకంలో భాగంగా 1032 స్థానిక సంస్థలు 64,006 కుటుంబాలను సర్వే చేసి 1,03,099 మంది దుర్భర పేదరికంలో ఉన్నట్లు గుర్తించారు. ఇలా రూపొందించిన జాబితా నుండి తదనంతర కాలంలో ఇతర రాష్ట్రాలకు వలస పోయిన వారిని, మరణించినవారిని, రెండు సార్లు నమోదైన పేర్లను తొలగించారు. మిగిలిన అందరినీ దుర్భర పేదరికం నుండి విముక్తి చేసింది ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం. భూమి, నివాస వసతి, ఆహారం, ఆరోగ్యం, వృత్తి నైపుణ్యాలను కల్పించడంతో పాటు సామాజిక సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే పత్రాలు అందజేసింది.

ఈ ఘన విజయాన్ని అధికారికంగా ప్రకటించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సంకుచిత ధోరణితో బహిష్కరించాయి. దుర్భర దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వం అనుసరించిన 'గుర్తింపు ప్రమాణాలపై' పనికిమాలిన సందేహాలు లేవనెత్తాయి. కేరళలో దుర్భర పేదరికం అనుభవిస్తున్న జనం ఇంకా ఉన్నారని చెబుతున్నాయి. అర్థవంతమైన కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు ప్రతిపక్షం చేస్తున్న రాజకీయ ప్రచారానికి లోనైనట్లు కనబడుతున్నది. కాబట్టి ఈ ప్రక్రియను సమగ్రంగా అవలోకించడం అత్యవసరమని భావిస్తున్నాను.

ఎం.ఎ.బేబీ

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకాన్ని స్థానిక సంస్థలే ముందుండి అమలు చేశాయి. రాష్ట్రంలో 941 గ్రామ పంచాయతీలు, 87 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు-మొత్తంగా 1034 స్థానిక సంస్థలు ఉన్నాయి. ఇందులో 1032 స్థానిక సంస్థలు...దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వారిని గుర్తించడంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాయి. దాదాపు 100 శాతం స్థానిక సంస్థలు ఈ ప్రక్రియలో భాగస్వాములుగా ఉన్నాయి. ఇందులో 41 శాతం స్థానిక సంస్థలు కాంగ్రెస్ నాయకత్వంలోని యు.డి.ఎఫ్ పాలనలో ఉన్నాయి. ఈ సంస్థలు ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చెందినవైనా దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేశాయి. అలాగే సంబంధిత శాఖ మంత్రిని ఆహ్వానించి మరీ తమ స్థానిక సంస్థ పరిధిలో దుర్భర దారిద్ర్య నిర్మూలన జరిగినట్లు ప్రకటించుకున్నాయి. అయినా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని రాజకీయం చెయ్యడం కోసం తమ పార్టీల పాలనలో ఉన్న స్థానిక సంస్థలు సాధించిన విజయాలను గుర్తించడానికి నిరాకరిస్తున్నాయి.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు గత నాలుగున్నర సంవత్సరాలుగా కృషి చేస్తున్నాయి. ఆ రోజు నుండి నిన్నా మొన్నటిదాకా నోరెత్తని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు హఠాత్తుగా ఈ రోజున అడ్డు సవాళ్ళు విసురుతున్నాయి. ఆ పథకానికి నిర్ణయించిన ప్రమాణాల గురించి గతంలో ఏనాడూ సందేహాలు లేవనెత్తలేదు. సలహాలూ, సూచనలు చెయ్యలేదు. అలాగే గత నాలుగేళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వేలలో... ఈ పథకానికి సంబంధించి ఏ మేరకు ప్రగతి సాధించినదీ వివరాలు పొందుపరిచినపుడు గానీ...2023లో మధ్యంతర నివేదిక వెలువరించినపుడుగానీ...ఈ పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు లేవనెత్తలేదు. అందుకే కేరళ ప్రజానీకం ఈ పార్టీలు ఇప్పుడు లేవనెత్తిన అభ్యంతరాలను విశ్వసించడం లేదు.



దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు గత నాలుగున్నర సంవత్సరాలుగా కృషి చేస్తున్నాయి. ఆ రోజు నుండి నిన్నా మొన్నటిదాకా నోరెత్తని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు హఠాత్తుగా ఈ రోజున అడ్డు సవాళ్ళు విసురుతున్నాయి. ఆ పథకానికి నిర్ణయించిన ప్రమాణాల గురించి గతంలో ఏనాడూ సందేహాలు లేవనెత్తలేదు. సలహాలూ, సూచనలు చెయ్యలేదు. అలాగే గత నాలుగేళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వేలలో... ఈ పథకానికి సంబంధించి ఏ మేరకు ప్రగతి సాధించినదీ వివరాలు పొందుపరిచినపుడు గానీ...2023లో మధ్యంతర నివేదిక వెలువరించినపుడుగానీ...ఈ పార్టీలు ఎలాంటి అభ్యంతరాలూ లేవనెత్తలేదు. అందుకే కేరళ ప్రజానీకం ఈ పార్టీలు ఇప్పుడు లేవనెత్తిన అభ్యంతరాలను విశ్వసించడం లేదు.

అయితే పేదరికానికి, దుర్భర పేదరికానికి మధ్య ఉన్న తేడాను ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరం మాత్రం ఉన్నది. రోజువారీ జీవితం గడపడానికి పెనుగులాడే వాళ్ళను మనం పేదలుగా పరిగణిస్తాం. వాళ్ళ సంపాదన ఆ రోజు తిండి గడవడానికి తప్పితే నివాస గృహాల మరమ్మతులు తదితర ఖర్చులకు ఎంతమాత్రం అక్కరకు రాదు. పేదలకు కనీస మౌలిక సౌకర్యాలు ఉంటాయి కానీ స్థిరమైన నికర ఆదాయాలు ఉండవు. రోజు గడవడమే వాళ్ళకు సవాలుగా ఉంటుంది. ఇటువంటి పేదలకు ఆసరా ఇవ్వడానికి కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయి. వారికి నివాస గృహాల కేటాయింపులు, రోజువారీ ఆదాయం లభించేలా వార్షిక ప్రణాళికలలో కేటాయింపులు జరుగుతాయి.

అలాగే మరో తరగతి పేదలకు బతుకు గడవడమే దుర్భరంగా ఉంటుంది. ఇందులో కొందరు పని చెయ్యలేని వారైతే, మరి కొందరు పనిచెయ్యగలిగినా ఇంటి సభ్యులు ఎవరన్నా మంచం పడితే పూట గడవడం దుర్భరంగా మారిన వాళ్ళు. తమ అసహాయతను బయటికి చెప్పుకోలేని వారు. ఇలాంటి వారు గ్రామ సభలకు హాజరు కాని కారణంగానో, ఎంపిక అయినప్పటికీ తగిన పత్రాలు లేని కారణంగానో ఈ పథకం నుండి తగిన లబ్ధి పొందలేకపోయి ఉండవచ్చు. బయట నుండి సాయం అందితే తప్ప వీరికి రోజువారీ జీవితం గడవదు.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం ద్వారా లబ్ధి పొందిన వారి గురించి తెలియడానికి ఒక ఉదాహరణ చెప్తాను. శివకుమార్ గల్ఫ్‌లో పని చేసి తిరిగి సొంత రాష్ట్రమైన కేరళకు చేరుకుని వార్తా పత్రికల పంపిణీ పనికి కుదిరాడు. సుగర్ వ్యాధి మూలంగా చేతి వేళ్ళు కొన్ని తొలగించాల్సి వచ్చింది. ఆ తర్వాత మోకాళ్ళ కింద భాగం వరకూ తొలగించారు. ఏ పనీ చెయ్యలేని ఆశక్తుడిగా మారాడు. ఒక స్వచ్ఛంద సంస్థ కేటాయించిన చిన్న గదిలో పదవ తరగతి చదివే తన బిడ్డతో కలిసి జీవిస్తున్నాడు. వాళ్ళ మూడు పూటలా తినే తిండి కేవలం రొట్టె మాత్రమే.

శివకుమార్ కులాంతర వివాహం చేసుకున్నాడు. కాబట్టి చుట్టాలు, పక్కాలు సాయానికి రాలేదు. భార్య వివిధ అనారోగ్యాల బారిన పడడంతో తాను ఆమెను సాకలేని పరిస్థితుల్లో పుట్టింటికి పంపించేశాడు. గతిలేక కుమారుడితో కలిసి చిన్న గదిలో నివసిస్తున్నాడు. పిల్లాడు స్కూలు ముగిశాక పూలకొట్టులో పని చేస్తూ వచ్చిన డబ్బుతోనే ఇద్దరి తిండి, తన స్కూలు ఖర్చులు గడుపుకుంటున్నాడు.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం కింద ప్రభుత్వం ఆ కుటుంబానికి భూమి, నివాస గృహం కేటాయించడంతో పాటు వైద్యానికి, కుమారుడి చదువుకి తగిన ఆర్థిక సాయం అందించింది. పిల్లవాడు పది, పన్నెండు తరగతులు మంచి మార్కులతో పాసయ్యాడు. శివకుమార్ భార్య తిరిగి ఆ ఇంటికి చేరింది. ఆమెకు కుట్టుమిషను అందచేశారు. ఈ రకంగా హుందా అయిన జీవితం గడుపుతున్నారు. దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం కింద గౌరవప్రదంగా జీవితం గడపడానికి వేలాది మందికి మరో అవకాశం దక్కింది.

సమాజంలో ఇటువంటి వారిని గుర్తించి వారికి తగిన సాయం అందించగలిగిన ప్రభుత్వమే నిజమైన ప్రజాస్వామిక ప్రభుత్వం. నోరూ వాయీ లేని ఇటువంటి అణగారిన ప్రజానీకానికి ప్రభుత్వం అండగా నిలబడడం ద్వారా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నది. కేరళ వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం గొంతు లేని వారికి గొంతుకనిచ్చింది. అందుకే కేరళ ప్రభుత్వం అమలు చేసిన దుర్భర దారిద్ర్య పేదరిక నిర్మూలనా పథకం మిగిలిన అన్ని పథకాలకన్నా భిన్నంగా నిలిచింది.

మన దేశంలో పేదరిక ఉపశమన పథకాలు కొన్ని దశాబ్దాలుగా అమలవుతున్నాయి. కాని, అధికార యంత్రాంగం దృష్టికి రాని నిస్సహాయులను గుర్తించి వారికి తగిన లబ్ధి చేకూర్చడంలో కేరళ ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నది. అధికార యంత్రాంగం సంప్రదాయ పరిధులను దాటి ఈ కర్తవ్యాన్ని చేపట్టే విధంగా ప్రోత్సహించింది. ఈ మొత్తం ప్రక్రియలో అధికార గణం, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకత్వం ఒక నూతన సంస్కృతిని అలవరచుకున్నది. ప్రజా క్షేత్రంలో కూడా ఈ మార్పు కనబడుతున్నది.

కాలం గడిచేకొద్దీ తిరిగి దుర్భర పేదరికం తలెత్తదా అంటే తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం ఇ.పి.ఇ.పి-2.0 పథకాన్ని రూపొందించాలని నిర్ణయించింది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. అలాగే ప్రస్తుత లబ్ధిదారులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. ఇందుకుగాను ప్రభుత్వం-పౌర సమాజం ఉమ్మడిగా ఒక పట్టు పట్టాలి.

అత్యధిక సర్క్యులేషన్ కలిగిన పత్రికలు కొన్ని అక్కడక్కడా ఉన్న పేదల గురించిన వార్తలు ఇచ్చాయి. వారి సమస్యలనూ ప్రభుత్వం పరిష్కరిస్తుంది. ఏది ఏమైనా దుర్భర దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో సి.పి.యం నేతృత్వంలోని ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం సాధించిన ఘన విజయం అసామాన్యమైనది, ఎవరూ విస్మరించలేనిది.

(వ్యాసకర్త సి.పి.యం ప్రధాన కార్యదర్శి)

సందర్భం

సమరశీల పోరాటాలకు చిరునామా
'మున్సిపల్ ఫెడరేషన్'

అంతర్జాతీయ కార్మిక సంస్థ వారానికి పని గంటలు 48 నుండి 35 గంటలకు తగ్గించి కార్మిక వర్గానికి విశ్రాంతి గంటలు పెంచాలని సూచిస్తుంటే, మోడీ ప్రభుత్వం రోజుకు 8 నుండి 12 గంటలకు పని దినాన్ని పొడిగిస్తున్నది. పట్ట పగలే మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిన నేటి తరుణంలో... మహిళలతో రాత్రి షిఫ్టులలో పని చేయించాలని కేంద్రంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆదేశిస్తోంది. ఆ వెంటనే రాష్ట్రంలోని ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏకంగా అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఈ పరిణామాలన్నీ ఇతర ఉద్యోగులు, కార్మికులతోపాటు మున్సిపల్ కార్మికులపైన కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చాక చేసిన వాగ్దానాలను మరిచారు. మున్సిపాలిటీలలో ప్రాణాలకు తెగించి విష వాయువుల మధ్య పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజారోగ్యం కాపాడుతున్న శాశ్వత స్వభావం కలిగిన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలంటూ వైసిపి పాలనలో నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేయాల్సి వచ్చింది. కార్మికులు నిర్వహించిన ఆందోళన, పోరాటాలపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబించిందే తప్ప సమస్యలు పరిష్కరించలేదు. ప్రభుత్వ నిరంకుశ పోకడలతో విసుగెత్తిపోయిన కార్మికులు 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11వ తేదీ వరకు నిరవధిక సమ్మెను కొనసాగించారు. పోటీ కార్మికులను ఎదుర్కొంటూ, అధికార పార్టీ నాయకుల బెదిరింపులను తిప్పికొడుతూ వేలాదిమంది కార్మికులు మిలిటెంట్ పోరాటాన్ని కొనసాగించారు. ఫలితంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల, విలీన గ్రామాలకు చెందిన కార్మికుల, చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికుల జీతాలు పెరిగాయి. మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటంలో రాష్ట్రవ్యాపితంగా వందలాది మంది నాయకులు, కార్మికులపైన బనాయించిన అక్రమ పోలీస్ కేసులన్నిటినీ ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇది మున్సిపల్ కార్మికుల పోరాట ఘనవిజయంగా చెప్పుకోవచ్చు.

కె. ఉమామహేశ్వరరావు

రాష్ట్రంలో 2024 జూన్‌లో ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు విషయంలో నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్మికులు పది నెలలపాటు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో 2025 జులైలో మొక్కవోని దీక్షతో మున్సిపల్ ఫెడరేషన్ పోరాటాన్ని కొనసాగించింది. ప్రభుత్వ మెడలు వంచి విజయం సాధించింది. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు మూడు క్యాటగిరీల జీతాలు పెరిగాయి.

ప్రస్తుతం మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం మరలా వర్క్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తలకెత్తుకున్నది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రయోగశాలగా మార్చి రెండు వార్డుల్లో వర్క్ అవుట్ సోర్సింగ్ విధానానికి టెండర్లు పిలిచినప్పుడు సిఐటియు, స్థానిక సిపిఎం పార్టీలు ఇచ్చిన అండదండలతో మునిసిపల్ కార్మికులు మిలిటెంట్ పోరాటం నిర్వహించారు. ప్రభుత్వం దిగివచ్చి ఔట్‌సోర్సింగ్ టెండర్లను వెనక్కి తీసుకోక తప్పలేదు.

ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులపై దాడి జరగడం, అక్రమ తొలగింపులు, వేధింపులు కొనసాగించడం పాలక వర్గాలకు పరిపాటిగా మారింది. మార్కాపురం నరసరావుపేట, ఒంగోలు, హిందూపురం, కడపలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు కార్మికులను తొలగించాలని ప్రయత్నించినప్పుడు స్థానికంగా పోరాటాలు నిర్వహించి కార్మికుల ఉపాధిని కాపాడుకున్నారు. విశాఖ, విజయవాడ, అనంతపురం, ఏలూరు శ్రీకాకుళం, గుంటూరు తదితర చోట్ల చట్టబద్ధమైన సెలవులు, పనిముట్లు, వారసులకు ఉద్యోగాలు తదితర సమస్యలపై మున్సిపల్ ఫెడరేషన్ సమరశీల పోరాటాలు నిర్వహించి కార్మికులకు అండగా నిలబడింది. ప్రస్తుతం 12వ పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని, కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, తదితర డిమాండ్ల కోసం క్షేత్ర స్థాయిలోని మున్సిపల్ వార్డుల నుండి కార్మికుల చైతన్యాన్ని పెంచి భవిష్యత్ పోరాటాలకు కార్మికులను సన్నద్ధం చేస్తున్నది.

ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ప్రజలకు అండగా నిలబడి వారికి సేవలు అందించడంతోపాటు, సర్వం కోల్పోయిన వారికి బట్టలు, సరుకులతో పాటు విరాళాలు సేకరించి ఆదుకోవడంలో మున్సిపల్ కార్మికులు ముందు పీఠిన నిలబడుతున్నారు. చాలీచాలని జీతాలతో కునారిల్లిపోతున్న ఇతర కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితర కార్మికుల పోరాటాలకు మున్సిపల్ ఫెడరేషన్ అండదండలనిస్తున్నది. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" పోరాటానికి, దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటాలకు సంఘీభావంగా నిలుస్తున్నది.

మున్సిపల్ ఫెడరేషన్ 15వ రాష్ట్ర మహాసభ నవంబర్ 15, 16 తేదీలలో ఒంగోలులో జరుగుతున్న సందర్భంగా

/ వ్యాసకర్త ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) ప్రధాన కార్యదర్శి /

సందర్భం

స్నేహం పెంచేలా బాలల దినోత్సవం

సంక్రాంతి సందర్భంగా మా ఊరెళ్ళాను. అక్కడ పూర్వ విద్యార్థులు కలిసి ఒక చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బాగా చదువుతున్న పిల్లలను ప్రోత్సహిస్తూ, స్కూల్‌కు అవసరమైన వస్తువులు సమకూరుస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. హెడ్‌మాస్టర్ రూమ్‌లో కూర్చున్నప్పుడు నల్లటి బోర్డు మీద తెల్లటి అక్షరాలతో వున్న ఒక లిస్టు నన్ను ఆకట్టుకుంది. ఆ పాఠశాల ప్రారంభం నుంచి పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల జాబితా అది. అందులో హరిజన, గౌడ, రెడ్డి, కమ్మ, యాదవ వంటి అన్ని కులాల పిల్లలూ ఉన్నారు. అదే పాఠశాల టీచరు కుమార్తె పేరు కూడా ఆ జాబితాలో ఉంది. ఇది చూశాక నాకు ఒకటనిపించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ధనం, కులంతో సంబంధం లేదని. కానీ అంతలోనే, ఈ సమానత్వ దృశ్యం ఇప్పుడు ఒక జ్ఞాపకంగా మిగిలిపోతోందా అన్న ఆలోచన మనసును కలచివేసింది.

డా॥కె. రమాప్రభ

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు నిజమైన సామాజిక సమానత్వ కేంద్రాలుగా వుండేవి. కలెక్టర్, రైతు, కూలీ అందరి పిల్లలు ఒకే బెంచ్ మీద కూర్చొనేవారు. ఇది సామాజిక దృక్పథం, పరస్పర గౌరవం, మానవతా విలువలను నాటేది. ఎంతోమంది ధనిక, భూస్వామ్య, అగ్ర వర్ణ కుటుంబాల నుంచి వచ్చిన వారు స్వాతంత్ర్యోద్యమంతో పాటు అంటరానితనం, నిరక్షరాస్యత, సామాజిక దురాచారాలపై పోరాటం చేశారు. ఇది బడి నుంచే పుట్టింది.

కానీ నేటి పరిస్థితి వేరు. కార్పొరేట్ స్కూళ్లు ధనవంతులకు, ప్రభుత్వ పాఠశాలలు పేదలకు అనే విభజన స్పష్టంగా ఏర్పడింది. ఈ విభజన విద్యావిధానంలో మార్పులు తీసుకొచ్చింది. కేవలం మార్కులు, ర్యాంకుల చుట్టూ తిరిగి విద్యార్థులకు అవసరమైన ఇతర కార్యక్రమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. పాఠశాల స్థాయిలో జరగవలసిన సామూహిక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పిక్నిక్‌లు, ఎక్స్‌కర్షన్లు, వివిధ ప్రాంతాల సందర్శనలు, జాతీయ పండుగలు మొదలైనవి పూర్తిగా కనిపించకుండా పోయాయి. పాఠశాల కల్పించిన వాతావరణంతో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అంశాన్ని ఇష్టంగా ఎంచుకుంటారు. అదే వారికి హాబీగా ఒత్తిడి నుంచి బయటకు తీసుకొచ్చేది. పాఠశాల ఎన్నికలు జరిగినప్పుడు సమస్యలు చర్చకు వచ్చేవి, వాటి పరిష్కారం కోసం కృషి జరిగేది. విద్యార్థులలో నాయకులు తయారయ్యే వారు. ఇలా బాల్యంలో సహజసిద్ధంగా నేర్చుకోవాల్సిన అనేక అంశాలను నేటి తరంవారు కోల్పోతున్నారు.

ఇప్పుడు పిల్లలు 'హాయ్ ఫ్రెండ్స్' అని ఫోన్‌లో మెసేజ్ పంపుతారు కానీ పక్కన నిజమైన స్నేహితుడు ఉండడు. స్క్రీన్‌పై ఎమోజీల వెనుక ఒక లోతైన ఏకాంతం దాగి ఉంటుంది. స్నేహం చాట్ బాక్స్‌లో, ఆనందం నోటిఫికేషన్లలో. ఇదే నేటి బాల్యం!

నివాస ప్రాంతాల్లో బాలబాలికలకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మాత్రమే దీనికి పరిష్కారం సాధ్యం. ఆట వస్తువులు, ఆట స్థలాలు, పార్కులు, మ్యూజియంలు, గ్రంథాలయాలు వంటివి అందుబాటులో ఉండాలి. ప్రతి గ్రామంలో, వాడలో, కాలనీలో పిల్లల కోసం పని చేసే పెద్దలు ఉండాలి. మనం పిల్లల కోసం ఏమీ చేయకుండానే వారి నుంచి గొప్ప పనులు, ఆదర్శాలు ఆశిస్తుంటాము. పాఠశాలలో ఉన్న శూన్యాన్ని నివాస ప్రాంతాల్లో పూరించే కృషి చేయాలి. అప్పుడే నేటి తరం సామాజిక మాధ్యమాల్లోనే కాకుండా తమ చుట్టూ ఉన్న వారితో కలిసి మెలిసి స్నేహం చేస్తారు.

ఎన్‌సిఇఆర్‌టి (2022) సర్వే ప్రకారం 81 శాతం పిల్లలు అకడమిక్ ఒత్తిడితో బాధపడుతున్నారు. 50 శాతం మంది పరీక్షల భయంతో ఆందోళనకు గురవుతున్నారు. గేమ్స్ వర్క్‌షాప్ ఇంటరాక్టివ్ సర్వే ప్రకారం జెన్ జెడ్ యువతలో 80 శాతం ఒంటరితనం అనుభవిస్తున్నారు. భారత దేశంలో ఈ పరిస్థితి మరింత తీవ్రమైంది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నివేదిక ప్రకారం ఏకాంతతే డిప్రెషన్‌కు ప్రధాన కారణం. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చేసిన అధ్యయనంలో 70 శాతం పిల్లలు రోజూ 4 గంటలకు పైగా మొబైల్‌తో గడుపుతున్నారు. 40 శాతం మంది "వర్చువల్ ఫ్రెండ్స్" తోనే సరిపెడుతున్నారు.

విజ్ఞాన పాఠ్యాంశాల నుంచి పరిణామ క్రమం, మూలకాల పట్టికలను తీసేసి, "పురాణాల్లో అన్నీ ఉన్నాయి" అంటున్నారు. ఈ మార్పులు పిల్లలలో శాస్త్రీయ ఆలోచనకు కాకుండా మూఢ విశ్వాసాలకు దారితీస్తున్నాయి. ఇంకోవైపు మత సంస్థలు పిల్లలను ఆటపాటలతో ఆకర్షిస్తూ నెమ్మదిగా వారిలో పరమత విద్వేషాలను పెంచుతున్నాయి. ఇండియా హేట్ ల్యాబ్ (2025) రిపోర్ట్ ప్రకారం హేట్ స్పీచ్ 74 శాతం పెరిగింది. ముస్లిం, క్రిస్టియన్ యువతపై దాడులు 30 శాతం పెరిగాయి. మత ద్వేషం పెరిగిన చోట స్నేహాలు తగ్గిపోతాయి. ఇది మన సమాజ భవిష్యత్తుకు ప్రమాద సూచికం.

ఏ టెక్నాలజీ ఈ సమస్యను పరిష్కరించలేదు. మార్పు సమిష్టి ప్రయత్నాల ద్వారానే సాధ్యం. గ్రూప్ యాక్టివిటీలు పెంచాలి. ఆ ప్రోగ్రాం కోసం 10 నుంచి 15 రోజులు కలిసి ప్రాక్టీస్ చేస్తారు. అదే వారి మధ్య స్నేహానికి దారి తీస్తుంది. ప్రతి పాఠశాలలో ఆటలు, డిబేట్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. ఇది స్నేహానికి తొలి అడుగు. ఆలోచనలు పంచుకునే సెషన్‌లు పెట్టాలి. పర్యావరణం, స్నేహం, సమానత్వం వంటి అంశాలపై గ్రూప్ చర్చలు వంటి వాటిని పిల్లల మానసిక ఆరోగ్యానికి ఎన్.సి.ఇ.ఆర్.టి కూడా సిఫార్సు చేస్తోంది.

కుటుంబం, సమాజం నుంచి చొరవ వుండాలి. తల్లిదండ్రులు ఇంట్లో 'ఫ్యామిలీ టైమ్, ఫ్యామిలీ గెట్ టుగెదర్' వంటివి ఏర్పాటు చేయాలి. పిల్లలకు భద్రత, భరోసా కల్పించాలి. స్థానిక ఉత్సవాలలో పిల్లల భాగస్వామ్యాన్ని పెంచాలి. సైన్స్ క్లబ్బులు, రీడింగ్ క్లబ్బులు పెట్టాలి. 'సేఫ్ ఫ్రెండ్‌షిప్ వర్క్‌షాప్‌లు, ఆన్‌లైన్ హేబిట్లు, సైబర్ బుల్లీయింగ్'పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. బాలల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్షిప్ వాక్, ఆటల పోటీలు, సైన్స్ వాక్, స్పోర్ట్స్ వాక్ వంటివి ఒకే ప్రాంతంలో ఉన్న పిల్లలు కలిసి నిర్వహించాలి. ఆలోచనలు పంచుకునే అవకాశాలు కల్పించాలి.

బాలల దినోత్సవం ఒక రోజు వేడుక కాదు. బాలలు కలుసుకునే అవకాశం కల్పించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంస్థలు కలిసి పని చేస్తే పిల్లలు మళ్లీ స్నేహాలతో, ఆలోచనలతో, మానవతా విలువలతో నిండిన కొత్త తరం అవుతారు. మార్పు మన చేతులలోనే ఉంది. అందుకోసం ప్రత్యేక కృషి చేయడం తప్ప వేరే మార్గం లేదు. అందుకు పిల్లలు గుంపులుగా పాల్గొనే బాలోత్సవాలు, బాలల దినోత్సవాలు నిర్వహించడం ఒక మార్గం. బాలల దినోత్సవాన్ని నవంబరు నెలంతా నిర్వహించవచ్చు. ఇప్పుడే ప్రయత్నం ప్రారంభిద్దాం. స్నేహపూర్వకంగా ప్రేమించే తరాన్ని పొందుదాం!

/ వ్యాసకర్త సెల్ : 9492348428 /

వీణ (ఫైల్)

వీనస్ (ఫైల్)

వరకట్న వేధింపులు తాళలేక..
కుమారున్ని చంపి తల్లి ఆత్మహత్య

ప్రజాశక్తి - చోడవరం (అనకాపల్లి)

వరకట్న వేధింపులు తాళలేక, ఓ వివాహిత కుమారున్ని చంపి తాను ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోడవరంలోని కనకమాలక్ష్మి నగర్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుమ్మాడ గ్రామానికి చెందిన వీణ (30), అదే జిల్లా జియమ్మవలస మండలం కుందరువాడ గ్రామానికి చెందిన పోరెడ్డి ఉమామహేశ్వరరావు 2024లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఉమామహేశ్వరరావు అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కెపి అగ్రహారం యుపి స్కూల్లో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. పెళ్లి జరిగిన నాటి నుంచి వీణకు కట్న వేధింపులు మొదలయ్యాయి. పుట్టింటి నుండి పెద్ద ఎత్తున కట్న కానుకలు తేవాలని భర్తతో పాటు అతని పినతల్లి కూతురు, కొడుకు ముదిలి రూప, మణికంఠ వేధించసాగారు. ఈ నేపథ్యంలో వీణ తల్లిదండ్రులకు చెప్పుకోలేక నరకయాతన అనుభవించారు.

వేధింపులు తీవ్రం కావడంతో తుదకు గురువారం తన ఆరు నెలల కుమారుడు వీనస్‌ను హతమార్చి తాను సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పెళ్లినాటి నుండి జరిగిన ఘటనలను ఆమె ఒక ఉత్తరంలో పొందుపరిచినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి స్వామినాయుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఉమామహేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి శ్రావణి పరిశీలించారు. భార్యను వేధింపులకు గురిచేసి ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిని కఠినంగా శిక్షించాలని మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్ చేశారు.

టిటిడిలో 'ఎఐ' సేవలు

- అమెజాన్‌కు టెండర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి దర్శనాలు, ప్రసాదం, ఇతరత్రా సమాచారం కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ టెక్నాలజీ ఉపయోగించాలని టిటిడి కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా యాత్రికులకు మెరుగైన సేవలను అందించేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ సేవలను ప్రవేశపెట్టేందుకు తాజాగా పాలకమండలి సమావేశంలో నిర్ణయించింది. అందులో భాగంగా అత్యుత్తమ 'చాట్‌బాట్' సేవలను అందించే సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానించగా అమెజాన్ వెబ్‌సర్వీసెస్ (ఎడ్ల్యూఎస్) సంస్థలు పాల్గొన్నాయి. వీటిలో ఎడబ్ల్యుఎస్ సంస్థ రూ.50 లక్షలకు సేవలను అందించేందుకు ముందుకు రావడంతో ఈ టెండర్‌ను టిటిడి ఆహ్వానించింది. త్వరలోనే ఎఐ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా శ్రీవారి దర్శనం, ఆర్జితసేవలు, వసతి గదులు, విరాళాలను క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ టెక్నాలజీ ద్వారా యాత్రికులు తమ ఫిర్యాదులను, అభిప్రాయాలను పంపవచ్చు. 13 భాషల్లో చాట్‌బాట్ సిద్ధమవుతోందని, స్పీచ్ టు టెక్ట్స్, టెక్ట్స్ టు స్పీస్ సదుపాయాన్ని అందించనున్నారు. ఈ మేరకు టిసిఎస్ సంస్థ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోందని టిటిడి డిప్యూటీ ఐటి విభాగం జిఎం వెంకటేశ్వరనాయుడు తెలిపారు.

ట్రిపుల్ ఐటి విద్యార్థి మృతిపై ఆందోళన

- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు
- ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఎస్‌ఎంపురంలోని ఆర్‌జియుకెటి శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థి పత్తిపాటి సృజన్ ఆత్మహత్య ఘటనపై క్యాంపస్ గేటు వద్ద మృతుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గురువారం ఆందోళన చేపట్టారు. తమ కుమారుని మృతికి కారణం చెప్పాలని అధికారులను డిమాండ్ చేశారు. మరోవైపు విద్యార్థులు కూడా తరగతులు బహిష్కరించి క్యాంపస్ ఆవరణలో బైఠాయించారు. న్యాయం చేయాలని నినాదాలు చేశారు. దీంతో క్యాంపస్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న డిఎస్‌పి వివేకానంద, జె.ఆర్‌పురం సిఐ అవతారాం, ఎస్‌ఐ సందీప్ కుమార్ క్యాంపస్‌కు చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎనిమిది మంది విద్యార్థులు దాడి చేయడంతో మనస్తాపానికి గురై సృజన్ ఆత్మహత్య చేసుకున్నాడని, దాడి చేసిన విద్యార్థులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరారు. సంబంధిత విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే తమ కుమారుని మృతదేహాన్ని తీసుకోబోమని తల్లిదండ్రులు కరాకండిగా చెప్పారు. దీంతో ఎనిమిది మంది విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో ఆందోళన విరమించారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల ముందు బైఠాయించిన విద్యార్థులు

యాజమాన్య లోపం వల్లే ఆత్మహత్య : ఎస్‌ఎఫ్‌ఐ

ట్రిపుల్ ఐటి యాజమాన్యం లోపం వల్లే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విమర్శించారు. ఈ మేరకు ట్రిపుల్ ఐటి డైరెక్టర్ బాలాజీ, ఎచ్చెర్ల పోలీసులకు గురువారం వినతిపత్రం అందజేశారు. మృతుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్యాంపస్‌లో ఇప్పటివరకు నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చందు, ఖగేష్, హేమంత్, రవి తదితరులున్నారు.

కిడ్నీ రాకెట్ పై విచారణ

- డయాలసిస్ కేంద్రం, ప్రభుత్వ, గ్లోబల్ ఆస్పత్రుల్లో తనిఖీలు

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

మదనపల్లెలో కిడ్నీ రాకెట్ ఉదంతంపై రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారి చక్రధర్‌రావు ఆదేశాల మేరకు గురువారం చిత్తూరు డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పద్మాంజలిదేవి బృందం మదనపల్లెకు వచ్చారు. ఈ బృందంలో సీనియర్ సర్జన్ డాక్టర్ హరగోపాల్, అనస్తీషియన్ డాక్టర్ సాయికిషోర్, ఫిజీషియన్ డాక్టర్ హమీదుల్లా, ఆఫీస్ స్టాఫ్ ఫణిభూషణ్ ఉన్నారు. ఈ బృందం మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలపై వివరాలు సేకరించింది. డయాలసిస్ టెక్నీషియన్ బాలరంగడు పాత్ర, సత్యసాయి జిల్లా కదిరి ఆస్పత్రికి చెందిన మరో డయాలసిస్ టెక్నీషియన్ మెహరాజ్ పాత్రపై ఆరా తీసింది. సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించింది. డయాలసిస్ సెంటర్ నిర్వాహకులు అపోలో మేనేజర్ ముఖేష్‌తో మాట్లాడి పలు వివరాలు సేకరించింది. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వైద్యులతో సమావేశమై డయాలసిస్ కేంద్రం పనితీరు, ఇక్కడికి వస్తున్న కిడ్నీ బాధితుల వివరాలను సేకరించింది. అనంతరం ఆపరేషన్ ద్వారా విశాఖపట్నానికి చెందిన మహిళ యమున కిడ్నీని తీస్తూ ఆమె మృతికి కారణమైన గ్లోబల్ ఆస్పత్రిని సందర్శించారు. పూర్తి నివేదికను రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులకు అందిస్తామని డిసిహెచ్‌ఎస్ పద్మాంజలిదేవి మీడియాకు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

నిందితులను కఠినంగా శిక్షించాలని, ప్రధాన సూత్రధారి డిసిహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులును అతనికి సహకరించిన వారందరిని కఠినంగా శిక్షించి జీవిత ఖైదు విధించాలని ఐద్వా జిల్లా కన్వీనర్ ఎం.భాగ్యమ్మ డిమాండ్ చేశారు. యమున కుటుంబానికి న్యాయం చేయాలని మహిళా సంఘం నాయకులు ఎస్ రెడ్డి ప్రసన్న, ఎస్‌జి.అంజలి, ఎం.రేవతి డిమాండ్ చేశారు.

ఉన్నత స్థాయి కమిటీతో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు : మంత్రి సత్యకుమార్

ఎలాంటి అనుమతులు లేకుండా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేపట్టి మహిళ మృతికి కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి ఆస్పత్రుల తనిఖీలు చేపడతామన్నారు. చిత్తూరు డిసిహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక వైద్యబృందాన్ని ఏర్పాటు చేశామని, ఈ కిడ్నీ రాకెట్ ఉదంతంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ కేసులతో పాటు శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

'యమున' మృతదేహానికి పోస్టుమార్టం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కిడ్నీ మార్పిడిలో ప్రాణాలు కోల్పోయిన యమున మృతదేహానికి గురువారం తిరుపతి రుయాలో పోస్టుమార్టం ప్రక్రియ పూర్తి అయిందని రెండో పట్టణ సిఐ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన కిడ్నీ మార్పిడి కేసులో పటిష్టమైన సాక్షాధారాలను సేకరించేందుకు నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించాలని మదనపల్లె ప్రభుత్వాసుపత్రి వైద్యులను కోరామని తెలిపారు. ఇక్కడ నిపుణులైన వైద్యులు లేని కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో తిరుపతి రుయాలో ఫోరెన్సిక్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని, ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న అన్నమయ్య జిల్లా డిసిహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులుపై కేసు నమోదు చేశామని, మిగతా ఏడుగురిపై చీటింగ్, స్మగ్లింగ్, ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ ఆర్గాన్స్ వంటి పలు సెక్షన్లపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన బెంగళూరుకు చెందిన డాక్టర్ కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చేపట్టామని, త్వరలోనే అతన్ని అదుపులోకి తీసుకొని మరిన్ని వివరాలు సేకరించి అరెస్టు చేస్తామన్నారు.

నేటి సమ్మేటివ్ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల్లో భాగంగా శుక్రవారం నిర్వహించాల్సిన పరీక్షను పాఠశాల విద్యాశాఖ వాయిదా వేసింది. బాలల దినోత్సవం సందర్భంగా పరీక్షను వాయిదా వేయాలని ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర విద్యా పరిశోధన మండలి డైరెక్టర్ ఎంవి కృష్ణారెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు. వాయిదా పరీక్షలను 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఈ నెల 17వ తేదీన, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 20వ తేదిన నిర్వహించాలని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించాల్సిన పరీక్ష ప్రశ్నాపత్రాలను భద్రంగా ఉంచాలని ఆదేశించారు.

మూడు కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా రైల్వే స్టేషన్, పార్సిల్ కేంద్రం, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలను పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి సిబ్బంది సోదాలు నిర్వహించారు. అనుమానాస్పద పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులను క్షుణంగా తనిఖీ చేశారు. ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు చేపట్టగా చెన్నైకి చెందిన గోవిందన్ అనే వ్యక్తి వద్ద నుంచి మూడు కిలోల గంజాయి గుర్తించి.. స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితుడిని జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు.

ఏనుగు దాడిలో రైతు మృతి

- మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - కుప్పం/ అమరావతి బ్యూరో

మృతుడు రైతు కిట్టప్ప (ఫైల్)

అడవిపందుల నుంచి రాగి పంటను కాపాడుకునేందుకు కాపలాగా ఉన్న రైతుపై ఓ ఏనుగు దాడి చేసింది. గుడిసెలో నిద్రిస్తున్న రైతును తొక్కి చంపేసింది. ఈ విషాద ఘటన చిత్తూరు జిల్లా కుప్పంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పం మండలం కూర్మాయి పల్లి సమీపంలోని మల్లకుంట వద్ద రైతు కిట్టప్ప (65) రాగి చేను మధ్యలో చిన్నపాటి గుడిసె వేసుకొని రాత్రి పూట కాపలాగా ఉండేవారు. రోజులాగానే గుడిసెలో నిద్రిస్తుండగా గురువారం వేకువజామున అటవీ ప్రాంతం నుండి ఆహారం కోసం వచ్చిన ఓ ఏనుగు పూరి గుడిసెపై దాడి చేసి అందులో ఉన్న కిట్టప్పను తొక్కి చంపేసింది. దీంతో కిట్టప్ప కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి కిట్టప్ప మృతదేహాన్ని కుప్పం ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఆర్‌టిసి వైస్ చైర్మన్ మునిరత్నం, టిడిపి నేతలు, ఏరియా ఆస్పత్రికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

ఏనుగుల దాడి నియంత్రణకు చర్యలు

చిత్తూరు ఇన్‌ఛార్జ్ డిఎఫ్‌ఒ శ్రీనివాసులు, కుప్పం ఎఫ్‌ఆర్‌ఒ జయశంకర్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఏనుగుల దాడులను నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డిఎఫ్‌ఒ తెలిపారు. తమిళనాడు నుండి వచ్చిన ఏనుగుల మంద నుండి విడిపోయిన ఒంటరి ఏనుగు దాడులకు పాల్పడుతోందని, ఇదే ఏనుగు నెలరోజుల క్రితం తమిళనాడు రాష్ట్రం ఖాళీకోయిల్ వద్ద ఓ మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు అధికారులు తెలిపారు.

కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ రూ. 5 లక్షల చెక్కు అందజేత

కిట్టప్ప భౌతికకాయానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున రూ. పది లక్షలు నష్టపరిహారం ప్రకటించారు. అందులో భాగంగా రూ.ఐదు లక్షల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ అందజేశారు. త్వరలోనే మరో రూ.ఐదు లక్షలు అందజేస్తామన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ముందస్తు హెచ్చరికలు మరింత పెంచాలి
ఏనుగుల సంచారంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అటవీ ప్రాంతాలను అనుకొని ఉన్న గ్రామాల్లోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేసే ప్రక్రియను మరింత పెంచాలని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో ఏనుగు దాడిలో మృతిచెందిన కిట్టయ్య ఘటన పవన్‌కళ్యాణ్ దృష్టికి వచ్చింది. పిసిసిఎఫ్, సంబంధిత అధికారులతో ఈ ఘటనపై గురువారం అధికారులతో చర్చించిన ఆయన కిట్టయ్య కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశించారు. తమిళనాడు అటవీ ప్రాంతంవైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని అధికారులు తెలిపారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పి.అంజయ్య

కళత్తూరు సమస్యను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళదాం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్షం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి జిల్లా కళత్తూరు మెరుపు ముంపు సమస్యను ఈ నెల 20, 21 తేదీల్లో తిరుపతికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్లాలని అఖిలపక్షం తీర్మానించింది. రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు పి అంజయ్య అధ్యక్షతన గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కళత్తూరు బాధితులను ఆదుకోవడంలో, పునరావాసం కల్పించడంలో సరైన పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం లేదన్నారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కనీసం వారిని పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. నిర్వాసితులకు ఎస్‌సి, ఎస్‌టి చట్ట ప్రకారం పరిహారం అందే వీలు కల్పించాలని తీర్మానించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, విసికె అధ్యక్షులు రమేష్, రిటైర్డ్ ఆర్‌డిఒ సరస్వతమ్మ పాల్గొన్నారు.

'రెగ్యులర్' హామీ అమలెప్పుడు?

- కాంట్రాక్టు అధ్యాపకుల ఎదురు చూపులు
- 2021-22 నుంచి పది నెలలకే జీతాలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

తమను రెగ్యులర్ చేయాలని కొన్నేళ్లుగా కాంట్రాక్టు అధ్యాపకులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధీకరణకు అర్హులని గత సర్కారు గుర్తించింది. వీళ్లందరి సర్వీస్ రెగ్యులరైజ్ చేసేందుకు 2023 అక్టోబర్ 20న శాసనసభలో యాక్ట్ 30 పేరుతో గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చారు. ఈ యాక్ట్‌కు అనుగుణంగా జిఒ నంబర్ 114 ఉత్తర్వులు విడుదల చేశారు. దీని ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఫారెస్ట్ తదితర శాఖల్లో పని చేస్తున్న సుమారు 3,500 మందిని రెగ్యులర్ చేశారు. కానీ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న 3,572 మందిని, డిగ్రీ కాలేజీల్లో 600 మంది, పాలిటెక్నిక్ కళాశాలల్లో పని చేస్తున్న 300 మంది, ఇలా సుమారు 4,500 మంది అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే అంశం ముందుకు వచ్చేటప్పటికి ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. వీరితో బాటు ఇంకా పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సుమారు రెండు వేల మంది కూడా రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్నారు. కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం లేదని కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులను కలిసి తమ సమస్యలను విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

25 ఏళ్లుగా కాంట్రాక్టు అధ్యాపకులుగానే

2000లో అప్పటి టిడిపి సర్కారు హయాంలో కాంట్రాక్టు లెక్చరర్స్ వ్యవస్థకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఇప్పటికి 25 ఏళ్లు అవుతుంది. 2014లో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో రెగ్యులరైజేషన్ హామీ ఇచ్చినప్పటికీ నెరవేర్చలేదు. 2019లో వైసిపి హామీ ఇచ్చినా అమలు కాలేదు. కాంట్రాక్ట్ లెక్చరర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు తక్షణం స్పందించి తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకులు కోరుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 44 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నాయి. సుమారు 1.50 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా వీటిలో 120 మంది రెగ్యులర్ అధ్యాపకులు, 60 మంది గెస్ట్ అధ్యాపకులు ఉండగా వీరిద్దరి సంఖ్య కంటే రెట్టింపుగా 342 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పని చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అధ్యాపకుల్లో మూడొంతు కాంట్రాక్టు సిబ్బందే ఉన్నారు. 2015 పిఆర్‌సి సిఫార్సుల ప్రకారం 2021 విద్యా సంవత్సరం నుంచి నెలకు రూ.57,100 వేతనంగా ఇస్తున్నారు. మార్చి నెల పది రోజులు మినహా ఏడాదిలో 11 నెలల 20 రోజులకు జీతాలు అందించడంతో బాటు ప్రతి ఏడాది కాంట్రాక్టు కొనసాగించేవారు. 2021-22 విద్యా సంవత్సరం నుంచి పది నెలలకే జీతాలందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విధానంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రెగ్యులర్ హామీ వెంటనే నెరవేర్చాలి

గతంలో ఎలక్షన్ కోడ్ కారణంగా అర్థాంతరంగా ఆగిపోయిన రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలి. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలి.

- గొర్ల మాణిక్యం,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్

దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు

మంత్రి ఇలాకాలోనే ఇంత అన్యాయమా?

- పరిశీలించకుండానే పంట నష్టం లేదని చెప్పడం విడ్డూరం
- రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి - తెనాలి రూరల్ (గుంటూరు జిల్లా)

మొంథా తుపాను రైతులను నిలువునా ముంచేసిందని, పంటలను అధికారులు పరిశీలించకుండానే నష్టం లేదని చెప్పడం దుర్మార్గమని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకరరెడ్డి, కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. గుంటూరు జిల్లా తేలప్రోలు, నేలపాడు గ్రామాల్లో గురువారం వారు పర్యటించారు. దెబ్బతిన్న పొలాలను రైతులతో కలిసి వారు పరిశీలించారు. పంట నేలకొరిగిపోయి మొలకలు రావటాన్ని, చేలో కంకులకు గింజలు కట్టక పోవటాన్ని గమనించారు. పంటకు పెట్టుబడులు, కౌలు తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నష్టం జరగలేదని చెప్పటం ఏమిటని ప్రశ్నించారు. కళ్లుండి చూడలేని గుడ్డితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలోనే ఇంత అన్యాయంగా ఉంటే మిగిలినచోట్ల పరిస్థితి ఏమిటని నిలదీశారు. పంట నష్టం అంచనాలను సిద్ధం చేసి రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. హరిబాబు మాట్లాడుతూ నిధులు ఎక్కువ రాబట్టేందుకు 19 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిందని కేంద్రానికి చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో పరిహారం తప్పించుకునేందుకు మూడు లక్షల ఎకరాల్లోనే నష్టమని చెప్పటం దుర్మార్గమన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 24 గంటల్లో డబ్బులిస్తామని మంత్రి మనోహర్ చెబుతున్నారని గుర్తుచేస్తూ నష్టపోయిన పంటకు పరిహారం ఎవరిస్తారని ప్రశ్నించారు. పడిపోయిన వరికి ఎకరాకు రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి ములకా శివసాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెండర్ రద్దు ఎందుకో ప్రజలకు చెప్పాలి

- బనకచర్లపై ఆలోచనాపరుల వేదిక ప్రశ్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బనకచర్ల టెండర్ ఎందుకు రద్దు చేశారో నిజాయితీగా ప్రజలకు చెప్పాలని, డొంకతిరుగుడు మాటలతో జలవనరులశాఖ మంత్రి దీన్ని మరింత గందరగోళంలోకి నెడుతున్నారని ఆలోచనాపరుల వేదిక నాయకులు ఎబి వెంకటేశ్వరరావు, కె.పాపారావు, ఎ.భవానీప్రసాద్, టి.లక్ష్మీనారాయణ, ఎన్.చక్రవర్తి, జె.రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలవరం నుండి నల్లమలసాగర్‌కు, అక్కడ నుండి శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎత్తిపోయాలా? లేదా రివర్స్ పంపింగ్ ద్వారా బనకచర్లకు లేదా సోమశిలకు తీసుకెళ్లాలా అన్న అంశంపై నిర్ణయం తీసుకుంటామంటూ జలవనరులశాఖ మంత్రి చేసిన వ్యాఖ్య అవగాహనా రాహిత్యమని అన్నారు. ఎవరు చెబితే ఈ ప్రకటన చేశారో అదన్నా బయటపెట్టాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం బనకచర్ల భారీ ఎత్తిపోతల పథకం లోపభూయిష్టమైందని అన్నారు. కృష్ణానది జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కులను ప్రమాదంలోకి నెడుతుందని వివరించారు. ప్రజల నుండి పెద్దఎత్తున వ్యతిరేకత చవిచూసిన తరువాత కూడా ప్రభుత్వం, జలవనరులశాఖ అధికారుల్లో ఇంత గందరగోళం ఏమిటని ప్రశ్నించారు. కృష్ణానది జలాలను శ్రీశైలం జలాశయం నుండి సహజ ప్రవాహం ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మీదుగా నిర్మాణంలో ఉన్న తెలుగుగంగ, గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులకు సరఫరా చేయాలని సూచించారు. వాటి నిర్మాణాలను సత్వరం పూర్తి చేయడంతోపాటు కృష్ణానీటిని సర్దుబాటు చేయాలని కోరారు. 2014 పునర్వ్యవస్థీకరణ చట్టం గజిట్ ద్వారా ఆ ప్రాజెక్టులకు చట్టబద్ధత ఉందని, దీనిపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ విచారణ కూడా చేస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు హానికరమని పేర్కొన్నారు.

స్త్రీ శక్తి పథకానికి రూ.400 కోట్లు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసికి 'జిరో ఫేర్' టిక్కెట్‌ల నిమిత్తం రూ.400 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఆగస్టు నుంచి అక్టోబరు నెల వరకూ స్త్రీ శక్తి పథకం కోసం ఈ మొత్తాన్ని విడుదలకు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఆర్టీసి ఎండిని తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎఐజిసి ఆధ్వర్యన ఆందోళన నిర్వహిస్తున్న రైల్వే సిబ్బంది

రైల్వే గార్డ్స్ సమస్యలు పరిష్కరించండి

- సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైల్వే గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలని, ఖాళీలను భర్తీ చేసి వారిపై ఒత్తిడి తగ్గించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు వివిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా రైల్వే గార్డ్స్ కౌన్సిల్ (ఎఐజిసి) చేపట్టిన ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడలోని డిఆర్‌ఎం కార్యాలయం వద్ద ఎఐజిసి ఆధ్వర్యాన నిర్వహించిన ధర్నా శిబిరాన్ని సిఐటియు నాయకులు సందర్శించి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరళీకరణ విధానాలను అమలు చేస్తూ రైల్వేలను ప్రైవేటీకరిస్తోందని, సిబ్బంది సంఖ్యను భారీగా తగ్గిస్తోందని చెప్పారు. రైల్వే భద్రతకు సంబంధించిన విభాగాలైన లోకో, గార్డ్స్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్స్, ఆపరేటింగ్, ఇంజనీరింగ్ తదితర సెక్షన్లతోపాటు ఇతర విభాగాల్లో మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని విమర్శించారు. గార్డ్స్‌కు (ట్రైన్ మేనేజర్స్) 2024 జనవరి 1 నుంచి డిఎ 50 శాతం దాటినా వారికి మైలేజి అలవెన్స్‌లు పెంచలేదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించలేదని అన్నారు. విశాఖపట్నంలో వచ్చే నెలలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ధర్నానుద్దేశించి ఎఐజిసి విజయవాడ డివిజన్ కార్యదర్శి మోహన్‌దాస్ తదితరులు మాట్లాడారు.

మలావత్ పూర్ణకు కెటిఆర్ పరామర్శ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎవరెస్ట్ అధిరోహకురాలు మలావత్ పూర్ణను తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గురువారం ఫోన్ చేసి పరామర్శించారు. అతి చిన్న వయసులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి గిరిపుత్రికగా పేరు తెచ్చుకున్న మలావత్ పూర్ణ తండ్రి దేవీదాస్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కెటిఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికల బిజీలో ఉన్నారు. అయినప్పటికీ ఈ విషాదకర వార్త తెలుసుకుని వెంటనే నిజామాబాద్ జిల్లా, సిరికొండ మండలం, పాకాల గ్రామంలో ఉన్న పూర్ణకు ఫోన్ చేశారు. పూర్ణ తండ్రి మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పూర్ణకు ధైర్యం చెప్పారు. త్వరలోనే స్వయంగా వచ్చి ఆమె కుటుంబాన్ని కలవనున్నట్లు కెటిఆర్ తెలిపారు.

ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పనిచేయని సిసి కెమెరాలు

పాట్నా : బీహార్‌లో ఓట్ల లెక్కింపు, ఫలితాల వేళ గురువారం నాడు పలు అనుమానస్పద ఘటనలు చోటుచేసుకున్నాయి. రెండో విడత ఎన్నికలు ముగిసిన అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఇవిఎంలను భద్రపరిచారు. అక్కడ సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. కానీ గురువారం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమెరాలు పనిచేయడం లేదు. వీటిని ఎన్నికల అధికారులు లైవ్‌లో ఉంచారు. అయితే లైవ్ మధ్యలో ఆటంకాలు ఏర్పడి పలు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కెమెరాలు బ్లాంక్‌గా కనిపిస్తున్నాయి. అలాగే పలు చోట్ల అసలు సిసి కెమెరాలు ఓపెన్ కావడం లేదనే ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. దీంతో బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపు లోపు ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ససారాంలోని ఇవిఎంలు భద్రపరిచిన ఓ స్ట్రాంగ్ రూమ్ వద్దకు అనుమానాస్పద ట్రక్ వచ్చింది. ఇందులో భారీ ఎత్తున ట్రంకు పెట్టెలు ఉన్నాయి. వీటిని దింపుతున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఈ వివరాలు అడిగితే ఇవ్వడం లేదంటూ ఆర్‌జెడి అధినేత తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. అలాగే పలు చోట్ల సిసి కెమెరాలు కూడా పనిచేయడం లేదని ఆయన ఓ వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎన్‌డిఎకు అనుకూలంగా విడుదల చేయించిన గోడీ మీడియా కథనాలను నిజం చేయడానికి కేంద్రంలోని బిజెపి కుట్ర పూరిత ప్రయత్నాలకు తెర లేపుతోందని తేజస్వీ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే ఈ ట్రక్కు, నాటకాలు, సిసి కెమెరాలు పనిచేయకపోవడం ఘటనలను చూడాల్సివుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి వేళ ఆర్‌జెడి, మహాగట్బంధన్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ఏ చిన్నపాటి కుట్రనైనా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆర్థికసాయాన్ని చట్టబద్ధ బాధ్యతగా గుర్తించాలి

- కాప్ 30 సదస్సులో భారత్ డిమాండ్
- ఎల్‌ఎండిసి తరపున ప్రకటన

బెలెమ్ : పేద, అబివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ రక్షణ చర్యల కోసం ధనిదేశాలు అందించే ఆర్థిక సాయాన్ని చట్టబద్ధ బాధ్యతగా గుర్తించాలని భారత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు లైక్ మైండెడ్ డెవలపింగ్ కంట్రీస్ (ఎల్‌ఎండిసి)తరపున కాప్-30లో డిమాండ్ చేసింది. గురువారం నాడు కొనసాగిన భాగస్వామ్య దేశాల సదస్సులో మాట్లాడిన బ్రెజిల్‌లోని భారత రాయబారి దినేష్ భాటియా ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పటిదాకా ఆర్థిక సాయాన్ని ఉదారంగా చేస్తున్నట్లు ధనిక దేశాలు చెబుతున్న సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని పేర్కొన్న భాటియా ప్రపంచ జనాభాలో సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎల్‌ఎండిసి దేశాలు ఈ భావనను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. పారిస్ ఒప్పందంలోనే ఆర్థిక సాయాన్ని ధనిక దేశాల చట్టబద్ధ బాధ్యతగా చూడాలని ఉందని అన్నారు. ఈ మేరకు పారిస్ ఒప్పందంలోని 9.1ను ఆయన ప్రస్తావించారు. దీనిని అఅమలు చేయకపోవడం వల్లే వాతావరణ చర్యల్లో తీవ్రమైన అసమానతలు కొనసాగుతున్నాయని భారత్ తెలిపిది. ప్రస్తుతం జరుగుతున్న కాప్30లో దీనిని అజెండా ఐటమ్‌గా చేర్చి చర్చించాలని డిమాండ్ చేసింది. 'ఆర్థిక సాయం చేయడం ఉదారమో, నైతిక చర్యో కాదు... అది చట్టబద్ధ బాధ్యత. దీనిని ధనిక దేశాలు గుర్తించి, అమలు చేయాలి' అని కోరింది. వాతావరణ సహాయ చర్యల కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధుల కంటే అవసరాలు 15 రెట్లు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది.

ఏకపక్ష వాణిజ్య చర్యలకు నిరసన

ఈ సందర్భంగానే ప్రపంచ వాణిజ్యంలో చోటుచేసుకుంటున్న ఏకపక్ష చర్యలకు ఎల్‌ఎండిసి దేశాల తరపున భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ తరహా చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. ఏకపక్ష వాణిజ్య చర్యలు ప్రపంచ దేశాల మధ్య ఉన్న వాతావరణ సహకారాన్ని దెడబ్బతీస్తున్నాయని, పారిస్ ఒప్పందం రెండో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న ప్రస్తుత సమయంలో ఈ తరహా ప్రయత్నాలను

సదస్సులో మాట్లాడుతున్న బ్రెజిల్‌లోని భారత రాయబారి దినేష్ భాటియా

అనుమతించకూడదని తెలిపింది. ఏకపక్ష చర్యల స్థానంలో పరస్పర చర్చలతో కూడిన బహుళత్వాన్ని ప్రోత్సహించాలని సూచించింది. ఇంధన వినియోగంలో మార్పు ధనిక దేశాలు చెబుతున్నట్లుగా 'జస్ట్ ట్రాన్సిషన్' కాకుండా

సమానత్వం, న్యాయం, ప్రజా ప్రాధాన్యతలతో అమలు కావాలని పేర్కొంది. ఏకపక్ష చర్యలను తిరస్కరించడం, బహుళత్వాన్ని ప్రోత్సహించడం, సమానమైన, ప్రజాకేంద్రికృత విధానాలను ప్రపంచం అనుసరించాలని సూచించింది.

నిర్మాణాత్మకంగా చర్చలు

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో బ్రెజిల్ నాయకత్వాన ఇక్కడ జరుగుతున్న 30వ వాతావరణ సదస్సులో బుధవారం నాటి చర్చల్లో తొలి పురోగతి చోటు చేసుకుంది. చర్చల్లో పాల్గొన్న ప్రతినిధి బృందాల మధ్య నిర్మాణాత్మకమైన స్ఫూర్తి ప్రదర్శితమైందని సదస్సు అధ్యక్ష వర్గం తెలియచేసింది. బుధవారం రెండో రోజు చర్చల సందర్భంగా బెలెమ్‌లో పత్రికా సమావేశంలో కాప్ 30 అధ్యక్షులు ఆండ్రి కొరియా డో లాగో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనా టోని, ముఖ్య వ్యూహకర్త తులియో ఆండ్రడె, బ్రెజిల్ విదేశాంగ శాఖ వాతావరణ విభాగ డైరెక్టర్ లిలియం చాగస్‌లు మాట్లాడారు. సోమవారం నుండి సదస్సులో జరుగుతున్న చర్చల వివరాలు తెలియచేశారు.

సోమవారం ప్లీనరీ సమావేశాల తర్వాత మంగళవారం ప్రతినిధి బృందాల మధ్య చర్చలు మొదలయ్యాయని చాగస్ తెలిపారు. ఇప్పటివరకు అన్ని రకాలుగా సానుకూల స్ఫూర్తి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బహుముఖ సహకారాన్ని కొనసాగిస్తూనే కీలక ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్ళడంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు ఆమె చెప్పారు

వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ముప్పుల ప్రభావాన్ని తగ్గించే విషయమై గణనీయమైన పురోగతి సాధించడం ప్రతినిధుల కీలక లక్ష్యాల్లో ఒకటిగా వుంది. ఇందుకోసం అంతర్జాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా మార్గనిర్దేశనం చేయడానికి వంద సూచికలను కూడా ఎంచుకోవాల్సి వుంది. ఈ లక్ష్యం, 2015 నాటి పారిస్ ఒప్పందం కింద ఇచ్చిన కీలకమైన హామీల్లో ఒకటిగా వుంది.

పారిస్ ఒప్పందం కింద తొలి అంతర్జాతీయ సమీక్షా ఫలితాలను అమలు చేయడంపై చర్చలు జరపడం కూడా ఇతర కేంద్ర ఎజెండాలో భాగంగా వుంది. నవంబరు 21వరకు కాప్ సదస్సు జరగనుంది. దాదాపు 200 దేశాలు, ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఐక్యరాజ్య సమితి వాతావరణ ఒప్పందం చట్రపరిధి కింద వాతావరణ ముప్పును తగ్గించడం, అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి, అమలు చేయడం, అవసరమైన నిధులు సమకూర్చుకోవడం వంటి అంశాలపై కార్యాచరణను వేగిరపరచడానికి ఈ సదస్సు జరుగుతోంది.

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై కేసు వెనక్కి తీసుకున్న నాగార్జున

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ప్రముఖ నటుడు నాగార్జున మధ్య నెలకొన్న వివాదం సమసిపోయింది. నాగార్జున, ఆయన కుటుంబానికి మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా క్షమాపణలు చెప్పారు. ఆమె బహిరంగ క్షమాపణలను పరిగణనలోకి తీసుకున్న నాగార్జున మంత్రిపై వేసిన క్రిమినల్ దావా పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకున్నారు.

కాగా నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేసిన విషయం తెలిసిందే. "నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బంది పెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నేను ఏదైనా పొరపాటు చేసి ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా" అని పేర్కొన్నారు. దీంతో నాగార్జున, మంత్రి కొండా సురేఖ మధ్య కొన్ని నెలలుగా కొనసాగుతున్న న్యాయపరమైన వివాదానికి తెరపడినట్టయింది.

'ఆధార్' తర్వాత బెంగాల్‌లో 34 లక్షల మంది మరణం

- ఎస్‌ఐఆర్ నేపథ్యంలో ఇసికి యుఐడిఎఐ నివేదిక

కొల్‌కతా : దేశంలో సార్వత్రిక గుర్తింపు కార్డు 'ఆధార్' ప్రవేశపెట్టినప్పటి నుంచి ఒక్క పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోనే దాదాపు 34 లక్షల మంది మరణించారని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు భారత ప్రత్యేక గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో వివాదస్పద ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) జరుగుతున్న నేపథ్యంలో యుఐడిఎఐ అధికారులు..రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ మధ్య కీలక సమావేశం జరిగింది. ఓటర్ల జాబితాను ధ్రువీకరించడానికి, అందులోని వ్యత్యాసాలను గుర్తించడానికి అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్ని రాష్ట్ర సిఇఒలను కోరుతూ ఇసి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. 'మరణించిన ఓటర్లు, జాబితాలో నకిలీ పేర్లకు సంబంధించి ఇసికి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో మరణించిన వారిని గుర్తించేందుకు, జాబితా నుంచి తొలగించేందుకు యూఐడీఏఐ మాకు సహాయపడుతుందని భావిస్తున్నాం" అని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

అల్ ఫలా వర్శిటీ సభ్యత్వం రద్దు

(మొదటిపేజి తరువాయి)

అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు 26 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఇందులో రూ.3 లక్షల విలువైన 20 క్వింటాళ్లకుపైగా ఎన్?పికే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి.

స్విస్ యాప్‌తో పక్కా ప్రణాళిక అమలు

ఎర్రకోట సమీపంలో పేలుడుతో సంబంధమున్న అల్ ఫలాహ్ యూనివర్శిటీకి చెందిన ముగ్గురు డాక్టర్లు స్విస్ కమ్యూనికేషన్ యాప్ త్రిమా ద్వారా నిరంతరంగా సంబంధాలను కలిగివున్నారని పోలీసులు గురువారం తెలిపారు. అనుమానితులైన ఆ ముగ్గురు డాక్టర్లు ఉమర్ ఉన్ నబీ, ముజామ్మిల్ గనాయి, షాహీన్ షాహిద్‌లు ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ను ఉపయోగించారని, దాని ద్వారానే మ్యాప్‌లను షేర్ చేసుకోవడం, తమ ఉగ్ర కుట్ర కార్యకలాపాలు, ప్రణాళిక, సమన్వయం అంతా చూసుకున్నారని పోలీసులు తెలిపారు.

ఈ నెల 10న సాయంత్రం పేలుడు జరిగిన ఎరుపు రంగు ఎకో స్పోర్ట్ కారును ఉమర్ దాని బృందం అమ్మోనియం నైట్రేట్‌ను రవాణా చేయడానికి ఉపయోగించారని కూడా దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. హర్యానాలో రిజిస్టర్ అయిన అనుమానాస్పదమైన మారుతి బ్రెజా కారు అల్ ఫలాహ్ యూనివర్శిటీ పార్కింగ్ ప్రదేశంలో కనిపించిందని పోలీసులు గురువారం చెప్పారు. యూనివర్శిటీ ఆవరణలో వున్న అనేక వాహనాలను కూడా తనిఖీ చేస్తున్నామని, ఆ వాహనాలకు యజమానులు ఎవరనే విషయమై కూడా సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. ఈ దర్యాప్తునకు సంబంధించే కాన్పూర్‌కు చెందిన వైద్య విద్యార్థిని ఒకరిని యుపి తీవ్రవాద నిరోధక బృందం అదుపులోకి తీసుకుంది. కాగా ఈ నెల 10న జరిగిన పేలుళ్ళలో తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి గురువారం మరణించడంతో మృతుల సంఖ్య 13కి పెరిగిందని పోలీసులు తెలిపారు.

పేలుడు సంభవించిన కారును ఆ సమయంలో నడుపుతున్నది పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ నబీనే అని పోలీసు వర్గాలు ధృవీకరించాయి. ఉమర్ తల్లి నుండి సేకరించిన డిఎన్ఎతో అవి సరిపోలాయని తెలిపారు.

మరోవైపు భద్రతా కారణాల రీత్యా తదుపరి నోటీసులు అందేవరకు లాల్ క్విలా మెట్రో స్టేషన్ మూసివేసే వుంటుందని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ గురువారం ప్రకటించింది.

భోగాపురంలో రహస్య భూ సర్వే

(మొదటిపేజి తరువాయి)

చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. దీనికి అనుగుణంగా భోగాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో విఎంఆర్‌డిఎ గుట్టుచప్పుడు కాకుండా సర్వే చేస్తున్నారు. భోగాపురం మండలం గూడెపువలస రెవెన్యూ పరిధిలోని భూములను విఎంఆర్‌డిఎ సర్వే అసిస్టెంట్ ఖాజా బాబా, గూడెపువలస విఆర్ఒ వాగ్దేవి కొద్దిరోజుల క్రితం పరిశీలించారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మట్టా అయ్యప్ప రామకృష్ణారెడ్డి, కొల్లి రామ్మూర్తి సహా పలువురు రైతులు ప్రభుత్వ సిబ్బందిని ప్రశ్నించారు. అంతకుముందు లింగాలవలస గ్రామంలో కూడా సర్వే చేయడానికి వచ్చిన అధికారులను రైతులు అడ్డుకుని వెనక్కి పంపారు. అయినా, సర్వేలు ఆగడం లేదు. విఎంఆర్‌డిఎ ప్రత్యేకంగా నియమించిన విఆర్‌ఎలు, సర్వేయర్లు పంట పొలాల్లోకి వెళ్లి రికార్డులు, మ్యాపులతో సర్వే చేస్తున్నారు. ఎయిర్‌పోర్టు పేరిట సుమారు 2,700 ఎకరాలను ఇప్పటికే ప్రభుత్వం సేకరించింది. ఇది చాలదన్నట్టుగా ఎయిర్‌పోర్టుకు, జాతీయ రహదారికి కనెక్టవిటీ (ట్రంపెట్) పేరిట మరో 12.50 ఎకరాలు, లింకురోడ్ల కోసం మరికొంత తీసుకుంది.

మరోవైపు ఎయిర్‌పోర్టు నుంచి విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు అనుసంధానం చేస్తూ మరో 13 రహదారుల నిర్మాణానికి భూసేకరణ పెద్ద ఎత్తున జరుగుతోంది. ఇదే మండలంలో పరిశ్రమల పేరిట చాలా కాలం క్రితమే మరో 300 ఎకరాలను ఎపిఐఐసి ద్వారా ప్రభుత్వం రిజర్వు చేసింది. అక్కడ ఎలాంటి పరిశ్రమలూ నేటికీ ఏర్పాటు కాలేదు. మరోవైపు ప్రైవేటు రియల్ ఎస్టేట్ లేఅవుట్లు ఎక్కడికక్కడా కుప్పలుతెప్పలుగా ఉన్నాయి. దీంతో, ఈ ప్రాంతంలో కొన్నేళ్లగా వ్యవసాయ, ఉద్యాన పంటలు, తోటల సాగు ఘనణీయంగా తగ్గిపోయింది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో భూముల విలువ విశాఖ, అమరావతిని తలదన్నే రీతిలో మారిపోనున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి భూములపై ప్రభుత్వం కన్నుబడింది. భోగాపురం చుట్టుపక్కల కనుచూపు మేరలోని భూములను ల్యాంగ్‌పూలింగ్ పద్ధతిలో లాక్కోవడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. భవిష్యత్తులో పూసపాటిరేగ, విశాఖ జిల్లా ఆనందపురం, తగరపువలస, భీమిలి, పద్మనాభం మండలాల్లో కూడా కనీసం 25 వేలకుపైబడి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. మరోవైపు ఐటి, ఎడ్యుకేషనల్ హబ్ పేరిట విజయనగరం కలెక్టర్ ఆధ్వర్యాన సుమారు పది వేల ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఇటీవల భోగాపురం మండలం అమనాం జంక్షన్ సమీపంలోని పోలిపల్లి రెవెన్యూ పరిధిలో మాజీ సైనికులకు కేటాయించిన భూములను జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ ఇటీవల పరిశీలించారు.

అమెరికాలో ముగిసిన షట్‌డౌన్

(మొదటిపేజి తరువాయి)

రెండు శాతం తగ్గించింది. మూడు బిలియన్ డాలర్ల నష్టాన్ని కలిగించిందని అంచనా. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి కీలక సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వ్యాపారాలకు అంతరాయం ఏర్పడింది. ఇది అక్కడి ప్రజలలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది.

బిల్లులో ఏముంది?

ట్రంప్ సంతకం చేసిన బిల్లు జనవరి 30 వరకు నిధులను పొడిగిస్తుంది. దీంతో ప్రభుత్వం ప్రతి ఏడాదీ సుమారు 1.8 ట్రిలియన్ డాలర్ల అప్పుభారాన్ని కొనసాగించనున్నది. అలాగే షట్‌డౌన్ సమయంలో తొలగించబడిన ఉద్యోగులను తిరిగి నియమించే నిబంధన ఈ బిల్లులో ఉన్నది. జనవరి వరకు కొత్త తొలగింపులు జరగకుండా రక్షణ కల్పిస్తుంది. ఉద్యోగులందరికీ షట్‌డౌన్ ముగిసిన వెంటనే బకాయి వేతనాలు చెల్లించనున్నారు. ఇక వ్యవసాయ శాఖకు ఆమోదించిన నిధులతో.. కోట్లాది మంది అమెరికన్లు ఆధారపడే ఆహార సహాయ కార్యక్రమాలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగనున్నాయి. అలాగే విమాన ప్రయాణ సేవల పునరుద్ధరణకు అవకాశం ఏర్పడింది.

ఢిల్లీ పేలుళ్లపై అఖిలపక్ష సమావేశం

- కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎర్రకోట వద్ద చోటుచేసుకున్న పేలుడు ఘటనపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందుగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించాలని కోరింది. కాంగ్రెస్ పార్టీ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా గురువారం నాడు పాత్రికేయులతో మాట్లాడుతూ..జమ్ముకాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భవిష్యత్తులో భారత్‌పై జరిగే ఏదైనా ఉగ్రదాడిని యుద్ధ చర్యగా పరిగణిస్తామని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పుడు ఆ నిర్ణయానికి కట్టుబడే ఉన్నారా? అని ప్రశ్నించారు. వచ్చే డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలను షెడ్యూల్ కన్నా ముందుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తద్వారా ఢిల్లీ పేలుడు ఘటనపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చ జరపొచ్చని తెలిపింది. యుపిఎ హయాంలో ముంబయి ఉగ్రదాడి తర్వాత ఆ ఘటనకు బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర హోంమంత్రి శివరాజ్ పాటిల్ రాజీనామా చేశారని గుర్తుచేసింది. ప్రస్తుతం ఢిల్లీ పేలుడు ఘటనకు ఎవరు జవాబుదారీగా ఉంటారని, కేంద్ర ప్రభుత్వంలో ఎవరైనా బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఢిల్లీ పేలుడు జరిగిన 48 గంటల తర్వాత అది ఉగ్రదాడి అని కేంద్ర కేబినెట్ ప్రకటించిందని ఆయన విమర్శించారు. కేంద్ర నిఘా సంస్థలు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఢిల్లీలోనే ఉండి నిశితంగా పర్యవేక్షిస్తున్నప్పటికీ 2,900 కిలోల పేలుడు పదార్థాలు ఫరీదాబాద్‌కు ఎలా చేరుకున్నాయని ఆయన నిలదీశారు. ఢిల్లీ పేలుడు ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తున్నారో చెప్పాలని, ప్రజలు జవాబుదారీతనాన్ని కోరుకుంటున్నారని అన్నారు.

ఉగ్రదాడి జరిగిన ప్రతిసారీ తాము ప్రభుత్వాన్ని అండగా నిలిచామని పవన్ గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా అలాగే కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామన్నారు. కానీ ఉగ్రదాడి ఎవరి వైఫల్యం వల్ల జరిగింది? దానికి ఎవరు బాధ్యత వహిస్తారు? అనే ప్రశ్నలు లేవనెత్తడం తమ బాధ్యత అన్నారు.

కాశ్మీర్‌లోని ప్రతి ముస్లిం ఉగ్రవాది కాదు

- జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా


ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనను జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. అయితే దేశవ్యాప్తంగా ముస్లింపై విద్వేషంతో కూడిన తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. కాశ్మీర్‌లో నివసించే ప్రతీ పౌరుడు ఉగ్రవాది కాదని, కొందరు దుండగులు మాత్రమే శాంతికి విఘాతం కల్గిస్తున్నారని, అలాంటి దుండగులు ఎక్కడైనా ఉంటారని ఆయన తెలిపారు. ఢిల్లీ పేలుడుకు భద్రతా వైఫల్యమే కారణమన్న ఆయన, దీనికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

'ఏ మతం కూడా అమాయకులను దారుణంగా చంపడాన్ని ఒప్పుకోదు. జమ్ముకాశ్మీర్‌లో నివసించే ప్రతి ఒక్కరూ ఉగ్రవాది కాదు. వారికి అనుబంధంగా పనిచేయరు. ఇక్కడ ఉండే కొందరు శాంతిని, సోదరభావాన్ని నాశనం చేస్తుంటారు. ఇక్కడున్న ప్రతి పౌరుడిని, కశ్మీరీ ముస్లింలను ఉగ్రవాదులుగా చిత్రీకరించవద్దు' అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

మరోవైపు ఉగ్రవాద మాడ్యూల్‌లో ఇప్పటివరకు జమ్ముకశ్మీర్‌లోని వేర్వేరు ప్రదేశాల నుంచి ఒక ప్రభుత్వ ఉద్యోగితో సహా 10 మందిని దర్యాప్తు బందాలు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాయి. అనంతనాగ్, పుల్వామా, కుల్గాం జిల్లాల్లో రాత్రి తనిఖీలు నిర్వహించి వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

ట్రంప్

భారత్‌తో సహా 32 సంస్థలపై ట్రంప్ ఆంక్షలు

- ఇరాన్ దూకుడును అడ్డుకునేలా చర్యలు
- బాలిస్టిక్ క్షిపణి తయారీలో సంబంధాలున్న సంస్థలు, వ్యక్తులపై నిబంధనలు

న్యూయార్క్ : ఇరాన్ దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు ట్రంప్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంతో సంబంధాలున్న 32 సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది. వాటిలో భారత్, చైనా, ఇరాన్, హాంకాంగ్, యూఏఈ, టర్కీ తదితర దేశాలకు చెందిన సంస్థలు, వ్యక్తులు ఉన్నారని అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది.

"ఇరాన్, చైనా, హాంకాంగ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, టర్కీ, భారత్ తదితర దేశాల్లో ఉన్న 32 సంస్థలు, వ్యక్తులు ఇరాన్ క్షిపణి, డ్రోన్ వంటి ఉత్పత్తి నెట్‌వర్క్‌లకు మద్దతు ఇస్తున్నందున ఆంక్షలు విధించాం" అని అమెరికా పేర్కొంది. ఇరాన్ తన అణు ఒప్పందంలో విఫలమైన నేపథ్యంలో సెప్టెంబర్‌లో యునైటెడ్ నేషన్స్ ఆంక్షలను మళ్లీ అమలు చేసిన నిర్ణయానికి మద్దతుగా ఈ చర్యలు తీసుకున్నామని స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.

అమెరికా ట్రెజరీ శాఖలో టెర్రరిజం, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ అండర్ సెక్రెటరీ జాన్ కె హర్లీ మాట్లాడుతూ 'ఇరాన్ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ తన అణు, సాంప్రదాయ ఆయుధాల కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటోంది. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్‌పై ఒత్తిడి తీసుకొస్తున్నాం' అని అన్నారు. అంతర్జాతీయ సమాజం కూడా ఇరాన్‌పై, యూఎన్ ఆంక్షలను పూర్తిగా అమలు చేసి, గ్లోబల్ ఫైనాన్షియల్ సిస్టమ్ యాక్సెస్‌ను నిలిపివేయాలని ఆయన కోరారు.

అదే విధంగా భారత్‌లోని ఫార్మ్‌లేన్ ప్రయివేట్ లిమిటెడ్ అనే సంస్థను యూఏఈకి చెందిన మార్కో క్లింగే అనే కంపెనీతో లింక్ చేసినట్టు తెలిసిందని, ఈ సంస్థలు సోడియం క్లోరేట్, సోడియం పెర్క్లోరేట్ వంటి రసాయనాల సరఫరాలో ఇరాన్ ప్రాజెక్టులకు సహకరించినట్టు ఆరోపించారు. 'ఇరాన్ క్షిపణి, డ్రోన్ ఉత్పత్తి సామగ్రి కొనుగోలు చర్యలను బహిర్గతం చేయడానికి, వాటిని అడ్డుకుని నిలువరించడానికి సంస్థలపైనా విధించిన ఆంక్షలను కొనసాగిస్తాం. ఇలాంటి చర్యలు ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయ స్థిరత్వానికి ముప్పుగా మారుతున్నాయి'అని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది.

చైనాలో సాంకేతిక తరంగం

- బ్యాకింగ్ రంగాన్ని మించిన ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ వృద్ధి
- అధునాతన టెక్ ఆవిష్కరణల ద్వారా ప్రపంచ అభివృద్ధికి ఊతం

చైనాలో నిర్వహించిన టెక్ ఎక్స్‌పోలో అత్యాధునిక రోబోలను ఆసక్తిగా చూస్తున్న ప్రజలు

బీజింగ్ : ప్రపంచంలోని పలు దేశాలతో పోల్చుకుంటే చైనా పలు రంగాల్లో వేగంగా దూసుకెళ్తోంది. ఇందులో సాంకేతిక రంగమూ ఒకటి. రోజురోజుకూ కొత్త ఆవిష్కరణలతో ప్రపంచ మార్కెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నది. చైనా కేపిటల్ మార్కెట్‌లోనూ చైనా టెక్ కంటెంట్ వేగంగా వృద్ధి సాధిస్తోంది. ఎకనామిక్ డైయిలీ, గ్లోబల్ టైమ్స్ బుధవారం ప్రచురించిన కథనాల ప్రకారం..చైనా టెక్ కంటెంట్ ఆ దేశ మొత్తం కేపిటల్ మార్కెట్ పెట్టుబడిలో 12.42 శాతం వాటాతో 107.32 ట్రిలియన్ యువాన్ల (15.08 ట్రిలియన్ డాలర్లు) కు ఎగబాకింది. ఈ ఏడాది ప్రారంభానికి కంటే ఇది 3 శాతం పాయింట్లు అధికం. అలాగే దేశ బ్యాంకింగ్ రంగాన్ని మించి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అగ్రగామిగా ఎదుగుతోంది. ఇలాంటి తరుణంలో అగ్రరాజ్యంగా భావించే అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు చైనా ఎదుగుదలను చూసి తట్టుకోవడం లేదు. దీంతో చైనా టెక్ ఆవిష్కరణలపై ప్రపంచంలో లేనిపోని ఆందోళనలను సృష్టిస్తున్నాయి. అన్నింటిలోనూ తామే ముందుండాలన్న దురుద్దేశంతో చైనాపై అవాస్తవాలు, కల్పిత వార్తలు, కథనాలను ప్రచారం చేస్తున్నాయి. అయితే చైనా సాంకేతిక ఆవిష్కరణలు యావత్ ప్రపంచానికి ఉపయోగపడేవే కానీ ఏ మాత్రమూ ముప్పును కలిగించేవి కావని, అవి సమగ్ర సమృద్ధికి కొత్త శక్తిగా మారనున్నాయి.

చైనా తన కొత్త పంచవర్ష ప్రణాళికలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రాధాన్యంగా తీసుకుంటూ.. అధిక నాణ్యతతో కూడిన అభివృద్ధి దిశగా ముందకెళ్తోంది. ఇందులో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ.. 2030 వరకు దేశ అభివృద్ధికి దారి చూపే 15వ పంచవర్ష ప్రణాళికకు సిఫారసులను ఆమోదించింది. ఇది అధిక ప్రమాణాల విధానాన్ని కొనసాగించాలనే సంకల్పాన్ని, పరస్పర లాభదాయకమైన సహకారానికి కొత్త మార్గాలను సృష్టించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నది. ఇప్పటి వరకు చైనాపై స్థిరమైన అభివృద్ధి విసయంలో సందేహాలు వ్యక్తం చేసిన కొన్ని పాశ్చాత్య దేశాలు.. ఇప్పుడు దాని వేగాన్ని అంగీకరిస్తున్నాయి. అయితే చైనాలోని టెక్నాలజీ పురోగతి తమ దేశాల విస్తరణకు, ఆధిపత్యానికి అడ్డంగి అవుతుందనే ఆందోళనలో ఉన్నాయి.

'టెక్' సహకారానికి ఉదాహరణ

జూన్‌లో థాయ్‌లాండ్‌లోని ఒక మారుమూల ప్రాంత నర్సింగ్ హోమ్‌లో జరిగిన ఒక ఘటన మనల్ని ఆశ్చర్యం కలిగించక మానదు. ఒక మహిళ 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిపుణులతో ఎలాంటి అంతరాయం లేకుండా వీడియో సంప్రదింపులు జరిపింది. ఒక చైనీస్ అంతరిక్ష సంస్థ, థాయ్ విశ్వవిద్యాలయం మధ్య భాగస్వామ్యంతో ఏర్పడిన ఉపగ్రహ నెట్‌వర్క్ ద్వారా ఈ ఎలాంటి అంతరాయాలు లేని వీడియో కనెక్షన్ సాధ్యమైంది. చైనాలోని టెక్ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఒక ఫలవంతమైన, సానుకూల మార్పులను తెచ్చే పరిష్కారాలను అందిస్తోందనటానికి ఈ ఘటన ప్రత్యక్ష ఉదాహరణగా విశ్లేషకులు చెప్తున్నారు. ఇక సెప్టెంబర్‌లో చైనా-ఏసియాన్ ఏఐ కన్సల్టేషన్ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. ఇది చైనాలో నిర్మాణంలో ఉన్న ఏఐ ఆధారిత ఉపగ్రహ నెట్‌వర్క్ ద్వారా దక్షిణ-తూర్పు ఆసియాలో వ్యవసాయం, లాజిస్టిక్స్, విపత్తు నివారణ రంగాల్లో సేవలు అందిస్తుంది. ఈ ఉదాహరణలు చైనీస్ టెక్ సంస్థలు చాలా కాలం క్రితమే గ్రహించిన విషయాన్ని చూపుతున్నాయి.

కొత్త ఉద్యోగాల కల్పన

చైనా టెక్నాలజీ కేవలం ఉత్పత్తుల విక్రయమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా సమానమైన డిజిటల్ వృద్ధికి మౌలిక వసతులను ఏర్పరుస్తోంది. చైనా టెక్ పెట్టుబడులు పేద ప్రాంతాల్లో పరిశ్రమలను విస్తరించి, కొత్త ఉద్యోగాలు సృష్టిస్తున్నాయి. యూరప్‌లో పునరుత్పాదక శక్తి రంగంలో చైనా కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టి, స్థానిక టెక్నాలజీని వేగవంతం చేస్తున్నాయి. స్విస్ కంపెనీ ఏబీబీ, చైనా భాగస్వామ్యం ద్వారా రూపొందించిన గ్రీన్ మైక్రోగ్రిడ్ యూరప్‌లో స్మార్ట్ ఎనర్జీ అభివృద్ధికి తోడ్పడుతోంది. ఇది చైనా సహకార ప్రాజెక్టులకు ఒక ఉదాహరణగా చెప్పొచ్చు. చైనా సాంకేతిక ఆవిష్కరణలు, సహకారం ప్రపంచ దేశాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంటే.. చైనా టెక్ ఎదుగుదల పాశ్చాత్య దేశాలు చెప్తున్నట్టుగా ప్రపంచానికి ముప్పు కానే కాదనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో రాజకీయ జోక్యాలు పరిశ్రమలు, సాంకేతిక రంగాన్ని దెబ్బ తీస్తాయి. అది మార్కెట్‌లో గందరగోళాన్ని సృష్టిస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి పాశ్చాత్య దేశాలు చైనా గురించి అపోహలు సృష్టించకుండా ముందుకెళ్తే.. యావత్ ప్రపంచానికి అంతులేని అవకాశాలు లభిస్తాయని అంటున్నారు.

నెతన్యాహును క్షమించండి

- ఇజ్రాయిల్ అధ్యక్షుడిని కోరిన ట్రంప్

వాషింగ్టన్ : ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఎప్పుడూ బాసటగా నిలిచే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. మరోసారి తన వైఖరిని ప్రపంచానికి పునరుద్ఘాటించారు. అవినీతి, మోసం కేసుల్లో బెంజమిన్ నెతన్యాహును క్షమించాలని ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కు ట్రంప్ ఒక సంచలన లేఖను రాశారు. ఇది ఇప్పుడు ఇజ్రాయిల్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే.. ఒక దేశాధ్యక్షుడు మరొక దేశాధ్యక్షుడికి ఈ విధంగా లేఖ రాసి అక్కడి నాయకుడికి క్షమాభిక్ష కోరిన ఘటన ఇదే మొదటిదని విశ్లేషకులు చెప్తున్నారు. "ఇప్పుడు ఇజ్రాయిల్ శాంతికి దారి తీస్తున్న సమయం. నెతన్యాహు దృష్టి.. ఈ కేసులతో మరలిపోవద్దు. ఆయన యుద్ధకాలంలో శక్తివంతమైన నాయకుడు. ఇప్పుడు శాంతి కోసం మార్గం చూపిస్తున్నారు" అని తన లేఖలో ట్రంప్ రాసుకొచ్చారు. నెతన్యాహుపై ఆరోపణలు, జరుగుతున్న విచారణ రాజకీయ ప్రేరేపితం, అన్యాయమైనవిగా ఆయన అభివర్ణించారు.

పెరూలో బస్సు లోయలో పడి 37 మంది మృతి

లోయలో పడిపోయిన బస్సు

లిమా : పెరూ దేశం అరెక్విపా పర్వత ప్రాంతంలో బస్సు లోయలో పడి 37 మంది ప్రయాణికులు మృతి చెందారు. బుధవారం తెల్లవారుజామున మైనింగ్ జిల్లా నుండి అరెక్విపా వైపు 60 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీ కొట్టింది. దీంతో బస్సు 650 అడుగుల లోతులో పడిపోయింది. 37 మంది అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వారిని సమీప హాస్పటల్‌కు తరలించారు. డ్రైవర్ మద్యం సేవించడం, రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటమే ప్రమాదానికి కారణమని స్థానిక అధికారులు తెలిపారు. అయితే సరైన రోడ్లు లేక, డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడపటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గత సంవత్సరం పెరూలో రోడ్డు ప్రమాదాల్లో 3వేలకు పైగా మరణించారని డెత్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సంస్థ ప్రకటించింది. జనవరిలో బస్సు నధిలోకి పడిపోయిన ఘటనలో ఆరుగురు మరణించారని, జులైలో లిమా నుండి అమెజాన్ ప్రాంతానికి వేళ్తున్న బస్సు బోల్తా పడి 18 మంది, ఆగస్టులో హైవేపై బోల్తాపడి 10 మంది మృతి చెందారని ఆ సంస్థ తెలిపింది. అయితే బుధవారం నాటి ఘటన మొదటిది కాదని, సంవత్సరం క్రితం అదే ప్రాంతంలో ఎదురెదురుగా బస్సులు ఢీకొని 50 మంది మృతి చెందారని ప్రాంతీయ ఆరోగ్య మేనేజర్ వాల్తేర్ ఒపోర్టో తెలిపారు.

ముగ్గురు ఎర్రచందనం దొంగల అరెస్టు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రైల్వేకోడూరు రేంజ్ పరిధిలో పది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎ.శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వేకోడూరు రేంజ్ అటవీ ప్రాంతంలోని కెవిబావి సెక్షన్ పరిధిలో సిబ్బంది కూంబింగ్ నిర్వహించి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న పదిఎర్రచందనం దుంగలతో పాటు కోడూరు మండలం, కె.బుడుగుంటపల్లె పంచాయతీ కన్న గుంట ఎస్‌టి కాలనీకి చెందిన నాగినేని చంద్ర, నాగినేని శివయ్య, నాగినేని సురేంద్ర అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

సంస్కరణల ప్రతిపాదనలపై
జాతీయ స్థాయి రెఫరెండం

- బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ యూనస్ వెల్లడి

ఢాకా : దేశంలో అమలు చేయాల్సిన సంస్కరణల ప్రతిపాదనలపై జాతీయ స్థాయిలో రెఫరెండం నిర్వహించనున్నట్లు బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ మహ్మద్ యూనస్ గురువారం చెప్పారు. ఫిబ్రవరిలో పార్లమెంటరీ ఎన్నికలు జరుగుతాయని, స్వేచ్ఛగా, సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జులై చార్టర్‌గా పిలిచే ఈ సంస్కరణలు దేశ రాజకీయాలను, సంస్థలకు తిరిగి ఒక రూపం ఇవ్వడానికి ఉద్దేశించబడ్డాయి. అలాగే గతేడాది హసీనా పదవీచ్యుతికి దారి తీసిన తిరుగుబాటుకు రాజ్యాంగబద్ధమైన గుర్తింపును ఇవ్వాలని కోరుతోంది. అక్టోబరులో మెజారిటీ రాజకీయ పార్టీలు ఈ సంస్కరణల పత్రంపై సంతకాలు చేశాయి. అయితే గతేడాది ఉద్యమనేతలు ఏర్పాటు చేసిన నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సిపి), నాలుగు వామపక్ష భావజాలం వైపు మొగ్గుచూపే పార్టీలు మాత్రం ఈ పత్రాన్ని బహిష్కరించాయి. సంస్కరణల పత్రంలో పేర్కొన్న హామీల అమలుకు ఎలాంటి చట్టబద్ధమైన పరిధి లేదా యంత్రాంగం కొరవడిందని, అందుకే తాము బహిష్కరిస్తున్నామని ఎన్‌సిపి తెలిపింది.

షేక్ హసీనాపై 17న తీర్పు

మానవాళికి వ్యతిరేకంగా పలు నేరాలకు పాల్పడిన కేసులో పదవీచ్యుతులైన ప్రధాని షేక్ హసీనాపై తీర్పును బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఈ నెల 17న వెలువరించనుంది. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ట్రిబ్యునల్ ఈ తీర్పును ఇస్తుందని ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన జర్నలిస్టు తెలిపారు. హసీనాను, హోం మంత్రి అసదుజ్‌మన్ ఖాన్ కమల్, ఇనస్పెక్టర్ జనరల్ చౌదరి అబ్దుల్లా అల్ మమున్‌లను ట్రిబ్యునల్‌లో విచారించారు. హసీనా, కమల్ పరారీలో వున్నారని కోర్టు ప్రకటించడంతో వారి పరోక్షంలోనే విచారణ సాగింది. అప్పటి పోలీసు చీఫ్ ఒక్కరే విచారణకు స్వయంగా హాజరయ్యారు. ఆయన అప్రూవర్‌గా మారిపోయారు. గతేడాది తిరుగుబాటుసమయంలో తన పాత్రను, తన సహ నిందితులైన ఇద్దరి పాత్రను ఆయన వివరించారు. తమ నేతల విచారణను నిరసిస్తూ పూర్వపు పాలక పార్టీ అవామీ లీగ్ దేశవ్యాప్తంగా లాక్‌డౌన్‌కు పిలుపివ్వడంతో గురువారం బంగ్లాదేశ్ వ్యాప్తంగా రవాణా స్తంభించింది. పాఠశాలలు మూతపడ్డాయి.

గుండెపోటుతో జీవిత ఖైదీ మృతి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల: నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడుకు చెందిన చిన్న సుంకిరెడ్డి కడప కేంద్ర కార్యాలయంలో జీవిత ఖైదీ అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం గుండెపోటుతో మృతి చెందాడు.

పుట్టపర్తిలో సత్యసాయి చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

సత్యసాయిబాబా శతజయంతిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో జోయాలుకాస్ వారి సహకారంతో రూ.1.20 కోట్లుతో నిర్మించిన శ్రీ సత్య సాయి చిల్డ్రన్స్ పార్క్ ను రాష్ట్ర బిసి సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవిత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోయాలూకాస్ ఎమ్‌డి జాలి చాయ్ లూకాస్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్య రాణి తదితరులు హాజరయ్యారు. చిత్రావతి నది ఒడ్డున పిల్లలు, పెద్దలకు ఆహ్లాదాన్ని అందించే ఈ పార్క్ నిర్మించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్క్‌లో జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటస్థలం, వాటర్ ఫౌంటెన్ వసతులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్క్ నిర్మాణానికి ముందుకు వచ్చిన జోయాలూకాస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి- పలాస (శ్రీకాకుళం జిల్లా)

పలాసలో నివాసం ఉంటున్న జీడి వ్యాపారి, బ్యాంకు కన్సల్టెంట్ వైశ్యరాజు లక్ష్మీనారాయణ రాజును కిడ్నాప్ చేసిన ఘటన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి పలాస కోర్టుకు తరలించనున్నట్లు ఎఎస్‌పి పి.శ్రీనివాసరావు తెలిపారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

లక్ష్మీనారాయణరాజు ఆముదాలవలసలో ఉన్న తన భవనాన్ని పొట్నూరు వేణుగోపాలరావుకు రూ.65 లక్షలకు లీజుకు ఇచ్చారన్నారు. తనకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడంతో ఆ భవనాన్ని బ్యాంకు సిబ్బంది సీజ్ చేస్తారని వేణుగోపాలరావుపై భవన యజమాని ఒత్తిడి చేశాడని తెలిపారు. ఈ క్రమంలో ఆ భవనాన్ని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు పథకం రచించారని పేర్కొన్నారు. దీంతో రాజును కిడ్నాప్ చేసేందుకు ఈ నెల 6న రెండు కార్లలో పలాస చేరుకున్నారని తెలిపారు. కిడ్నాప్ అయిన సంగతి తెలుసుకున్న రాజు భార్య కాశీబుగ్గ పోలీసులు దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై ఎక్కడికక్కడ సమాచారం అందించారన్నారు. పోలీసులు తమను వెంటాడుతున్నారనే భయంతో కిడ్నాపర్లు ఆముదాలవలస ఎఫ్‌సిఐ గొడౌన్ వద్ద రాజును వదిలిపెట్టి తమ కార్లలో పారిపోయారని చెప్పారు. దీనిపై కాశీబుగ్గ పోలీసులు వేణుగోపాలరావును, అతనికి సహకరించిన కనుగులవలసకు చెందిన బొడ్డేపల్లి శ్రీనివాసరావును, తోటపాలెంకు చెందిన అలమండ తాతారావు, రాగోలుకు చెందిన పొట్నూరు జీవన్‌కుమార్‌లను అరెస్టు చేశామని తెలిపారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్

- ఏసిబి అధికారులమంటూ బురిడీ

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ సబ్బిత శ్రీనివాసును సైబర్ నేరగాళ్లు ఎసిబి పేరుతో బెదిరించి రెండు లక్షలు కొట్టేశారు. మరో లక్ష రూపాయల కోసం డిమాండ్ చేయటంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్ట్రార్ మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో బెదిరించింది సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారని నిర్ధారించుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌కు విజయవాడ ఎసిబి హెడ్ ఆఫీస్ నుండి అని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. నీ మీద అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని మేము రైడ్ చేయకుండా ఉండాలంటే మూడు లక్షలు తమ అకౌంట్లో వేయాలని కాల్ చేశారు. దీంతో శ్రీనివాస్ భయపడి ముందుగా రెండు లక్షలు ఫోన్ పే చేశాడు. ముందుగా తన అకౌంట్ నుండి రూ.లక్ష, తన మిత్రుల అకౌంట్ నుండి రూ.90, 10 వేలు చొప్పున మూడు విడతలుగా రూ.2 లక్షల నగదు పంపాడు. అయినప్పటికీ కేటుగాళ్లు విడిచి పెట్టలేదు. మిగిలిన లక్ష రూపాయలు అకౌంట్లో వేయాలంటే పట్టుపట్టడంతో అనుమానం వచ్చిన సబ్ రిజిస్ట్రార్ మొగల్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం మొగల్తూరు ఎస్ఐ వై.నాగలక్ష్మి కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు బ్యాంక్ అకౌంట్, సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. అమౌంట్ అనంతపురం ఉరవకొండ ఎస్‌బిఐ బ్రాంచిలో నగదు జమ అయినట్లు సమాచారం. అడిగిన వెంటనే సైబర్ నేరగాళ్లకు సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ నగదు ఎందుకు పంపారు అనేది ప్రశ్నార్థంగా మారింది. తాను ఏ తప్పు చేయకపోతే ఎసిబిని అని చెప్పిన సైబర్ నేరగాళ్లకు నగదు ఎందుకు పంపారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan

ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 మరియు 103, 2 నార్త్ అవెన్యూ, మాకర్ మ్యాక్సిటీ, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ) ముంబై-400051.

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ వేలం విక్రయ నోటీసు.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ కు తనఖా/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తులను ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది. క్రింద పేర్కొన్న తేది మరియు సమయంలో "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించబడును. క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్ కు బకాయి రికవరీ కొరకు రియలైజేషన్ తేది వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు. రిజర్వు ధర, ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) మరియు క్రింద పేర్కొన్న తేదిలలో ఇఎమ్‌డి డిపాజిట్ చివరి తేది కూడా :

రుణగ్రహీతలు/హామీదారుల పేరు లోన్ అకౌంట్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ఇఎమ్‌డి మరియు ఇఎమ్‌డి సమర్పణకు చివరి తేది	ఇ వేలం తేది మరియు సమయం
1. శ్రీలక్ష్మీగణపతి ఎంటర్‌ప్రైజెస్, 2. మల్లూరు అలేఖ్య, 3. మల్లూరు నాగ వెంకట సత్య ఆంజనేయ సురేష్ లోన్ అకౌంట్ నం.: 212120911710744, 212120911404299	10.10.2024, రూ. 40,85,466/- (నలభై లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) 08.10.2024 నాటికి	కృష్ణ జిల్లా ఓల్డ్ (ప్రస్తుత ఎలురు జిల్లా)-నుజివీడు ఎస్. ఆర్. ఓ-నుజివీడు రెవిన్యూ మండల్-అన్నవరం గ్రామం, ఆర్.ఎస్.నం.160/3 (విస్తీర్ణం ఎ.లు. 0.15 1/2 సెంట్లు.), ఆర్.ఎస్.నం.160/3ఎ (ఈ పరిధి ఎ.లు. 0.06 1/2 సెంట్లు.) ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఆస్తి ఈ మొత్తం పరిధి 1064.8 చ.గ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : తూర్పు : మల్లూరు లక్ష్మణరావు, రాజపుత్ర శోభారాణి, లక్ష్మీఫణి శ్రీ దుర్గా దేవి సైట్, పడమర : 19 లిం.లు. వెడల్పు ఉమ్మడి పాత్ వే, ఉత్తరం : చర్చ్ మరియు ఇతరుల సైట్, దక్షిణం : మల్లూరు నాగ వెంకట సత్యాంజనేయ సురేష్, మల్లూరి లక్ష్మణరావు ఉమ్మడి రైస్ మిల్ సైట్.	రిజర్వు ధర : రూ.78,76,481/- (డెభై ఎనిమిది లక్షల డెభై ఆరు వేల నాలుగు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) బయానా మొత్తం : రూ.7,87,650/- (ఏడు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి డిపాజిట్ చివరి తేది : 01.12.2025	తేది : 02.12.2025 సమయం : ఉ.11.00 గం. నుండి మ.02.00 గం. (ప్రతీదానికి 5 నిమిషముల అపరిమిత పొడిగింపుతో)

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు సంప్రదించాల్సినవారు : 1. శ్రీ.ఎస్.కిరణ్ : +91-9247330922, 2. శ్రీ.కె.ప్రవీణ్ : +91-9884776478, 3. శ్రీ.వినాయక్ కె.: +91- 9900817064, 3. శ్రీ.ఎ.జగదీష్- +91- 9597959562 లను సంప్రదించగలరు లేదా ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అందించిన లింక్ : www.smfgindiacredit.com ను సందర్శించగలరు.

తేది : 14.11.2025
ప్రదేశం : విజయవాడ
సం/-, అధీకృత అధికారి
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. శాఖ చిరునామా : 1వ మరియు 2వ అంతస్తు, డో.నం.44-65/1 ఎ, టౌన్ వార్డు నం.18, బ్లాక్ నం.2, టి.ఎస్.నం.1847, ఎస్‌ఎల్‌వి ఆర్కేడ్, కొల్లపారం సెంటర్, చంద్రమౌళి నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు (ఏపి)-522007.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇకపై చట్టంగా పిలువబడుతుంది క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని డిమాండ్ నోటీసు జారీచేసి ...

క్ర. సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు లోన్ అకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	ఆస్తి వివరాలు	స్వాధీనం తేది
1.	Loan A/c No.HE01GUN00000050317 1. వెంకట్రీనివాసరావు గౌర్రే (దరఖాస్తుదారు) ... 5. గౌర్రె తీరథమ్మ (సహ దరఖాస్తుదారు), 6. సీతా మహాలక్ష్మి గౌర్రె (సహ దరఖాస్తుదారు), ఇరువురి నివాసం : డో.నం.3-55/2, పేరెచెర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005.	07.08.2025	72,06,231/-	... అంశం నం.2 : (డాక్.నం.3645/2003 క్రింద ఆస్తి) సైట్ పరిధి 93 చ.గ.లు తో ఆర్‌సిసి భవనం బేరింగ్ డో.నం.4-58, మూల్యాంకనం నం.537 తో అన్నీ ఫిక్చర్లు మరియు దానిపై ఫిట్టింగులు. హద్దులు : తూర్పు : ఉప్పుటూరి శంకర్ సైట్ 33-0 అ.లు., దక్షిణం: ఎండూరి అనదకృష్ణ గోడ 25-0 అ.లు., పడమర : బజారు 33-0 అ.లు., ఉత్తరం : బజారు 26-0 అ.లు.	12.11.2025

తేది : 14.11.2025
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. శాఖ చిరునామా : 2వ అంతస్తు, ప్లాట్ నం.81 మరియు 82, సర్వే నం.228 మరియు 229/1, మదీన గూడ, చందానగర్, లింగంపల్లి, ఆర్ ఆర్ జిల్లా, (తెలంగాణ)- 500049.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన **మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇకపై చట్టంగా పిలువబడుతుంది క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని డిమాండ్ నోటీసు జారీచేసి కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలును దానిపై వడ్డీతో పాటు తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా దిగువసంతకందారు ఇక్కడ రూపొందించబడిన రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమంచిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఇ)లో పేర్కొన్న సదరు తేదీలపై తాకట్టుపెట్టబడిన ఆస్తులను **లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోవడమైనది.** ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **మెసర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది. రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర. సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు లోన్ అకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	ఆస్తి వివరాలు	స్వాధీనం తేది
1.	Loan A/c No.HE01RNN00000029359 1. రాజగోపాల్ వెంకట తుర్లపాటి (దరఖాస్తుదారు) ... లక్ష్మి (సహ దరఖాస్తుదారు) 6. శ్రీ రామ హనుమ మోటార్సు (సహ దరఖాస్తుదారు) ఇరువురి నివాసం : బ్లాక్ నం.8, షాప్ నం.02, ఫైవ్ స్టార్ కాంప్లెక్స్, 2వ క్రాస్, 3వ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520007.	07.08.2025	72,48,628/-	... 25.212.15 చ.మీ.లు. మరియు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్ మరియు మెట్లకేస్, పడమర : ఓపెన్ టు స్కై. తో కలిపి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు/ అందులో నిర్మించబడిన ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్స్ మరియు దానిపై అనుబంధాలు.	12.11.2025

తేది : 14.11.2025
ప్రదేశం : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
మెసెర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ARKA

ఆర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 2504, 25వ అంతస్తు, వన్ లోధా ప్లేస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013, మహారాష్ట్ర, ఇండియా.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

దిగువ సంతకందారైన నేను, **ఆర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్ ("ఎఎఫ్ఎల్")** యొక్క అధీకృత అధికారిగా, ఇందుమూలంగా దిగువ నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు వారికి **ఆర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్** చేత ఆస్తిపై అడ్వాన్స్/ మంజూరైన రుణంను, చట్టబద్ధ మరియు కాంట్రాక్చువల్ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినారు, అనగా., రుణ మొత్తాలు అనగా., అసలు అదే విధంగా వడ్డీ& దానిపై వర్తించు ఇతర చార్జీలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందారు మరియు దానిననుసరించి, సదరు రుణాలు వర్తించు **ఆర్‌బిఐ మార్గదర్శకాల** తోననుసరించి ఎఎఫ్ఎల్ పుస్తకాలలో **నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)**గా వర్గీకరించబడినవి. దానిననుసరించి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు (సర్ఫసీ యాక్ట్)కు-దాని రూల్స్ క్రింద వారికి **డిమాండ్ నోటీసులును** రిజిస్టర్డు పోస్టు ద్వారా వారి గతంలో తెలిసిన చిరునామాలకు పంపబడినవి కాని వివిధ కారణాలతో వారందరికీ బట్వాకాకుండా వెనుదిరిగినవి. అట్టి సదరు రుణగ్రహీతలుకు ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది ఏమనగా, **ఎఎఫ్ఎల్** పేరున వారిచేత క్రియేట్‌చేసిన సెక్యూరిటీస్ పై **ఎఎఫ్ఎల్** నుండి వారిచేత పొందిన ఆస్తిపై రుణం క్రింది పూర్తి బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** ప్రచురించబడినది. ఏవైతే వివరాలు ఇందు దిగువ సూచించబడినవి:

రుణ ఖాతా నం.	రుణగ్రహీతల వివరాలు	డిమాండ్ నోటీసు వివరాలు & ఎన్‌పిఏ తేది
2002015921	రుణగ్రహీత: మెసర్స్ ఎస్ఎస్ స్పోర్ట్స్ వేర్ ఎంటర్‌ప్రైజెస్, సహ-రుణగ్రహీతలు: 1. శ్రీ రంగు మధు, 2. శ్రీమతి లోకల హారిక.	రూ.1,48,27,439.47 పై.లు (రూపాయలు ఒక కోటి నలభై ఎనిమిది లక్షల ఇరువై ఏడు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది మరియు నలభైఏడు పైసలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది: 10.11.2025 ఎన్‌పిఏ తేది: 03.11.2025.
ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, నూజివీడు టౌన్, నూజివీడు మండలం, నూజివీడు ఆర్.ఎస్.నం.747/2 వద్దగల 238.96చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం.17-116, కొత్త డోర్ నం.17-116/6డి తో ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్, దక్షిణం: ఎపిఎస్‌ఆర్‌టిసి సైటు, పడమర: ఎపిఎస్‌ఆర్‌టిసి సైటు, ఉత్తరం: ముల్పురి సత్యనారాయణ & ఆకుల దుర్వాసన రావు సైటు.		

సర్ఫసీ యాక్ట్ యొక్క నియమాల ప్రకారం డిమాండ్ నోటీసుల తగిన బట్వాడా/ ప్రచురణను చేయబడినది. పై పేర్కొన్న రుణగ్రహీతలును ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా పై పేర్కొన్న మొత్తాలను దానిపై వర్తించు ఇతర చార్జీలతోసహా తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, రుణ అంగీకారం మరియు వర్తించబడు చట్టాల యొక్క నియమాలలో అందుబాటులోని అంశాలు మరియు ఏవేని ఇతర హక్కులతో పక్షపాతంలేకుండా, తదుపరి సమాచారం లేకుండా తదుపరి చర్యలు తీసుకొని పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్/ తాకట్టు ఆస్తులను స్వాధీనంచేసుకొని, రుణ బకాయి మొత్తాలను రికవరీచేయుటకు సర్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాల క్రింద చర్యలు ప్రారంభించబడినవి. ...

ప్రదేశం: విజయవాడ
తేది: 14.11.2025
సం/- అధీకృత అధికారి, ఆర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్

A Kirloskar Group Company
The mark 'Kirloskar' in the status line is owned by Kirloskar Proprietary Limited and Arka Fincap Limited is the permitted user.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

UMFB గుడివాడ బ్రాంచి (01461)

10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

Schedule-6 (Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి తుంగల లావణ్య,** భర్త: తుంగల సత్యనారాయణ, ఫ్లాట్ నెం. ఎఫ్1, బ్లాక్ నెం. సి10, న్యూ ఎన్.టి.ఆర్. నగర్, మల్లాయపాలెం, గుడివాడ, కృష్ణాజిల్లా-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,82,617.79/-** (అక్షరాలా మూడు లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల పదిహేడు రూపాయల డెభై తొమ్మిది పైసలు మాత్రమే) అకౌంట్స్ **శ్రీమతి తుంగల లావణ్య, భర్త: తుంగల సత్యనారాయణ (లోన్ అకౌంట్ నెం. 01466650000163)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 13-06-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,82,617.79/-** (అక్షరాలా మూడు లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల పదిహేడు రూపాయల డెభై తొమ్మిది పైసలు మాత్రమే) + **ది.04.03.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ -1: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిమితులలోని మల్లాయపాలెం, గుడివాడ రూరల్ లో ఉన్న భూమి సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో మొత్తం ఎకరా 77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్- 2: గుడివాడ, మల్లాయపాలెం, ఎన్‌టిఆర్ నగర్ (కొత్త పేరు), వైఎస్ఆర్ జగనన్న నగర్ (పాత పేరు), సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లోని పిఎమ్‌ఎవై(యు), బ్లాక్ నెం. సి10లోని మొత్తం 430 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియాలో తగిన వాటాతో సహా) 704 చదరపు గజాల బ్లాక్ ఏరియా మొత్తం విస్తీర్ణంలో 22 చదరపు గజాల అవిభక్త వాటా గల భూమి, మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. ఎఫ్1. **(సి10 బ్లాక్) బ్లాక్ హద్దులు: ఉత్తరం:** 9 మీటర్ల రోడ్డు, **దక్షిణం:** బ్లాక్-సి1, **తూర్పు:** బ్లాక్ - సి9, **పడమర:** బ్లాక్- సి82, **ఫ్లాట్ నెం. ఎఫ్1 హద్దులు: ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** సి10-ఎఫ్2 ఫ్లాట్, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** కారిడార్.

తేది: 10-11-2025
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IN THE COURT OF THE MVACT CUM XXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 287 OF 2021

Between:
G. Prasad ...Petitioner
A N D
P. Riyaz Khan and Others ...Respondents

To,
Res-No.1:
1. P. Riyaz Khan, S/o. Mastan Khan, Aged: Major, Occ: Business, R/o. 4-237, Near Sambasiva Narsimha, Guruzala, Guntur District, (Owner Cum Driver)

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the injuries sustained by me in a motor vehicle accident which occurred on 15-09-2020 under the limits of **P.S. Guruzala.**

The above case is posted to **04-12-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]

Sd/- **K. ANAND REDDY, D. VENKAT RAMANA,** Advocates,
Counsel for the Petitioners,
Off: Flat No. 212, Jamuna Towers,
Opp:Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179, యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A(పాతది)W/638A(కొత్తది) ...

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ఆస్తి చిరునామా	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం
1	[illegible] MHL00310026769 /విజయవాడ	[illegible]	15-10-2025	20-10-2025 & Rs.964526/-
2	[illegible] MHL00310043121 /విజయవాడ	[illegible]	15-10-2025	20-10-2025 & Rs.368778/-
3	[illegible] MHL00310004293 /విజయవాడ	[illegible]	15-10-2025	20-10-2025 & Rs.663133/-
4	[illegible] NHL00310017370 /విజయవాడ	[illegible]	16-10-2025	21-10-2025 & Rs.929677/-

గమనిక, ఈ నోటీసును ప్రచురించిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు వ్యతిరేకంగా ఇక్కడ చూపిన మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని పిలుస్తూ పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా చట్టం మరియు ఇక్కడ రూపొందించిన నియమాల క్రింద సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు ఆస్తులపై సెక్యూరిటీ ఇంట్రస్ట్ అమలు చేయడం కోసం ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సెక్షన్13(4) ని తీసుకోవలసి ఉంటుంది. సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8)లో వివరించిన విధంగా విక్రయం, పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి. సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ ఎస్-13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోగలరు.

ప్రదేశం: కృష్ణ, తేది: 14-11-2025
సం/- అధీకృత అధికారి , మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూప్ (స్థానిక కార్యాలయం/శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ / లోన్ సెంటర్/ గ్రౌండ్ ఫ్లోర్/16-6-238/2వ వీధి/ శ్రీనివాస అగ్రహారం/ నెల్లూరు - 524001

8 (1) నిబంధన ప్రకారం స్వాధీన నోటీసు (స్థిర ఆస్తి కోసం)

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క అధీకృత అధికారి, రిజిస్టర్డ్ కార్యాలయం "త్రిశూల్", సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా దగ్గర, గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్- 380006, ఇతర ప్రదేశాలలో **రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (స్థానిక కార్యాలయం/శాఖ)లో బ్రాంచ్ ఆఫీస్ కలిగి ఉన్నారు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ఎ లోన్ సెంటర్‌ఎ గ్రౌండ్ ఫ్లోర్/ 16-6-238/2వ వీధి/ శ్రీనివాస అగ్రహారం/ నెల్లూరు - 524001,** సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు:

క్ర. సం.	దరఖాస్తుదారు / సహ దరఖాస్తుదారు పేర్లు	చెల్లింపులు రూ.	ఈక్విటబుల్ తనఖా మరియు స్వాధీనం తేదీ అందించే ఆస్తులు
4.	1. శ్రీ. బసంత్ కుమార్ తుమ్మల, తండ్రి. తుమ్మల శ్యామ్ ప్రసాద్ డోర్.నం.: 12-155, ఫ్లాట్ నం:ఎఫ్‌టి1, సాయి సౌధ అపార్ట్‌మెంట్ మహిళా మండలి రోడ్, పెనమలూరు, కృష్ణా - 521139. **2. శ్రీమతి.తెమ్మల ప్రవల్లిక, భర్త. బసంత్ కుమార్ తుమ్మల** డి.నెం: 12-155, ఫ్లాట్ నెం: ఎఫ్‌టి1, సాయి సౌధ అపార్ట్‌మెంట్ మహిళా మండలి రోడ్, పెనమలూరు, కృష్ణా 521139. 3. శ్రీమతి మద్దినేని విజయ లక్ష్మి, భర్త. తుమ్మల శ్యామ్ ప్రసాద్, డోర్.నం.: 309 వైట్ హౌస్ అపార్ట్‌మెంట్లు కందుల రోడ్, కృష్ణ నగర్ పట్టాభిపురం, గుంటూరు - 522006 **డిమాండ్ నోటీసు తేదీ:-** 19-07-2025 **రుణ ఖాతా నం.:** 920030021769234 & 920030021769272	రూ. 23,46,880/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు నలభై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే)	**అంశం-ఎ:** కృష్ణా జిల్లా, కంకిపాడు ఉప జిల్లా, పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామం, సర్వే నెం: 242/1, సమీపంలోని డి.నెం: 12-155 వద్ద ఉన్న నివాస ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, 871 చదరపు గజాలు లేదా 728.32 చదరపు మీటర్ల విస్తీర్ణములో 58 చదరపు గజాలు లేదా 48.49 చదరపు మీటర్ల విస్తీర్ణములో **ఉన్నవి సరిహద్దులు: తూర్పు:** ఆస్తి పి. కృష్ణయ్య మొదలైన వారికి చెందినది, **పశ్చిమం:** ఆస్తి సిహెచ్.రామమోహన రావుకి చెందినది. **ఉత్తరం:** బందరు కాల్వ కట్ట (జెడ్ డి పి రోడ్) **దక్షిణం:** ఆస్తి పి. శేషయ్యకు చెందినది **ఐటెమ్-బి: (4వ అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-1)** నివాస ఫ్లాట్ ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ కృష్ణ జిల్లా, కంకిపాడు ఉప జిల్లా, పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామం, సైట్ నెం: 242/1, ఫ్లాట్ నెం: ఎఫ్ఎఫ్-1, "సాయి సౌధ" యొక్క నాల్గవ అంతస్తులో 58 చదరపు గజాల విస్తీర్ణంలో 1274.64 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతం& కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) మరియు అన్ని సౌకర్యాలతో పాటు, ఈజ్‌మెంట్స్ అప్రెంటింటెంట్ల హక్కులతో సహా దాని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా, శ్రీ తుమ్మల బసంత కుమార్ పేరు మీద ఉంది, డాక్యుమెంట్ నెం: 1713/2014, తేదీ: 12.03.2014 చూడండి. కంకిపాడు స్రో వద్ద. మరియు 4వ అంతస్తులోని ఫ్లాట్ నం.-1 సరిహద్దులతో సరిహద్దులుగా ఉంది తూర్పు: ఆకాశానికి తెరవండి పశ్చిమం: ఆకాశానికి తెరవండి ఉత్తరం: ఆకాశానికి తెరవండి దక్షిణం: మెట్ల & ఆకాశానికి తెరవండి. స్వాధీనం తేదీ:- 10/11/2025

తేది: 14.11.2025
స్థలం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (స్థానిక కార్యాలయం/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్. నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002

నియమం 8 (1) కింద స్వాధీన నోటీసు (స్థిర ఆస్తి కోసం)

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క అధీకృత అధికారి, రిజిస్టర్డ్ కార్యాలయం "త్రిశూల్", సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా దగ్గర, గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్- 380006, ఇతర ప్రదేశాలలో రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (స్థానిక కార్యాలయం/శాఖ)లో బ్రాంచ్ ఆఫీస్ కలిగి ఉన్నారు. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నెం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ - 520002, సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ వడ్డీ చట్టం 2002 కింద మరియు సెక్యూరిటీ వడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు.

క్ర సం	దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారు పేరు/ హామీదారులు మరియు చిరునామా	బాధ్యత రూ	ఈక్విటబుల్ తనఖా మరియు స్వాధీనం తేది అందించే ఆస్తులు
1.	**1. శ్రీ నిడుమోలు వెంకట సత్య లక్ష్మీ కిరణ్, సన్/ఆఫ్ నిడుమోలు సత్యనారాయణ మూర్తి,** ప్లాట్ నెం.1, రోడ్ నెం.9, సెకటర్-1, లోటస్ ల్యాండ్‌మార్క్, కేదారేశ్వరపేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520000 (శ్రీ నిడుమోలు వెంకట సత్య లక్ష్మీ కిరణ్ (ప్రొప్రయిటర్), సి/ఓ నిడుమోలు సత్యనారాయణ మూర్తి) ... **2. శ్రీమతి నిడుమోలు హిమ్మ/ సి నిడుమోలు సత్యనారాయణ మూర్తి,** ... **3. శ్రీ నిడుమోలు సత్యనారాయణ మూర్తి, సన్/ఆఫ్** ... **డిమాండ్ నోటీసు తేది:** 19-07-2025 ... **రుణ ఖాతా నం.** 923030053966598, 924030006601137 మరియు 924030007276563.	రూ 3,57,45,923.44/-(మూడు కోట్ల, ఏభై ఏడు లక్షల, నలభై ఐదువేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు నలభై నాలుగు పైసలు మాత్రమే)	**ఆస్తి -1:** మొత్తం 177.77 చదరపు గజాలు లేదా 148.63 చదరపు మీటర్ల స్థలం, దానిలో నిర్మించిన భవనంతో సహా వరుసగా ప్లాట్ నెం.1, రోడ్ నెం.9, సెక్టార్ 1లోని ఎల్.పి.నెం. 11/2004, సవరించిన ఎల్.పి.నెం..4/2006, పాత సర్వే నెం.102, 102/2, 104-1సి, ఎన్‌టిఎస్ నెం.8 నుండి 10, 6/1, 6/2, సర్వే నెం. 106/3, 105, 113/2, 111/1, 112, 113/1, 114/1, 109, ఎన్‌టిఎస్ నెం.15, ఎన్‌టిఎస్ నెం.17సి, రెవ్ వార్డ్ నెం.8, బ్లాక్ నెం.3, రెవ్ వార్డ్ నెం.8, యుడిఎ జారీ చేసిన సంబంధిత ప్రస్తుత సర్వే నెం. అంటే బ్లాక్ నెం.15లో ఎన్‌టిఎస్ నెం.1302, వార్డు నెం.8లోని బ్లాక్ నెం.32లో ఎన్‌టిఎస్ నెం. 1812, ఎన్‌టిఎస్ నెం. 1 నుండి 6, బ్లాక్ నెం.9లో 7పి ఎన్‌టిఎస్ నెం.60, 61, 62, 64 ఇన్ బ్లాక్ నెం. 10, ఎన్‌టిఎస్ నెం. 1152, 1159 బ్లాక్ నెం. 1 ...

ప్రదేశం : విజయవాడ, ఆంధ్రప్రదేశ్
తేది : 14-11-2025
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సిలికాన్ వ్యాలీలో చైనా ఎఐ జోరు

వాషింగ్టన్ : అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో చైనా కృత్రిమ మేధా (ఎఐ) ఉత్పత్తులు దూసుకుపోతు న్నాయి. అమెరికన్ కంపెనీల ఆపరేషన్లలో అవి అనివార్యంగా భాగమయ్యాయి. చైనీస్ డెవలపర్లు అలీబాబా, జడ్.ఎఐ, మూన్‌షాట్, మినీమాక్స్ సంస్థలు అమెరికన్ కంపెనీల కంటే చాలా తక్కువ ధరలకు 'ఓపెన్' భాషా మోడల్స్‌ను అందిస్తున్నాయి. దీంతో యుఎస్ కంపెనీల కంటే చైనా ఎఐ కంపెనీలు దూసుకుపోతున్నట్లు రిపోర్టులు వస్తోన్నాయి చైనా టెక్ రంగాన్ని అడ్డుకోవాలన్న యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. చైనీస్ డెవలపర్ల చౌక ఉత్పత్తులు సిలికాన్ వ్యాలీ టెక్ దిగ్గజాలకు చెమటలు పట్టిస్తున్నాయి. షార్ట్ టర్మ్ రెంటల్ ప్లాట్‌ఫాం ఓపెన్‌ఎఐ చాట్‌జిపిటికి బదులుగా అలీబాబాకు చెందిన క్యూవెన్‌ను ఎంచుకున్నామని ఎయిర్‌బిఎన్‌బి సిఇఒ బ్రియాన్ చెస్కీ ఇటీవల పేర్కొన్నారు. క్యూవెన్ వేగవంతమైందని, చౌకైందని ఆయన చైనీస్ మోడల్‌ను ప్రశంచారు. తమ కంపెనీ చాలా పనులను మూన్‌షాట్‌కు చెందిన కిమి కె2కు మార్చుకున్నామని సోషల్ క్యాపిటల్ సిఇఒ చమత్ పాలిహపితియా పేర్కొన్నారు. ఓపెన్‌ఎఐ, ఆంత్రోపిక్ మోడల్స్‌తో పోలిస్తే చైనాకు చెందిన కిమి కె2 చాలా ఉత్తమ ప్రదర్శన కనబర్చుతుందన్నారు. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమేనని యుఎస్‌లో ఓపెన్ మోడల్స్‌ను ప్రోత్సహించే అటామ్ ప్రాజెక్ట్ స్థాపకుడు, మెషిన్ లెర్నింగ్ రీసెర్చర్ నాథన్ లాంబర్ట్ పేర్కొన్నారు. చైనీస్ ఓపెన్ మోడల్స్ అమెరికాలోని స్టార్టప్‌లలో డి ఫాక్టో ప్రమాణంగా మారాయన్నారు. చాలా యూఎస్ కంపెనీలు చైనీస్ టెక్నాలజీ ఉపయోగాన్ని బహిరంగంగా వెల్లడించడానికి ఇష్టపడటం లేదని తెలిపారు. వివిధ ఎఐ మోడల్స్ ఉపయోగాన్ని ఖచ్చితంగా కొలవడం సాధ్యం కాకపోయినా.. ఇండస్ట్రీ డేటా చైనీస్ సాంకేతికతల పెరుగుతున్న ఆదరణను సూచిస్తోందన్నారు.

ఉత్తుత్తి ప్రకటనలేనా?

- తేమ శాతం పెంపు, రంగు మారిన ధాన్యం కొనుగోలుపై మంత్రి అచ్చెన్న హామీ
- పలు జిల్లాల్లో ప్రారంభమైన కొనుగోలు
- నేటికీ విడుదల కాని మార్గదర్శకాలు

బూర్జ మండలం కొల్లివలసలో ధాన్యం ఆరబోస్తున్న రైతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు వేలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవడంతో పలు జిల్లాలో నాలుగైదు రోజులపాటు నీటిలోనే వరి చేలు ఉండిపోయాయి. తుపాను ముగిసిన తర్వాత ప్రస్తుతం రైతులు వరి కోతలకు సిద్ధమవుతున్నారు. కోసిన ధాన్యం పచ్చిగా ఉండడంతో, ఎండలో ఆరబెడుతూ నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి ధాన్యం తడిగా ఉండడంతో రంగు మారే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు ధాన్యం తడిచిపోవడంతో తేమ శాతం పెరిగిపోవడంతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా? లేదా? అనే ఆందోళనతో రైతులు ఉన్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఈ నెల ఐదో తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రైతులు ఇబ్బంది పడకుండా తేమ శాతం పెంచడంతో పాటు రంగు మారిన ధాన్యం కొనుగోలు చేస్తామంటూ ప్రకటించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను వెలువరిస్తామంటూ చెప్పారు. దీంతో, వాటి కోసం అధికారులు, రైతులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఉభయగోదావరి జిల్లాల్లో ధాన్యం కొనుగోలు మొదలైంది. తేమ శాతం 17 ఉండాలని ప్రభుత్వం గత నెల 22న వెలువరించిన జిఒ నంబరు 23లో పేర్కొంది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటన నేపథ్యంలో తేమ శాతం విషయంలో ఏం చేయాలో అధికారులకు తోచడం లేదు. తేమ శాతం 17 శాతానికి మించితే తిరస్కరించాలా? స్వీకరించాలా? అనే స్పష్టత లేకపోవడంతో గందరగోళం నెలకొంది.

పరిహారమూ రాక... మినహాయింపూ లేక ఇబ్బందులు

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా 3.95 లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. 33 శాతం నష్టం దాటిన పంటకే జాబితాలో చోటు కల్పించారు. కనీసం ఒక్క శాతం తక్కువైనా లెక్కించలేదు. దీంతో, అటువంటి రైతులంతా అటు పంట నష్టపరిహారానికి నోచుకోక, ఇటు ప్రభుత్వం నుంచి తేమ శాతం, రంగు మారిన ధాన్యం విషయంలో మినహాయింపులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారు.

పొలాల్లోనే పంట వదిలేస్తున్న రైతులు

మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో పల్లపు ప్రాంతాల్లో నేటికీ నీటిలోనే వరి చేలు ఉన్నాయి. మరోవైపు ఈదురుగాలుల తీవ్రతకు పంట వాలిపోవడంతో కోసేందుకు సాధ్యపడడం లేదు. 33 శాతం నిబంధనతో పరిహారం జాబితాలోనూ చోటు దక్కలేదు. పంట కోతకు భారీగా ఖర్చులు అదుగుతుండడంతో కోతలకు రైతులు వెనకడుగు వేస్తున్నారు. పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారు. తేమ శాతం సడలింపు విషయంలో వెంటనే ఉత్తర్వులు ఇచ్చి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కేరళలో 72 శాతం ఉపాధి రేటు

తిరువనంతపురం : ఉపాధి కల్పనలో కేరళ నాల్గవ స్థానంలో నిలిచిందని ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2026 వెల్లడించింది. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తర్వాత కేరళ నిలిచింది. కేరళ 72.16 శాతం ఉపాధి నమోదు చేసింది. అలాగే వివిధ రంగాల్లో మహిళా నిపుణుల సంఖ్య కూడా కేరళలో ఎక్కువే. దేశవ్యాప్తంగా ఉన్న పది రాష్ట్రాల్లో మహిళా నిపుణులు అత్యధికంగా ఉన్న రాష్ట్రం కేరళ నిలిచిందని ఈ నివేదిక పేర్కొంది. అలాగే లింగ సమ్మిళితతో కూడిన కార్మిక వ్యవస్థ ఆ రాష్ట్రంలో ఉందని ఇండియా స్కిల్స్ నివేదిక నొక్కి చెప్పింది. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ వంటి వివిధ సంస్థలతో కలిసి గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ టాలెంట్ సొల్యూషన్స్ (ఇటిఎస్) ఆర్గనైజేషన్ ఈ నివేదికను ప్రచురించింది.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా ఉపాధి రేటు పెరిగింది. గత సంవత్సరం 54.81 శాతం గా ఉన్న ఉపాధి రేటు ఈ ఏడాది 56.35 శాతానికి పెరిగింది. ఈ నివేదికను సంకలనం చేయడానికి నిర్వహించిన గ్లోబల్ ఎంప్లాయబిలిటీ టెస్ట్ (జిఇటి)లో భారతదేశంలోని సగం కంటే ఎక్కువ మంది గ్రాడ్యుయేట్లు 60 శాతం కంటే ఎక్కువ స్కోర్ సాధించారు. ఇందులో రాష్ట్ర, నగరస్థాయి ర్యాంకింగ్‌లలో కేరళ ప్రముఖంగా ఉంది. ఇది ఉద్యోగ సంసిద్ధత, ఆయా రంగాల్లో నిర్దిష్ట నైపుణ్యాల్లో స్థిరమైన పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. ఇక అత్యుత్తమ పనితీరు కనబరిచిన నగరాల్లో కొచ్చి 76.56 శాతం సగటు ఉద్యోగ సామర్థ్యం స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచింది. ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రధాన మెట్రో నగరాల కంటే కొచ్చి ముందు నిలిచింది. కొచ్చి, లక్నో వంటి నగరాలు బలమైన ప్రతిభా కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, ఇవి పట్టణ- గ్రామీణ నైపుణ్య అంతరాన్ని తగ్గిసాయని ఈ నివేదిక గుర్తించింది.జాతీయ స్థాయిలో పురుషుల ఉద్యోగ సామర్థ్యం (51.5) కంటే మహిళల ఉద్యోగ సామర్థ్యం 54 శాతానికి పెరిగింది. ప్రత్యేకంగా కేరళ, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగం (బిఎఫ్ఎస్ఐ), ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి రంగాల్లో బలమైన మహిళా భాగస్వామ్యం ఉండడం వల్లే ఇది సాధ్యమైందని ఈ నివేదిక హైలెట్ చేసింది. ముఖ్యంగా కేరళ స్టార్టప్‌లలో చేరడానికి, వెంచర్‌లను నిర్వహించడానికి నైపుణ్యం కలిగిన వ్యక్తులతో శిక్షణ ఇస్తారు. కేరళ నైపుణ్యాభివృద్ధిని.. కంపెనీ క్రియేటివిటీతో అనుసంధానించడంతో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. కేరళలో విద్యాభ్యాసాన్ని మార్కెట్ సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో అనుసంధానించడం ద్వారా కేరళ ఉపాధి రేటు గణనీయంగా ఉందని ఇండియా స్కిల్స్ రేటు స్పష్టం చేసింది.

కాలిఫోర్నియాలో ప్రవాస డ్రైవర్లకు కష్టాలు

- 17 వేల లైసెన్స్‌లు రద్దు

కాలిఫోర్నియా: విదేశీయులకు వీసాలు జారీ చేసే ప్రక్రియను కఠినతరం చేస్తోన్న అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రవాస డ్రైవర్లకు ఇచ్చిన 17వేల లైసెన్స్‌లను రద్దు చేయాలని కాలిఫోర్నియా ప్రభుత్వం యోచిస్తోంది. సెమీ ట్రక్, బస్‌ను నడిపేందుకు అక్రమంగా లైసెన్స్‌లు పొందారని, కాలిఫోర్నియా అక్రమ వలసలకు అడ్డాగా మారుతోందని ట్రంప్ యంత్రాంగం ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ వార్తలు రావడం గమనార్హం. అయితే కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ మాత్రం అది కారణం కాదని చెప్పారు. ఈ లైసెన్స్‌ల కాల వ్యవధి ముగిసిందని అధికారులు గుర్తించారని కాలిఫోర్నియా రాష్ట్ర రవాణా ఏజెన్సీ వెల్లడించింది. దీంతో ఆ ప్రభుత్వం కమర్షియల్ లైసెన్స్‌ల సమీక్ష మొదలుపెట్టింది.

ఫ్లోరిడాలో ఒక డ్రైవర్ నిర్లక్ష్యంగా యూటర్న్ తీసుకోవడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో జాతీయస్థాయిలో డ్రైవర్ల లైసెన్స్‌లపై ఆడిట్ నిర్వహిస్తున్నారు. టెక్సాస్, అలబామాలో కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఇదేతరహా ప్రమాదాలు జరిగాయి. ఇవన్నీ లైసెన్స్‌ల విషయంలో పలు ప్రశ్నలు లేవనెత్తాయి. "గత నెల కాలిఫోర్నియాలో ఒక ప్రవాస డ్రైవర్ మద్యం మత్తులో ప్రమాదానికి కారమణమయ్యాడు. అదీ తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే లైసెన్సుల రద్దుకు గవిన్ ప్రభుత్వం యోచిస్తోంది. గతంలో తన లైసెన్స్‌ల జారీ విషయంలో తన ప్రమాణాలను సమర్థించుకున్న కాలిఫోర్నియా.. ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకోవడం తమ తప్పులను అంగీకరించడమే అవుతుందని అమెరికా రవాణా శాఖ మంత్రి విమర్శించారు. అక్రమ లైసెన్సులే కాదు. అమెరికన్ ట్రక్కర్ల జీవనోపాధికి గండి పడుతోంది" అని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. డ్రైవర్లకు ఇంగ్లీష్ చదవడం, రాయడం వచ్చి ఉండటాన్ని తప్పనిసరి చేసింది. రోడ్లపై సూచికలు చదవకపోవడం, ఇంగ్లీష్‌లో మాట్లాడకపోవడం వల్లే అనేక ప్రమాదాలకు డ్రైవర్లు కారణమవుతున్నారని ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.

నా మనస్సాక్షి చెప్పినట్టు నిర్ణయం తీసుకుంటా : అజిత్ పవార్

ముంబై : మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ భూ కుంభకోణానికి పాల్పడ్డారని వార్తలొస్తున్నాయి. పార్థ్‌కు చెందిన ప్రైవేటు సంస్థ అమేడియా ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి పూణేలోని ముంధ్వా ప్రాంతంలో రూ.1800 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రూ.300 కోట్లకు దక్కించుకున్నది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో.. ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఈ భూమి కొనుగోలు ఒప్పందాన్ని ఫడ్నవీస్ ప్రభుత్వం రద్దు చేసింది. రెవెన్యూ శాఖలోని సీనియర్ ఐఎఎస్ అధికారి నేతృత్వంలో దర్యాప్తునకు ఆదేశించింది. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ భాగస్వామ్య పార్టీ అయిన ఎన్‌సిపి చీఫ్, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిలో ఉన్న అజిత పవార్‌ని తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. కాగా, తాజాగా పార్థ్ పవార్ భూ కుంభకోణ వివాదంపై సామాజిక కార్యకర్త అంజలి దమానియా స్పందించారు. భూ కుంభకోణం ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ తన పదవికి రాజీనామా చేస్తారా అని మీడియా ప్రశ్నించగా.. తన మనస్సాక్షి చెప్పినట్టే నిర్ణయం తీసుకుంటానని పవార్ అన్నారు. అలాగే తన కుమారుడిని ఆయన సమర్థించారు. ఆ కంపెనీ కొనుగోలు చేసిన భూమి ప్రభుత్వానికి చెందినది అన్నది పార్థ్‌కు తెలియదని అన్నారు.

తిరుపతిలో హై అలర్ట్

- రాష్ట్రపతి పర్యటనతో అడుగడుగునా తనిఖీలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఢిల్లీ బాబు పేలుళ్ల ఘటనతో దేశవ్యాప్తంగా ప్రముఖ యాత్రా స్థలాలు, ఆధ్యాత్మిక కేంద్రాలనూ ఇంటిలిజెన్స్ బ్యూరో అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో తిరుపతిలో హై అలర్ట్ ప్రకటించి గత రెండు రోజులుగా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈనెల 20, 21 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పర్యటన ఉన్నందున మరింత అప్రమత్తమయ్యారు. తిరుపతిలో నలుమూలల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తాత్కాలిక పోలీసుఅవుట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. రేణిగుంట ఎయిర్‌పోర్టు, శ్రీహరికోట, తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి లాంటి ప్రాంతాల్లో సాయుధ బలగాలను మోహరింపజేశారు. జిల్లా ఎస్‌పి ఎల్.సుబ్బరాయుడు జిల్లావ్యాప్తంగా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. తిరుమలలో ఆక్టోపస్ బలగాలను యాక్టివ్ చేశారు. చిగురువాడ శివాలయం వద్దఏర్పాటు చేసిన అవుట్‌పోస్టులో బుధవారం రాత్రి అనుమానితులను ఎంఆర్‌పల్లి స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించి పంపిస్తున్నారు. పలు ప్రాంతాల్లో సిఐతో పాటు ఒక ఎస్ఐ, పది మంది కానిస్టేబుళ్ల రాత్రివేళ గస్తీ ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. 20తేదీన ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ రానున్నారు. తిరుచానూరు, కపిలతీర్థంలలో దర్శనం చేసుకుని తిరుమల పద్మావతి అతిథిగృహంలో బస చేయనున్నారు.

ఆటగాళ్ల మార్పులు చక.. చక...

- కోల్‌కతా నైట్‌రైడర్స్ అసిస్టెంట్ కోచ్‌గా వాట్సన్
- ముంబయి గూటికి శార్దూల్

కోల్‌కతా: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-19 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కెకెఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కెకెఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59టెస్టులు, 190వన్డేలు, 58టి20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280కంటే ఎక్కువ వికెట్ల పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలక సభ్యుడు. 2008 నుంచి 2020 వరకు ఐపిఎల్‌లో పలు జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఐపిఎల్‌లో 145మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగాడు. కెకెఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కెకెఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. ఐపిఎల్ 2025లో కెకెఆర్ 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది.

ముంబయి గూటికి శార్దూల్

రీటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ బిగ్ ప్లేయర్ అయిన శార్దూల్ ఠాకూర్‌ను కొనేసింది ముంబై. పరస్పర బదలాయింపు విధానంలో లేదా ట్రేడ్ డీల్ ద్వారా లక్నో సూపర్ జెయింట్స్ నుంచి శార్దూల్‌ను తీసుకునేందుకు ఇరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు జరిగాయి. చివరకు రూ.2 కోట్లకు లార్డ్ హీరోను తమ గూటికి చేర్చుకుంది ముంబై. దాంతో.. ట్రేడ్ పద్ధతిన పేస్ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్‌ను ముంబై వదులుకోనుందనే వార్తలకు చెక్ పడింది. శార్దూల్‌ను కొన్న విషయాన్ని ముంబై ఎక్స్ వేదికగా వెల్లడించింది. కలల సిటీ అయిన ముంబై, మా ఇల్లుకు స్వాగతం అని పోస్ట్ పెట్టింది ముంబై. ఐపిఎల్‌లో మరో ప్లేయర్‌కులేని రికార్డు శార్దూల్ ఠాకూర్‌కు ఉంది. ఈ పేస్ ఆల్‌రౌండర్ ఇప్పటివరకూ మూడుసార్లు వేలానికి వెళ్లకుండానే అమ్ముడయ్యాడు. 2017లో కింగ్స్ లెవన్ పంజాబ్ నుంచి అతడిని రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ తీసుకుంది. 2023లో ఢిల్లీ క్యాపిటల్స్ వద్దనుకోవడంతో శార్దూల్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ సొంతం చేసుకుంది. గత సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ మొహ్సిన్ ఖాన్ గాయపడడంతో శార్దూల్ మొహ్సిన్ స్థానంలో ఈ పేసర్‌ను లక్నో రూ.2కోట్ల కనీస ధరకు తీసుకుంది. అయితే.. మెంటార్ జహీర్ ఖాన్ సూచలనతో ఆరంభంలో అదరగొట్టిన శార్దూల్ ఆ తర్వాత నిరాశపరిచాడు. 10 మ్యాచుల్లో 11.02 ఎకానమీతో13 వికెట్లు మాత్రమే తీసాడు.

డిసెంబర్ 16న ఐపిఎల్ మినీ వేలం

ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్ 2026 మినీ వేలం డిసెంబర్‌లో జరగనుంది. అబుదాబి వేదికగా డిసెంబర్ 16న ఐపిఎల్ వేలం జరగనున్నట్లు బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. విదేశాల్లో ఐపిఎల్ వేలం జరగడం ఇది మూడోసారి మాత్రమే. మినీ వేలం కాబట్టి కేవలం ఒకరోజులోనే ముగియనుంది. నవంబర్ 15లోపు 10 ఫ్రాంచైజీలు విడుదల చేసే ఆటగాళ్ల జాబితాను ప్రకటించాల్సి ఉంది.

ప్రమాదంలో బ్రిటన్..!

- ఆర్థిక వ్యవస్థ మందగింపు
- జిడిపి 0.1 శాతానికి పతనం
- జెఎల్‌ఆర్‌పై సైబర్‌దాడి ఎఫెక్ట్

లండన్ : ప్రముఖ పెట్టుబడిదారి దేశం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడుతోంది. ప్రస్తుత ఏడాది 2025 సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఆ దేశ జిడిపి ఏకంగా 0.1 శాతానికి క్షీణించింది. ఇదే విషయాన్ని ఆదేశ ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ (ఒఎన్ఎస్) గురువారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇంతక్రితం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో 0.3 శాతం వృద్ధి చోటు చేసుకుంది. గడిచిన క్యూ3లో 0.2 శాతం పెరుగుదల ఉండొచ్చని ఆర్థిక నిపుణులు వేసిన అంచనాల కంటే మరింత తగ్గడం ఆ దేశ పరిశ్రమ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. కాగా.. మార్చితో ముగిసిన త్రైమాసికంలో 0.7 శాతం వృద్ధి చోటు చేసుకుంది. సెప్టెంబర్‌లో టాటా గ్రూపునకు చెందిన జాగ్వర్ ల్యాండ్ రోవర్ (జెఎల్‌ఆర్) ప్లాంట్‌పై జరిగిన సైబర్ దాడి జిడిపి పతనానికి ప్రధాన కారణమని బ్రిటన్ నిపుణులు భావిస్తున్నారు. సైబర్ అటాక్ వల్ల ఐదు వారాల పాటు ఆ కంపెనీలో ఉత్పత్తి నిలిచిపోవడంతో కార్ల తయారీ 28.6 శాతం క్షీణించింది. ఈ సంఘటనతోనే ఒక్క నెలలోనే జిడిపి 0.17 శాతం తగ్గిందని అంచనా. మరోవైపు అధిక ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల పెరుగుదల ప్రభావం, అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితులు ఈ మందగమనానికి కారణాలుగా ఉన్నాయి. జిడిపి పతనం కోవిడ్ నాటి కనిష్ట స్థాయి కావడం గమనార్హం. జులైలో జిడిపి 0.1 శాతంగా, ఆగస్టులో 0 శాతం, సెప్టెంబర్‌లో 0.1 శాతంగా నమోదయ్యింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో సేవల రంగం 0.2 శాతం, నిర్మాణ రంగం 0.1 శాతం చొప్పున పెరగ్గా.. ఉత్పత్తి రంగం 0.5 శాతం పడిపోయింది. "ప్రజల కోసం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇంకా చాలా చేయాల్సి ఉంది" అని బ్రిటన్ ఆర్థిక శాఖ మంత్రి రాచెల్ రీవ్స్ పేర్కొన్నారు. నవంబర్ 26న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను పెంపు సంకేతాలు వస్తోన్న నేపథ్యంలో ఈ గణాంకాలు ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై మరింత ఒత్తిడి పెంచుతున్నాయి. జిడిపి పడిపోతున్న నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వడ్డీ రేట్లను 3.75 శాతానికి తగ్గించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

టాటా మోటార్స్‌కు రూ.867 కోట్ల నష్టాలు

న్యూఢిల్లీ : టాటా మోటార్స్ భారీ నష్టాలను చవి చూసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.867 కోట్ల నికర నష్టాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.498 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇటీవల టాటా కాపిటల్ లిస్టింగ్‌కు వచ్చిన సమయంలో అందులో పెట్టుబడులు పెట్టగా.. ఆ సంస్థ షేర్లు ఒత్తిడి పెరగడంతో మార్కెట్‌లో టాటా మోటార్స్‌కు నష్టాలు వచ్చాయని వెల్లడించింది. గడిచిన క్యూ2లో కంపెనీ రెవెన్యూ రూ.18,585 కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే క్యూ2లో రూ.17,535 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఏడాదికేడాదితో పోల్చితే కంపెనీ విక్రయాల్లో 12 శాతం పెరుగుదల నమోదు చేసిందని టాటా మోటార్స్ ఎండి, సిఇఒ గిరీస్ వాఘ్ పేర్కొన్నారు. పండగ సీజన్‌లో జిఎస్‌టి శ్లాబుల తగ్గింపునతో అన్ని సెగ్మెంట్లలో డిమాండ్ పెరిగిందన్నారు.

ఎస్‌సిహెచ్‌ఐఎల్ లాభాల్లో వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో సొనాఫీ కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఇండియా (ఎస్‌సిహెచ్‌ఐఎల్) నికర లాభాలు 40 శాతం పెరిగి రూ.62.9 కోట్లుగా నమోదయ్యాయి. కంపెనీ రెవెన్యూ 46 శాతం వృద్ధితో 233.9 కోట్లుగా చోటు చేసుకుంది. ఎగుమతుల్లో 10 రెట్ల పెరుగుదల నమోదయ్యిందని తెలిపింది.

జెపి ఇన్‌ఫ్రాటెక్ ఎండి మనోజ్‌గౌర్ అరెస్ట్

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో జెపి ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) మనోజ్ గౌర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. నివాస కొనుగోలుదారుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని అక్రమంగా మళ్లించిన కేసులో గౌర్‌ను కస్టడిలోకి తీసుకుంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద ఈ కేసు నమోదయ్యింది. ఈ ఏడాది మేలో జెపి ఇన్‌ఫ్రాటెక్, జెపి అసోసియేట్స్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల్లో ఇడి సోదాలు నిర్వహించగా.. దాడుల్లో రూ.1.7 కోట్ల నగదు, ఆర్థిక లావాదేవీల పత్రాలు, డిజిటల్ డేటా, ప్రమోటర్లు, వారి కుటుంబసభ్యులు, గ్రూప్ కంపెనీల పేర్లపై నమోదైన ఆస్తి పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

టి20 సిరీస్ విజేత న్యూజిలాండ్

- చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై గెలుపు

అక్లాండ్: వెస్టిండీస్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ 3-1 తేడాతో కైవసం చేసుకుంది. గురువారం జరిగిన చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన న్యూజిలాండ్ విండీస్‌ను 140 పరుగులకే ఆలౌట్ (18.4 ఓవర్లలో) చేసింది. జేకబ్ డఫీ 4 వికెట్లు తీసి విండీస్‌ను దెబ్బకొట్టాడు. మరో పేసర్ జిమ్మీ నీషమ్ రెండు, జేమీసన్, బ్రేస్‌వెల్, సోధి, సాంట్నర్ తలో వికెట్ తీశారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆఖర్లో రొమారియో షెఫర్డ్ (36) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. జేసన్ హోల్డర్ (20), రోవ్‌మన్ పావెల్ (11), షాయ్ హోప్ (11) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఆ లక్ష్యాన్ని న్యూజిలాండ్ 15.4 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (45), డెవాన్ కాన్వే (47 నాటౌట్)కి తోడు చాప్‌మన్ (21 నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించాడు. షెఫర్డ్, స్ప్రింగర్‌కు తలో వికెట్ దక్కింది. ఈ సిరీస్‌లో విండీస్ తొలి మ్యాచ్‌లో గెలువగా.. వర్షం కారణంగా నాలుగో టి20 రద్దైంది. నవంబర్ 16నుంచి ఇరుజట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్, డిసెంబర్ 2 నుంచి మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది.

క్వార్టర్స్‌కు లక్ష్యసేన్

- జపాన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ

టోక్యో: జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో యువ షట్లర్ లక్ష్యసేన్ సత్తా చాటాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో సింగపూర్‌కు చెందిన జియా-హెంగ్-జాసన్‌ను వరుససెట్లలో చిత్తుచేశాడు. 7వ సీడ్‌గా బరిలోకి దిగిన లక్ష్యసేన్ 21-13, 21-11తో కేవలం 34 నిమిషాల్లోనే సింగపూర్ షట్లర్‌ను ఓడించాడు. క్వార్టర్‌ఫైనల్లో లక్ష్యసేన్ సింగపూర్‌కే చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ లోహ-కియాన్‌తో తలపడనున్నాడు. భారత్‌కే చెందిన మరో షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ పోరాటం రెండోరౌండ్‌లో ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ గేమ్‌లో ప్రణయ్ 18-21, 15-21తో డెన్మార్క్‌కు చెందిన రాస్మస్ జెంకే చేతిలో పోరాడి ఓడాడు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డిపై కేసు

(మొదటి పేజీ తరువాయి)

అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చలపతిరావు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ కేసులో అటవీచట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్టు (పిఓఆర్) ప్రకారం ఛార్జిషీటు దాఖలు చేశామని పేర్కొన్నారు. 1968 గెజిట్ ప్రకారం మంగళంపేట అటవీ ప్రాంతంలో 75.74 ఎకరాలకు పట్టాలు ఉన్నాయని వివరించారు. అదనంగా 32.63 ఎకరాల అటవీ భూమిని కూడా కలిపేసుకొని కంచె వేశారని తెలిపారు. ఆ అటవీ భూముల్లో ఉద్యాన పంటలు వేసి సాగు చేసి ఆదాయం పొందారని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా బోర్ వెల్ తవ్వారని, అటవీ వనరులు దుర్వినియోగం చేశారని తెలిపారు. ఈ చర్యల కారణంగా దాదాపు రూ.1.26 కోట్ల విలువైన అటవీ సంపదకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అటవీ భూములు ఆక్రమించిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అటవీ భూముల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలని మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారని తెలిపారు. సర్వే మొత్తం పూర్తిచేసి స్థలాల వివరాలను వెబ్‌సైట్‌లో పెడతామని వెల్లడించారు.

రాజకీయ కారణాలతోనే వీడియో విడుదల : మిథున్‌రెడ్డి

రాజకీయ కారణాలతోనే పవన్ కల్యాణ్ వీడియో విడుదల చేశారని మిథున్‌రెడ్డి ఆరోపించారు. ఆరోపణలను ఆయన తిరస్కరించారు. భూములు వారసత్వంగా వచ్చినవని, చట్టబద్ధమైందని చెప్పారు.

రెండు నెలల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పనులు ప్రారంభం

విజయవాడ విద్యుత్ సౌధ హైడల్ డైరెక్టర్ సుజయ్‌కుమార్

ప్రజాశక్తి - సీలేరు (అల్లూరి జిల్లా)

సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని సీలేరు జలవిద్యుత్ కేంద్ర సమీప పార్వతి నగర్ వద్ద నెలకొల్పే 1350 మెగావాట్ల సామర్థ్యంగల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పనులు మరో రెండు నెలల్లో ప్రారంభమవుతాయని విజయవాడ విద్యుత్ సౌధ గుణదల హైడల్ డైరెక్టర్ సుజయ్ కుమార్ తెలిపారు. కాంప్లెక్స్ పరిధిలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా పొల్లూరు జల విద్యుత్ కేంద్రం వద్ద ఏపి జెన్కో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 230 మెగావాట్ల సామర్థ్యంగల 5, 6 యూనిట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. యూనిట్ల ఎరక్షన్, పెన్ స్టాక్ పనులు, సివిల్ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని ఇఇ బాలకృష్ణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి చేరుకొని యూనిట్ల పనితీరును పరిశీలించారు. విద్యుదుత్పత్తికి ఆటంకం లేకుండా, సాంకేతిక లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని ఇఇ రాజేంద్రప్రసాద్‌ను ఆదేశించారు. ఇంజనీర్లను, కార్మికులను సమన్వయం అడిగి తెలుసుకున్నారు. సీలేరు రెగ్యులేటర్ డ్యామ్, మెయిన్ డ్యామ్ పరిశీలించి గేట్లు పనితీరు నీటి నిల్వలు తదితర అంశాలపై సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీరు రాజారావు, ఎస్ఇ సివిల్ చంద్రశేఖర్‌రెడ్డితో చర్చించారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణపు ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు స్టేజ్ వన్ అనుమతులు ఇప్పటికే వచ్చాయని, స్టేజ్ టూ అనుమతులు రావలసి ఉందని, మరో 15 రోజుల్లో అనుమతులు రావచ్చని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ సౌధా ఎస్ఇ సివిల్ రవీందర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, డిఇ కామేశ్వరరావు, భాస్కర్‌రావు, అప్పలనాయుడు, సిహెచ్ సురేష్, అనుదీప్ పాల్గొన్నారు.

గిరిజనులకు ఉద్యోగాలు కల్పించాలి

మోతుగూడెం : అల్లూరి జిల్లా వై.రామవరం మండలం డొంకరాయి పరిసర ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నివసిస్తున్న ఆదివాసీలకు ఏపి జెన్కో ఆధ్వర్యంలో ఉన్న సీలేరు, డొంకరాయి, మోతుగూడెం విద్యుదుత్పత్తి కేంద్రాల్లో ఉద్యోగాలు కల్పించాలని సిఐటియు, గిరిజన సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు విజయవాడ విద్యుత్ సౌధ హైడల్ డైరెక్టర్ సుజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీలకు చట్టప్రకారం ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయడం లేదని, అందువల్ల ఇక్కడి యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఆయన బోర్డు యజమాన్యంతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింత రాంబాబు, డొంకరాయి అధ్యక్షుడు డేవిడ్, గిరిజన సంఘం నాయకులు కె ముక్త, మంగల్ దన్, సురేష్, లైకన్ ఉన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు, గిరిజన సంఘం నేతలు

భోగాపురంలో 'అంగన్‌వాడీ' పైలెట్ ప్రాజెక్టు

- జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యంనాయుడు

ప్రజాశక్తి - భోగాపురం (విజయనగరం జిల్లా)

రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ, శిశుసంక్షేమ శాఖలను సమన్వయపరుస్తూ ఒక పైలెట్ ప్రాజెక్టును త్వరలో ప్రారంభించనుందని డిఇఓ మాణిక్యంనాయుడు, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమలారాణి తెలిపారు. విజయనగరం జిల్లాలో ఈ ప్రాజెక్టును అమలుకు భోగాపురం మండలాన్ని ఎంపిక చేశారని వారు చెప్పారు. గురువారం భోగాపురం ఎంఆర్సి కార్యాలయాన్ని సందర్శించిన డిఇఓ మాణిక్యం నాయుడు ఎంఇఓ రమణమూర్తి, దంతనపల్లి, సిడిపిఒ లావణ్యలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాబోయే పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించిన విధి విధానాలు, వసతి సదుపాయాలపై విస్తృతంగా చర్చించారు. ప్రాథమిక పాఠశాలకు 300 మీటర్ల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆ పాఠశాలల్లోనే నిర్వహించేలా రూపొందిద్దమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇప్పటికే మండలంలో 12 ప్రాథమిక పాఠశాలలను ఈ ప్రాజెక్టు కోసం గుర్తించామన్నారు. ఈ వినూత్న కార్యక్రమం జిల్లాలో విజయవంతమైతే రాష్ట్రమంతటా అమలు చేస్తారని చెప్పారు.

అరకొర వేతనాలతో అవస్థలు

- జిజిహెచ్ సెక్యూరిటీ సిబ్బంది కడగండ్లు
- కాంట్రాక్టు సంస్థ ఇష్టారాజ్యం
- జిఒ ప్రకారం చెల్లించని వైనం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

నిత్యం వేలాది మంది పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు వైద్య సేవలు పొందుతున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్)లో సెక్యూరిటీ సిబ్బంది అరకొర వేతనాలతో అవస్థలు పడుతున్నారు. కొత్త కాంట్రాక్టు సంస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సిబ్బందికి చుక్కలు కనిపిస్తున్నాయి. అరకొర వేతనాలను మాత్రమే ఇస్తూ ప్రభుత్వ జిఒలను అపహాస్యం చేస్తున్నారు. అవి కూడా సకాలంలో చెల్లించని పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రి అవసరాలకు తగ్గ సిబ్బందిని ఏర్పాటు చేయకుండా కుదించి విధులను కేటాయిస్తున్నారు. దీంతో జిజిహెచ్ ఆవరణలో ఇటీవల చోరీలు జోరుగా సాగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వారిపై వెల్లువెత్తుతున్నాయి.

కాకినాడ జిజిహెచ్‌కు వివిధ ప్రాంతాల నుంచి రోజుకి 2500 నుంచి 3000 మంది వరకు రోగులు వస్తుంటారు. మూడు షిఫ్టుల్లో రోజుకి 10 గంటలకు పైనే నిలుచుని ఆరుబయటే ఎండా, వానను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నా తమకు కొత్త కాంట్రాక్టు సంస్థ అన్యాయం చేస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల్లో కోతలు విధిస్తూ తమ కష్టాన్ని మింగేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. దీనిపై అనేకసార్లు అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థకు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.

వేతనాల్లో కోతలు

ఈ ఏడాది జూన్ నుంచి సెక్యూరిటీ నిర్వహణకు పభుత్వం కార్తికేయ అనే కొత్త కాంట్రాక్టు సంస్థను ఏర్పాటు చేసింది. కొందరు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఈ సంస్థ సిబ్బంది వేతనాల్లో కోతలు విధిస్తోంది. ఇఎస్ఐ, పిఎఫ్‌లతో కలిపి సెక్యూరిటీ గార్డులకు రూ.18,600, సూపర్‌వైజర్లకి రూ.21,506, సెక్యూరిటీ ఆఫీసర్‌కు రూ.40 వేల చొప్పున వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని టెండర్ నిబంధనల్లో వైద్య శాఖ స్పష్టంగా పేర్కొంది. కటింగ్స్ పోను నికర వేతనంగా గార్డులకు రూ.13,960, సూపర్‌వైజర్లకు రూ.16,141, సెక్యూరిటీ ఆఫీసర్లకు రూ.30 వేల చొప్పున జమ చేయాలి. అయితే సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ గార్డులకు ప్రస్తుతం రూ.12,099, సూపర్వైజర్లకు రూ.13,900 మాత్రమే వేతనాలు ఇస్తూ కోతలు విధిస్తోంది. దీంతో నెలకు ఒక్కో గార్డు రూ.1860 కోల్పోతున్న పరిస్థితి ఏర్పడింది. జిజిహెచ్‌లో 240 మంది గార్డులు మూడు షిఫ్టుల్లో పని చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతం అరకొర మందిని మాత్రమే విధుల్లో ఉంచుతున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాల్లో కోతలు సరికాదని, జిఒ ప్రకారం జీతాలు చెల్లించాలనే తదితర డిమాండ్లతో కొన్ని రోజులుగా సిబ్బంది ఆందోళనలు చేస్తున్నారు. సిఐటియు, ఎఐయుటిసి కార్మిక సంఘాలు వీరికి అండగా నిలిచి కనీస వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఆసుపత్రిలో కొరవడిన భద్రత

నిత్యం వేలాది మంది పేద, సామాన్య రోగులు, వారి బంధువులు వచ్చి వెళ్లే జిజిహెచ్‌లో భద్రత డొల్లగా ఉంది. కొన్నిచోట్ల సిసి కెమెరాలు ఉన్నా అవి సక్రమంగా పని చేయకపోవడంతో తరచూ బైకులు మాయం అవుతున్నాయి. సెక్యూరిటీస్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించకపోవడం వల్లే ఈ పరిస్థితికి కారణంగా పలువురు వాపోతున్నారు. ఈ ఏడాది ఎప్పటి వరకు సుమారు 100 బైకులు చోరీకి గురైనట్టు తెలుస్తోంది.

సారిక రెవెన్యూ పరిధిలో రైతుల నుంచి తీసుకున్న భూమిలో వేసిన జగనన్న లే అవుట్

భూములు కోల్పోయి... డబ్బులూ రాక

- రైతులకు అందని పరిహారం
- జగనన్న కాలనీకి భూములిచ్చిన వారి పరిస్థితి దయనీయం

ప్రజాశక్తి- విజయనగరం కోట

అవి ఏడాదికి రెండు పంటలు పండే భూములు. వాటి సాగు ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబ జీవనం సాఫీగా సాగిపోయేది. ఐదేళ్ల క్రితం గత ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాటుకు రైతుల నుంచి భూమిని బలవంతంగా కొనుగోలు చేసింది. గత్యంతరంలేని పరిస్థితుల్లో భూములిచ్చిన వారికి నేటికీ డబ్బులు చెల్లించకపోవడంతో ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అటు భూములు లేక.. ఇటు డబ్బులూ రాక జీవనోపాధిపోయిందని కన్నీరు పెడుతున్నారు. రాష్ట్రంలో 2019లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికల హామీలో భాగంగా జగనన్న కాలనీల ఏర్పాటుకు ప్రభుత్వం భూ సేకరణ చేపట్టింది. అందులో భాగంగా జిల్లాలోని విజయనగరం మండలం సారిక రెవెన్యూ పరిధిలో సారిక, గుండాలపేట గ్రామాల రైతుల నుంచి సుమారు 105 ఎకరాలను రెండు పంటలు పండే భూములను లాక్కొంది. 2020లో మొదటి విడతగా 40 ఎకరాలను ఎకరా రూ.52 లక్షలు చొప్పున, రెండో విడతగా 60 ఎకరాలకుపైగా భూములను ఎకరా ఒక్కంటికీ రూ.62.50 లక్షలు చొప్పున రైతులు నుంచి సేకరించారు. సుమారు 75 శాతం రైతులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించింది. సారిక గ్రామంలో 20 ఎకరాలకు సంబంధించి రైతులకు సుమారు రూ.10.40 కోట్లకుపైగా, గుండాలపేట గ్రామపంచాయతీ పరిధిలో ఐదు ఎకరాలపైన భూముకి సుమారు 3.12 కోట్లు చెల్లించాల్సి ఉంది. జగనన్న కాలనీకి భూములు సేకరించి సుమారు ఏడేళ్లయినా పరిహారం అందకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బులు వస్తే ఏదో ఒక వ్యాపారం చేసుకోవాలని, పిల్లలను చదివించుకోవాలని, పెళ్లిళ్లు చేయాలని భావించిన రైతులు నానా కష్టాలు పడుతున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పరిహారం చెల్లింపుపై స్పందించకపోవడంతో మరింత ఆందోళన చెందుతున్నారు. ఆ భూముల్లో ఒక్క లబ్ధిదారు కూడా ఇల్లు కట్టకపోవడంతో వేసిన సర్వే రాళ్లు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. పరిహారం కోసం గత కొన్నాళ్లగా అధికారులకు వినతులు ఇస్తున్నా ఎటువంటి స్పందనా లేకపోవడంతో భూములిచ్చిన రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

భూములు తీసుకొని ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. జగన్న కాలనీకి సంవత్సరానికి రెండు పంటలు పండే ఎకరన్నర భూమిని నా వద్ద తీసుకున్నారు. పంట పొలమూ లేక డబ్బులు రాక పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి వెంటనే పరిహారం చెల్లించాలి.

-పిట్ట అప్పలరాజు, సారిక గ్రామం

నా కుమార్తె పెళ్లికి పడరాని పాట్లు పడ్డాను

జగనన్న కాలనీకి ఇచ్చిన భూమికి పరిహారంగా డబ్బులు వస్తాయని ఆశించి నా కుమార్తె వివాహం నిశ్చయించుకున్నాం. సుమారు నాకు సుమారు రూ.50 లక్షలు రావాల్సి ఉంది, ఆ డబ్బులతో కుమార్తె వివాహం తాపీగా చేద్దామనుకున్నాను. ఆ పరిస్థితి లేకుండా పోయి నానా అవస్థలు పడాల్సి వచ్చింది. అధికారులకు, నాయకులకు అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదు.

-కంది జగదీష్ కుమార్, గుండాలపేట

బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి

రైతులకు ఇంకా పరిహారం రావాల్సిన విషయం వాస్తవమే. గృహ వసతి పోర్టల్‌లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎక్కువ మందికి పరిహారం చెల్లించారు. ఇంకా కొద్దిమందికి రైతులకు డబ్బులు రావాల్సి ఉంది. ప్రభుత్వం ఇంకా నిధులు విడుదల చేయలేదు.

-ఎన్. కూర్మనాథరావు, తహశీల్దార్, విజయనగరం

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి చక్కా నాగ సునీత,** భర్త: వెంకట నాగ మల్లేశ్వరరావు, ఫ్లాట్ నెం. టి6, బ్లాక్ నెం. సి9, న్యూ ఎన్‌టిఆర్ నగర్, మల్లాయపాలెం, గుడివాడ, కృష్ణాజిల్లా-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,91,643.05/-** (అక్షరాలా మూడు లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మరియు ఐదు పైసలు మాత్రమే) అకౌంట్స్ **శ్రీమతి చక్కా నాగ సునీత,** భర్త: వెంకట నాగ మల్లేశ్వరరావు **(లోన్ అకౌంట్ నెం. 01466650000121)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 13-06-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,91,643.05/-** (అక్షరాలా మూడు లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మరియు ఐదు పైసలు మాత్రమే) + **ది.29.05.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ -1: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిమితులలోని మల్లాయపాలెం, గుడివాడ గ్రామంలో ఉన్న భూమి. సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో మొత్తం ఎకరా 77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్- 2: గుడివాడ, మల్లాయపాలెం, ఎన్‌టిఆర్ నగర్ (కొత్త పేరు), వైఎస్ఆర్ జగనన్న నగర్ (పాత పేరు), సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లోని పిఎమ్ఎవై(యు), బ్లాక్ నెం. సి9లోని మొత్తం 430 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియాలో తగిన వాటాతో సహా) 704 చదరపు గజాల బ్లాక్ ఏరియా మొత్తం విస్తీర్ణంలో 22 చదరపు గజాల అవిభక్త వాటా గల భూమి, మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. టి6. **(సి9 బ్లాక్) బ్లాక్ హద్దులు: ఉత్తరం:** 9 మీటర్ల రోడ్డు, **దక్షిణం:** బ్లాక్-ఎ1, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** బ్లాక్- సి10, **మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి6 హద్దులు: ఉత్తరం:** మెట్లు, **దక్షిణం:** సి9-టి5 ఫ్లాట్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ స్థలం.

తేది: 10-11-2025 | అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కె.టి.ఆర్. ఉమెన్స్ కాలేజీ బ్రాంచి (815420)
1-618-1సి, సిడబ్ల్యుసి గోడౌన్స్ ఎదురుగా, పామర్రు రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 521301

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, కెటిఆర్ ఉమెన్స్ కాలేజీ బ్రాంచి, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) శ్రీమతి పాలూరి లక్ష్మీదుర్గ,** ఫ్లాట్ నెం. జి9, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం. బి13, వైయస్ఆర్ జగనన్న నగర్, టిడ్కో హౌసెస్, మల్లయపాలెం గ్రామం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301. **2) శ్రీమతి పాలూరి లక్ష్మీదుర్గ,** 8-76, శ్రీరాంపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301 వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,76,902/- (అక్షరాలా మూడు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల రెండు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 21-10-2024 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారము **తేది. 07-11-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,76,902/-** (అక్షరాలా మూడు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల రెండు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు తర్వాత రికవరీ చేసిన మొత్తాన్ని తగ్గించుకోవాలి)

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధి, మల్లయపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 వద్ద మొత్తం ఎకరా 77.46 సెంట్ల విస్తీర్ణంలోని స్థలము నందు బ్లాక్ నెం. బి13 వద్ద అవిభక్త వాటా 22 చ॥గ॥ల స్థలము. హద్దులు : తూర్పు : బ్లాక్ బి14, దక్షిణం : బ్లాక్ సి122, పడమర : బ్లాక్ బి12, ఉత్తరం : 12 మీ. రోడ్డు.

షెడ్యూల్-బి : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధి, మల్లయపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 వద్ద బ్లాక్ నెం. బి13 వద్ద గ్రౌండ్ ఫ్లోర్‌లో మొత్తం 365 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఫ్లాట్ నెం. 59. హద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : బి13-జి8 ఫ్లాట్, పడమర : ఖాళీ స్థలము, ఉత్తరం : మెట్లు.

తేది : 07-11-2025 | అధీకృత అధికారి,
స్థలం : గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి దండబత్తిన లావణ్య,** భర్త: ఆనంద రత్నాకర్, ఫ్లాట్ నెం. టి8, బ్లాక్ నెం. సి10, న్యూ ఎన్‌టిఆర్ నగర్, మల్లాయపాలెం, గుడివాడ, కృష్ణా జిల్లా-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,90,605.85/-** (అక్షరాలా మూడు లక్షల తొంభై వేల ఆరు వందల ఐదు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) అకౌంట్స్ **శ్రీమతి దండబత్తిన లావణ్య,** భర్త: ఆనంద రత్నాకర్ **(లోన్ అకౌంట్ నెం. 01466650000055)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 13-06-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,90,605.85/-** (అక్షరాలా మూడు లక్షల తొంభై వేల ఆరు వందల ఐదు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) + **ది.29.05.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ -1: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిమితులలోని మల్లాయపాలెం, గుడివాడ రూరల్‌లో ఉన్న భూమి. సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో మొత్తం ఎకరా 77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్- 2: గుడివాడ, మల్లాయపాలెం, ఎన్‌టిఆర్ నగర్ (కొత్త పేరు), వైఎస్ఆర్ జగనన్న నగర్ (పాత పేరు), సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లోని పిఎమ్ఎవై(యు), బ్లాక్ నెం. సి10లోని మొత్తం 430 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియాలో తగిన వాటాతో సహా) 704 చదరపు గజాల బ్లాక్ ఏరియా మొత్తం విస్తీర్ణంలో 22 చదరపు గజాల అవిభక్త వాటా గల భూమి, మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. టి8. **(సి10 బ్లాక్) బ్లాక్ హద్దులు: ఉత్తరం:** 9 మీటర్ల రోడ్డు, **దక్షిణం:** బ్లాక్-సి1, **తూర్పు:** బ్లాక్ - సి9, **పడమర:** బ్లాక్- సి82, **మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి8 హద్దులు: ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** సి10-టి7 ఫ్లాట్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ స్థలం.

తేది: 10-11-2025 | అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి పుల్లపాటి విజయ నిర్మల,** భర్త: వీరబాపయ్య, ఫ్లాట్ నెం. ఎస్2, బ్లాక్ నెం. సి90, న్యూ ఎన్‌టిఆర్ నగర్, మల్లాయపాలెం, గుడివాడ, కృష్ణాజిల్లా-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,14,211.90/-** (అక్షరాలా మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయల తొంభై పైసలు మాత్రమే) అకౌంట్స్ **శ్రీమతి పుల్లపాటి విజయ నిర్మల,** భర్త: వీరబాపయ్య **(లోన్ అకౌంట్ నెం. 01466650000223)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 21-06-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,14,211.90/-** (అక్షరాలా మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయల తొంభై పైసలు మాత్రమే) + **ది.24.05.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ -1: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిమితులలోని మల్లాయపాలెం, గుడివాడ రూరల్ లో ఉన్న భూమి. సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో మొత్తం ఎకరా 77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్- 2: గుడివాడ, మల్లాయపాలెం, ఎన్‌టిఆర్ నగర్ (కొత్త పేరు), వైఎస్ఆర్ జగనన్న నగర్ (పాత పేరు), సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లోని పిఎమ్ఎవై(యు), బ్లాక్ నెం. సి90 లోని మొత్తం 430 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియాలో తగిన వాటాతో సహా) 1056 చదరపు గజాల బ్లాక్ ఏరియా మొత్తం విస్తీర్ణంలో 22 చదరపు గజాల అవిభక్త వాటా గల భూమి, రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం. ఎస్2. **(సి90 బ్లాక్) బ్లాక్ హద్దులు: ఉత్తరం:** 9 మీటర్ల రోడ్డు, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** బ్లాక్ - సి89, **పడమర:** బ్లాక్- సి91, **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్2 హద్దులు: ఉత్తరం:** సి90-ఎస్1 ఫ్లాట్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** కారిడార్.

తేది: 10-11-2025 | అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కె.టి.ఆర్. ఉమెన్స్ కాలేజీ బ్రాంచి (815420)
1-618-1సి, సిడబ్ల్యుసి గోడౌన్స్ ఎదురుగా, పామర్రు రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 521301

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, కెటిఆర్ ఉమెన్స్ కాలేజీ బ్రాంచి, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) శ్రీమతి జంపని హైమవతి,** ఫ్లాట్ నెం. ఎస్11, 2వ అంతస్తు, బ్లాక్ నెం. సి94, వైయస్ఆర్ జగనన్న నగర్, టిడ్కో హౌసెస్, మల్లయపాలెం గ్రామం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301. **2) శ్రీమతి జంపని హైమవతి,** భర్త : సూరిబాబు, 5-84-11, డ్రైవర్ కాలనీ, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301 వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,21,728/- (అక్షరాలా మూడు లక్షల ఇరవై ఒక్క వేయి ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 21-10-2024 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారము **తేది. 07-11-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,21,728/-** (అక్షరాలా మూడు లక్షల ఇరవై ఒక్క వేయి ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు తర్వాత రికవరీ చేసిన మొత్తాన్ని తగ్గించుకోవాలి)

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధి, మల్లయపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 వద్ద మొత్తం ఎకరా 77.46 సెంట్ల విస్తీర్ణంలోని స్థలము నందు బ్లాక్ నెం. సి94 వద్ద అవిభక్త వాటా 22 చ॥గ॥ల స్థలము. హద్దులు : తూర్పు : బ్లాక్ సి99, దక్షిణం : 9 మీ. రోడ్డు, పడమర : బ్లాక్ సి 93, ఉత్తరం : బ్లాక్ నెం. సి99.

షెడ్యూల్-బి : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధి, మల్లయపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 వద్ద బ్లాక్ నెం. సి94 వద్ద 2వ అంతస్తులో మొత్తం 430 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఫ్లాట్ నెం. ఎస్11. హద్దులు : తూర్పు : ఖాళీ స్థలము, దక్షిణం : సి94-ఎస్12 ఫ్లాట్, పడమర : కారిడార్, ఉత్తరం : ఖాళీ స్థలము.

తేది : 07-11-2025 | అధీకృత అధికారి,
స్థలం : గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి మేదేపల్లి స్వప్న,** భర్త: మేదేపల్లి నిక్సన్, ఫ్లాట్ నెం. టి1, బ్లాక్ నెం. సి9, న్యూ ఎన్‌టిఆర్ నగర్, మల్లాయపాలెం, గుడివాడ వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,86,581.50/-** (అక్షరాలా మూడు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల ఎనభై ఒక రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే) అకౌంట్స్ **శ్రీమతి మేదేపల్లి స్వప్న,** భర్త: మేదేపల్లి నిక్సన్ **(లోన్ అకౌంట్ నెం. 01466650000138)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 13-06-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,86,581.50/-** (అక్షరాలా మూడు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల ఎనభై ఒక రూపాయల యాభై పైసలు మాత్రమే) + **ది.10.03.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ -1: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిమితులలోని మల్లాయపాలెం, గుడివాడ రూరల్ లో ఉన్న భూమి. సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో మొత్తం ఎకరా 77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్- 2: గుడివాడ, మల్లాయపాలెం, ఎన్‌టిఆర్ నగర్ (కొత్త పేరు), వైఎస్ఆర్ జగనన్న నగర్ (పాత పేరు), సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లోని పిఎమ్ఎవై(యు), బ్లాక్ నెం. సి9లోని మొత్తం 430 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియాలో తగిన వాటాతో సహా) 704 చదరపు గజాల బ్లాక్ ఏరియా మొత్తం విస్తీర్ణంలో 22 చదరపు గజాల అవిభక్త వాటా గల భూమి, మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. టి1. **(సి9 బ్లాక్) బ్లాక్ హద్దులు: ఉత్తరం:** 9 మీటర్ల రోడ్డు, **దక్షిణం:** బ్లాక్-ఎ1, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** బ్లాక్- సి10, **మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి1 హద్దులు: ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** సి9-టి2 ఫ్లాట్, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** కారిడార్.

తేది: 10-11-2025 | అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి షేక్ సలీమున్నీసా,** భర్త: షేక్ అల్లా భక్షు, ఫ్లాట్ నెం. ఎస్4, బ్లాక్ నెం. సి88, న్యూ ఎన్‌టిఆర్ నగర్, మల్లాయపాలెం, గుడివాడ, కృష్ణాజిల్లా-521301 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,45,515/-** (అక్షరాలా మూడు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల పదిహేను రూపాయలు మాత్రమే) అకౌంట్స్ **శ్రీమతి షేక్ సలీమున్నీసా,** భర్త: షేక్ అల్లా భక్షు **(లోన్ అకౌంట్ నెం. 01466650000093)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 13-06-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,45,515/-** (అక్షరాలా మూడు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల పదిహేను రూపాయలు మాత్రమే) + **ది.04.03.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ -1: కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్, గుడివాడ సబ్ రిజిస్ట్రేషన్, గుడివాడ మున్సిపాలిటీ పరిమితులలోని మల్లాయపాలెం, గుడివాడ రూరల్‌లో ఉన్న భూమి. సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లో మొత్తం ఎకరా 77.46 సెంట్ల భూమి.

షెడ్యూల్- 2: గుడివాడ, మల్లాయపాలెం, ఎన్‌టిఆర్ నగర్ (కొత్త పేరు), వైఎస్ఆర్ జగనన్న నగర్ (పాత పేరు), సర్వే నెంబర్లు 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349లోని పిఎమ్ఎవై(యు), బ్లాక్ నెం. సి88లోని మొత్తం 430 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియాలో తగిన వాటాతో సహా) 1056 చదరపు గజాల బ్లాక్ మొత్తం విస్తీర్ణంలో 22 చదరపు గజాల అవిభక్త వాటా గల భూమి, రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం. ఎస్4. **(సి88 బ్లాక్) బ్లాక్ హద్దులు: ఉత్తరం:** 9 మీటర్ల రోడ్డు, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** 12 మీటర్ల రోడ్డు, **పడమర:** బ్లాక్- సి89, **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్4 హద్దులు: ఉత్తరం:** సి88-ఎస్3 ఫ్లాట్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** కారిడార్.

తేది: 10-11-2025 | అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కె.టి.ఆర్. ఉమెన్స్ కాలేజీ బ్రాంచి (815420)
1-618-1సి, సిడబ్ల్యుసి గోడౌన్స్ ఎదురుగా, పామర్రు రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 521301

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, కెటిఆర్ ఉమెన్స్ కాలేజీ బ్రాంచి, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) శ్రీమతి చింతల వెంకటలక్ష్మి,** ఫ్లాట్ నెం. టి3, 3వ అంతస్తు, బ్లాక్ నెం. సి12, వైయస్ఆర్ జగనన్న నగర్, టిడ్కో హౌసెస్, మల్లయపాలెం గ్రామం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301. **2) శ్రీమతి చింతల వెంకటలక్ష్మి,** భర్త : శామ్యూలు, 11/323-1, 11వ వార్డు, దనియాలపేట, గుడివాడ, కృష్ణా జిల్లా, ఎపి - 521301 వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,55,095.75/- (అక్షరాలా మూడు లక్షల యాభై ఐదు వేల తొంభై ఐదు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 21-10-2024 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారము **తేది. 07-11-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,55,095.75/-** (అక్షరాలా మూడు లక్షల యాభై ఐదు వేల తొంభై ఐదు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు తర్వాత రికవరీ చేసిన మొత్తాన్ని తగ్గించుకోవాలి)

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధి, మల్లయపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 వద్ద మొత్తం ఎకరా 77.46 సెంట్ల విస్తీర్ణంలోని స్థలము నందు బ్లాక్ నెం. సి12 వద్ద అవిభక్త వాటా 22 చ॥గ॥ల స్థలము. హద్దులు : తూర్పు : బ్లాక్ సి11, దక్షిణం : బ్లాక్ సి4, పడమర : 12 మీ. రోడ్డు, ఉత్తరం : 9 మీ. రోడ్డు.

షెడ్యూల్-బి : కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారపరిధి, మల్లయపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 320, 321, 322-1, 323, 324, 325, 326-2, 327, 329-1, 329-2, 329-3, 330-2, 334, 348-1, 349 వద్ద బ్లాక్ నెం. సి12 వద్ద 3వ అంతస్తులో మొత్తం 430 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఫ్లాట్ నెం. టి-3. హద్దులు : తూర్పు : ఖాళీ స్థలము, దక్షిణం : సి12-టి4 ఫ్లాట్, పడమర : కారిడార్, ఉత్తరం : ఖాళీ స్థలము.

తేది : 07-11-2025 | అధీకృత అధికారి,
స్థలం : గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'ఫైనల్లీ ట్రూ ఫ్రెండ్' పుస్తక ఆవిష్కరణ సందర్భంగా

బాలలం మేము బాలలం

బాలలం మేము బాలలం
బడికి పోయేటి బాలలం
భావి భారత పౌరులం
నవ సమాజ నిర్మాతలం

ఆటలు పాటలు మావే
జ్ఞానమూ శక్తులూ మావే
ర్యాంకులు ప్రైజులు మావే
విజయం వైపు అడుగులు మావే

మేమే రేపటి సైంటిస్టులం
విశ్వ రహస్యాలు వీడదీసే వెలుగులం
మేమే రేపటి ఆటగాళ్లం
దేశ కీర్తి గగనమందు నింపే గలగలలం
మేమే రేపటి నాయకులం
న్యాయం ధర్మాల కాపాడువారలం
మేమే రేపటి దేశ నిర్మాతలం
అభివృద్ధి దిశగా నడిపించువారలం

మేమే పౌరులం సత్యనిష్ఠులం
దేశాన్ని తీర్చిదిద్దే నిర్మాణ దక్షులం
జ్ఞానం, శ్రమ, సేవలతో
దేశాన్ని నడిపే మహాబలులం.

- పూసపాటి రోహిత్ కన్నా,
5వ తరగతి,
నివేదిత స్కూలు, ఇంకొల్లు, బాపట్ల.
99121 97694 (మా నాన్న)

నేను గీసిన బొమ్మ

ఎల్.మహిత,
8వ తరగతి,
జెడ్‌పిహెచ్ స్కూలు,
వడ్డేశ్వరం,
గుంటూరు జిల్లా.

గుర్రాల సాత్విక్,
6వ తరగతి,
జెడ్‌పిహెచ్ఎస్,
మునుకుళ్ల,
తిరువూరు మండలం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆయుషి .. అనేక కళల కృషి ...

'పిల్లలకి ఏం తెలుసులే! వాళ్లు చిన్నవాళ్లు..' అని చాలామంది పెద్దలు కొట్టిపారేస్తారు. కానీ పిల్లల చుట్టూ మనం కల్పించే వాతావరణం వాళ్లని ఎన్నో అద్భుతాలు చేసేలా తయారు చేస్తుంది. అలా ఓ అమ్మానాన్న, అమ్మమ్మ, తాతమ్మ చిన్నారి ఆయుషిని ఉన్నతంగా తీర్చిదిద్దారు. కుటుంబం ఇచ్చిన ప్రోత్సాహంతో హైద్రాబాద్‌కి చెందిన సింహాద్రి ఆయుషి బహుముఖ ప్రజ్ఞతో రాణిస్తోంది. తను ఎంచక్కా బొమ్మలు వేస్తుంది. కవితలు రాస్తుంది. కార్టూనిస్టుగా బహుమతులు కూడా గెలుచుకుంది. థైక్వాండోలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపింది. ఇప్పుడైతే ఏకంగా ఒక నవలనే రాసేసింది. 'ఫైనల్లీ ట్రూ ఫ్రెండ్' పేరుతో రాసిన తన నవలకి తనే బొమ్మలు వేసుకుంది. చదువులో ఎప్పుడూ ముందుండే ఆయుషి అల్లరిలోనూ ఫస్టే..

నేడు బాలల దినోత్సవం

శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న ఆయుషి తల్లి సింహాద్రి శిరీష, తండ్రి గిరిధర గోపాల. గిరిధర డిఆర్‌డిఓలో గెజిటెడ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శిరీష, పిల్లల రచయితగా రాణిస్తున్నారు. శిరీషది ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వెంకటరెడ్డి పాలెం. ఆయుషి అమ్మమ్మ, తాతమ్మ సింహాద్రి సరోజిని, సింహాద్రి పుల్లమ్మ. ఆయుషి గురించి మరిన్ని విషయాలు తెలుసుకునేముందు వీళ్లందరీ పరిచయం తప్పనిసరి.

కోపం, భయం ఎలా అధిగమించాలంటే..

క్లాసురూంలో టీచర్ చెప్పే పాఠాలు కష్టంగా వినే పిల్లలు, కోపాన్ని, సంతోషాన్ని, దు:ఖాన్ని, బాధని ఎలా వ్యక్తపరచాలో తెలియక తికమక పడే పిల్లలు మన చుట్టూ బోలెడుమంది. ఈ పరిస్థితిని ఆయుషి ఎలా అధిగమించిందో ఇలా చెప్పింది. 'నాకు కోపం వచ్చినప్పుడు, బాధ కలిగినప్పుడు, సంతోషం వేసినా వెంటనే బొమ్మలు వేస్తాను. లేదా ఆ ఎమోషన్ గురించి నాలుగు మాటలు పుస్తకంలో రాసుకుంటాను. అప్పుడు మనసు చాలా తేలికగా ఉంటుంది' అని చెప్పింది. 'టీచర్లు పాఠాలు చెబుతున్నప్పుడు కూడా తన చేతిలో పెన్ను ఆ విషయాలని బొమ్మల రూపంలో గీస్తూ ఉంటాయి' అని ఆయుషి అమ్మ శిరీష చెప్పారు.

ఆయుషి కూడా ఇంకొన్ని విషయాలు మాట్లాడింది. 'మనకి చాలా భయాలు ఉంటాయి. పురుగులని చూస్తే భయమేస్తుంది. చీకటిని చూసి చాలామంది భయపడతారు. కానీ నేనైతే ఆ చీకటిని తీక్షణంగా చూడమని చెబుతాను. ఎలా అంటే ఆకాశం వైపు చూస్తే అక్కడ చాలా చీకటి కనిపిస్తుంది. కానీ అక్కడే చాలా నక్షత్రాలు ఉంటాయి. అంటే చీకటి వెనకే వెలుగు ఉందని అర్థం చేసుకోవాలి. అలాగే బొద్దింకలు లాంటి పురుగులని చూసి భయపడకుండా వాటిమీద ఉన్న అందమైన పొరలని పరిశీలిస్తే.. మనకి ఆ భయం పోతుంది' అని చెబుతుంటే ఇంత చిన్నపిల్ల ఎంత బాగా ఆలోచిస్తుందో అనిపించకమానదు.

పర్యావరణం గురించి ఇలా..

పర్యావరణం గురించి కూడా ఆయుషి మాట్లాడింది. 'నీటిని వృధా చేయొద్దు' అని చెబుతోంది. ప్రకృతి మనకి చాలా ఇచ్చింది. కొన్నింటిని కోల్పోయినా మనం జీవించగలం. కానీ నీరు అలా కాదు.. నీటిని కోల్పోతే తిరిగి పొందలేం. ఇప్పటి వరకు ప్రకృతి కోల్పోయిన అరుదైన జంతువులు, పక్షులన్నింటినీ తిరిగి తీసుకురావాలని నాకు ఎంతో ఆశ' అని అంటోంది. పిల్లలు ప్రకృతిని ఎంతలా ప్రేమిస్తారు, దానికి హాని కలిగితే ఎంతలా తల్లడిల్లుతారో అనడానికి ఆయుషి మాటలు ఉదాహరణ.

100 పుస్తకాలకి పైగా...

మూడవ తరగతి నుండే కవితలు రాయడం ప్రారంభించిన ఆయుషి ఇప్పటికి 100కి పైగా పుస్తకాలు చదివింది. తనకి ఇష్టమైన రచయిత 'రోల్డాహ్ల్'. ఆయన రాసిన 'చార్లీ అండ్ ద చాక్లెట్ ఫ్యాక్టరీ', 'బిఎఫ్‌జి (బిగ్ ఫ్రెండ్లీజెయింట్)', 'ద విచెస్' అంటే ఎంతో ఇష్టం. సుధామూర్తి రాసిన 'ద మ్యాజిక్ ఆఫ్ ద లాస్ట్ టెంపుల్' వంటి పిల్లల పుస్తకాలు, ఆంటోని డె సెయింట్– యురుపెరీ రాసిన 'లిటిల్ ప్రిన్స్', సామ్యుల్ ఎల్ క్లెమిన్స్, మేరీ పాప్ ఓస్‌బెర్న్.. వంటి ఎన్నో పుస్తకాలని చదివేసిన ఆయుషి తీరిక దొరికినప్పుడల్లా పుస్తకాలతోనే గడుపుతుంది.

తాతమ్మ చెప్పిన కథలు, కవితలు వింటూ పెరిగిన ఆయుషి, అమ్మమ్మ పెంపకంలో అక్షరాలు నేర్చుకుంది. క్లాసురూంలో చెప్పిన పాఠాలకి అమ్మ ఒడిలో మెరుగులు దిద్దుకుంది. అయితే బొమ్మలు గీసే ప్రతిభ మాత్రం తనకే దక్కాలి.

అమ్మ రాసిన పుస్తకాలకి బొమ్మలు

శిరీష ఇప్పటివరకు రాసిన ఎన్నో పిల్లల కవితలు, కథలకి ఆయుషినే బొమ్మలు వేసింది. 'అమ్మమాట', 'విరిజల్లు', 'టింకూ' వంటి రచనలకి అట్టమీది బొమ్మలు కూడా వేసి ఔరా అనిపించింది. కూతురి ప్రావీణ్యం గురించి శిరీష ఇలా చెప్పారు : 'నేను కథలు చదువుతుంటే ఏదైన సందర్భం తనకి బాగా నచ్చితే వెంటనే అక్కడ ఓ బొమ్మ గీసి నా చేతిలో పెట్టేది. కవితల పుస్తకానికైతే గంటలో అన్ని బొమ్మలూ వేసేసింది. తన ప్రతి ఎమోషన్ బొమ్మల రూపంలో చూపించడం తనకి మొదటినుండి అలవాటు. ఎమోషన్ బట్టీ ఆ బొమ్మలు ముఖ కవళికలు మారిపోతుంటాయి' అని కూతురి గురించి శిరీష మురిసిపోతూ చెప్పారు.

వివిధ కళల్లో...

బొమ్మలు వేస్తున్న ఆయుషిని మరింతగా తీర్చిదిద్దాలని శిరీష భావించారు. స్వామి–శివకుమారి దంపతుల వద్ద శిక్షణ ఇప్పించారు. కార్టూనిస్టు బాచీ దగ్గర కూడా శిక్షణ తీసుకుంటోంది. సంగీత సాధన చేస్తున్న ఆయుషి, వాయులీనం, గాత్రంలో నల్లాన్ చక్రవర్తుల బుచ్చాయాచార్యల వద్ద అభ్యసిస్తోంది. మొహమ్మద్ ఖలీల్ దగ్గర థైక్వాండో శిక్షణ తీసుకుని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రజత పతకం కూడా సాధించింది.

బహుమతులు–ప్రశంసలు..

ప్రముఖ కార్టూనిస్ట్ 'బాచీ' తన తల్లి స్మారకార్థం 2024లో నిర్వహించిన కార్టూన్ పోటీల్లో పాల్గొని స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకుంది. 'హాస్యానందం' మాస పత్రికకి కార్టున్లు గీస్తోంది. వారు ఇచ్చే ప్రోత్సాహక బహుమతుల్లో ఉత్తమ కార్టూన్‌గా ఆయుషి గీసిన కార్టూన్ ఎంపికైంది. ఈ ఏడాది 'రసమయి' సంస్థ నిర్వహించిన పోటీల్లో ఉగాది పురస్కారం కూడా అందుకుంది. ఇలా పలు పోటీల్లో పాల్గొనడం, ప్రశంసాపత్రాలు, అవార్డులు తీసుకుంటున్న ఆయుషిని చూసి స్నేహితులు, టీచర్లు, కుటుంబసభ్యులు ఎంతో గర్వపడుతున్నారు.

ఆయుషిని చూసి నేను కూడా నేర్చుకుంటున్నాను

'కథలు, కవితలు రాస్తున్న నాకు ఆయుషి గొప్ప స్ఫూర్తినిస్తోంది. ఇది నేను అసలు ఊహించలేదు. చిన్నప్పటి నుండి చాలా అలవోకగా బొమ్మలు గీసేది. తను వేసిన బొమ్మలు చూసి నేను ఆశ్చర్యపోయిన సందర్భాలే ఎక్కువ. కార్టూనిస్ట్‌గా కూడా రాణిస్తుంటే నాకు కూడా తనలా బొమ్మలు గీయాలని అనిపించింది. ప్రస్తుతం నేను కూడా కార్టూన్‌లు గీస్తున్నాను. పలు పత్రికల్లో అవి ప్రచురితమవుతున్నాయి కూడా' అని శిరీష చెప్పారు. కూతుర్ని చూసి తల్లి స్ఫూర్తి పొందడం నిజంగా అద్భుతం కదా!

'ఫైనల్లీ ట్రూ ఫ్రెండ్'..

ఆయుషి రాసిన ఈ నవలలో ప్రణతి అనే విద్యార్థిని క్లాసు రూంలో తనకెదురైన చేదు అనుభవాన్ని ఎలా అధిగమించింది. అందుకోసం తన ఊహా స్నేహితురాలు 'ఎలైన్' ఎలా సాయపడింది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు, ప్రకృతి గురించి చర్చించుకునే విషయాలు, అమ్మ పోగొట్టే భయాలు ... ఇలా ప్రతి ఒక్కటి ఎంతో బాగా వర్ణించింది. పుస్తకం చదువుతుంటే ఒక చిన్న పిల్ల మొదటిసారి రాసినట్లు అనిపించదు. చిన్న చిన్న వ్యాక్యాల్లో మంచి వ్యాకరణంతో వాటిని ఆయుషి తీర్చిదిద్దింది. ఈ రోజు బాలల దినోత్సవం సందర్భంగా ఆయుషి లాంటి బహుముఖ ప్రజ్ఞశీలి గురించి తెలుసుకుంటుంటే మన పిల్లలని కూడా ప్రోత్సహించాలి అనిపిస్తోంది కదూ!

- జ్యోతిర్మయి

'గ్లోబ్‌ట్రాటర్'గా మహేష్‌బాబు



కథానాయకుడు మహేష్‌బాబు–రాజమౌళి కాంబోలో వస్తున్న 'ఎస్ఎస్ఎంబి 29' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈనెల 15న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను చిత్ర యూనిట్ ఆవిష్కరించనుంది. జియో హాట్‌స్టార్ ఈ ఈవెంట్‌ను లైవ్ స్ట్రీమింగ్ చేయనుంది. ప్రస్తుతానికి 'ఎస్ఎస్ఎంబి 29', గ్లోబ్ ట్రాటర్ వంటి వర్కింగ్ టైటిల్స్‌తో పిలుస్తున్నారు. 'సమయం దగ్గర పడింది. ఈ బిగ్ మూమెంట్‌ని జరుపుకోవడానికి ఇంతకంటే మంచి ప్లేస్ ఇంకేముంటుంది? నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో చాలా ప్రేమ, చాలా ఉత్సాహంగా, ఇదంతా మీ కోసమే, ప్రపంచం ఇప్పుడు 'గ్లోబ్ ట్రాటర్' చుట్టూ తిరుగుతుంది' అని రాజమౌళి తనయుడు కార్తికేయ వీడియోను షేర్ చేశారు. ప్రధాన పాత్రధారుల ఫస్ట్‌లుక్ పోస్టర్లతో టైటిల్‌ను ప్రకటిస్తారా? గ్లింప్స్ లాంటిది రిలీజ్ చేస్తారా? అనేది తెలియాల్సి ఉంది. ఈ సినిమాకు 'మహారాజ్', 'గ్లోబ్ ట్రాటర్', 'గరుడ', 'జెన్ 63' వంటి టైటిళ్లు ప్రచారంలో ఉన్నాయి. కాగా, కథానాయకుడు పేరు ఈ సినిమాలో 'రుద్ర' అని సమాచారం. రుద్ర, వారణాసి వంటి పేర్లు కూడా సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. 'అవతార్ 3' ప్రచార కార్యక్రమాల కోసం హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ ఇదే సమయంలో ఇండియాను రానున్నారు. ఆయన చేత టైటిల్ రివీల్ చేయించాలనేది దర్శకుడు రాజమౌళి ఆలోచన. మహేష్‌బాబుకు జోడీగా కథానాయిక ప్రియాంకా చోప్రా నటిస్తున్నారు. తమిళ, మలయాళ నటులు మాధవన్, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇతర పాత్రలు చేస్తున్నారు. పాసులు ఉన్న వారు మాత్రమే ఈవెంట్‌కు హాజరు కావాలని రాజమౌళి ఓ వీడియో విడుదల చేశారు.

20 నుంచి గోవాలో 'ఇఫీ'

ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) 56వ ఎడిషన్ ఈ నెల 20 నుంచి 28 వరకు గోవాలో జరగనుంది. దాదాపు 80 దేశాలకు చెందిన 240 చిత్రాలు ఈ చిత్రోత్సవాల్లో ప్రదర్శితం కానున్నాయి. ఈ వేడుకలకు ప్రముఖ ఫిల్మ్‌మేకర్ శేఖర్ కపూర్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇండియన్ పనోరమా సెక్షన్ జ్యూరీ చైర్మన్‌గా దర్శక, నిర్మాత, నటుడు రాజ్ బుందేలా నియమితులయ్యారు. జ్యూరీ సభ్యులుగా కృష్ణ హెబ్బాళే, కమలేష్ కె.మిశ్రా, మలయ్ రే, సుభాష్ సెహగల్, అరుణ్ భక్షి, అసీమ్ సిన్హా అశోక్ శరణ్, సుకుమార్ జతానియా, బిఎస్ బసవరాజు, అమరేష్ చక్రవర్తి, నెపోలియన్ థంగా, జడుమోని దత్తా ఉన్నారు. ఈ ప్యానెల్‌లో మహిళలకు చోటు దక్కకపోవడంతో సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. లోకల్ టాలెంట్‌ని ప్రోత్సహించడం లేదంటూ కొంకణి దర్శక, రచయిత ఎస్.లక్ష్మీకాంత్ 'ఇఫీ' వైఖరిని తప్పుపట్టారు. పలు అవార్డులు, రివార్డులు పొందిన కొంకణి షార్ట్‌ఫిల్మ్ 'ఆన్సెస్సావో'ని ప్రదర్శనకు ఎంపిక చేయకపోవడాన్ని ఆయన విమర్శించారు. ఇక ఇండియన్ పనోరమా విభాగంలో 'సంక్రాంతికి వస్తున్నాం' (తెలుగు), 'అమరన్' (తమిళం), 'తుడరుమ్' (మలయాళం) 'సు ఫ్రమ్ సో' (కన్నడ), గ్రౌండ్ జీరో, తన్వి ది గ్రేట్, ఛావా, ది బెంగాలీ ఫైల్స్ (హిందీ) వంటి చిత్రాలతో పాటు పలు భాషలకు చెందిన దాదాపు 30 చిత్రాలు పోటీ పడుతున్నాయి.

స్నేహం గొప్పతనాన్ని తెలిపేలా తీశాం : హరీష్‌రెడ్డి

'జిగ్రీస్' సినిమాను సరికొత్తగా తెరకెక్కించాం. టైటిల్‌కు తగ్గట్టే నలుగురి స్నేహితుల కథ ఇది. చాలాసీన్లు హిలేరియస్‌గా అందరినీ నవ్విస్తాయి. కథ చూస్తున్నంతసేపూ ఇలాంటి ఫ్రెండ్స్ మన చుట్టూ కూడా ఉన్నారనిపించేలా అనిపిస్తుంది. చాలా సీన్లు కూడా మన కథనే వెండితెరపై చూపిస్తున్నారనే భావన కలుగుతుంది. కథ నడుస్తున్నంత సేపూ భావోద్వేగానికి గురవుతారు. లీడ్‌రోల్‌లో కృష్ణ బూరుగుల పర్ఫార్మెన్స్ అందరినీ మెప్పించేలా ఉంటుంది. రామ్ నితిన్ పాత్రలో ఒదిగిపోయాడు. ధీరజ్ ఆత్రేయ చాలా సహజంగా, అమాయమైన నటనతో కామెడీ పండించాడు. కమ్రాన్ అందించిన సంగీతం సన్నివేశాలకు తగ్గట్టుగా బాగా వచ్చింది' అని దర్శకుడు హరీష్‌రెడ్డి ఉప్పుల అన్నారు. జిగ్రీస్ శుక్రవారం విడుదల కానుంది.

21న 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్' తెలుగు వెర్షన్



ప్రపంచవ్యాప్తంగా రికార్డులు క్రియేట్ చేసి, 2024 ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయిన 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్' మూవీ తెలుగు వెర్షన్ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ట్రై లైట్ క్రియేషన్స్ నిర్మించిన ఈ మూవీని దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ మద్దతుతో ఈనెల 21న తెలుగు వెర్షన్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రాజా మాట్లాడుతూ 'క్షమాపణ అనేది చాలా గొప్పది. అందరి వల్ల అయ్యేది కాదు. రాణి మారియా త్యాగం గురించి సినిమా ఉంటుంది. 123 అవార్డులు పొందిన సినిమా ఇది. ఆస్కార్‌కు కూడా ఎంట్రీ వచ్చిన సినిమా' అని అన్నారు. దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ సిఇఒ ఐ.లూర్థురాజ్, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్, సిఎస్ఐ బిషప్ విల్సన్, డైరెక్టర్ వంశీకృష్ణ, నటుడు జక్కుల కృష్ణ మోహన్ తదితరులు చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

28న 'ఆంధ్ర కింగ్ తాలూకా'

కథానాయకుడు రామ్ పోతినేని నటించిన చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేష్‌బాబు పి దర్శకత్వం వహించారు. ఈనెల 28న థియేటర్లలోకి రానుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. కన్నడ నటుడు ఉపేంద్ర కీలకపాత్ర పోషించారు. వివేక్– మెర్విన్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

స్పిన్నర్లకు స్వర్గధామం

- దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ నేటినుంచే..
- ఉదయం 9.30గం॥ల నుంచి

కోల్‌కతా: భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈడెన్‌గార్డెన్స్ స్పిన్నర్లకు స్వర్గధామం. తొలి మూడురోజుల ఆట తర్వాత ఈ పిచ్ స్వభావం మారనుంది. చివరి రెండ్రోజులు స్పిన్నర్లు మ్యాచ్ విన్నర్లుగా మారనున్నారు. ఈ వేదికపై జరిగే టెస్ట్‌లో పటిష్ఠ దక్షిణాఫ్రికాకు చెక్ పెట్టాలని టీమిండియా భావిస్తోంది. తొలిసారి ఒక ఐసిసి ట్రోఫీ(డబ్ల్యుటిసి) చేజిక్కించుకున్న ఉత్సాహంతో దక్షిణాఫ్రికా జట్టు ఈ టెస్ట్ బరిలోకి దిగుతుండగా.. మరోవైపు టీమిండియా యువ క్రికెటర్లతో ఆ జట్టును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుంది. ఈ టూర్‌కు ముందు ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2–2తో సమం చేసిన శుభ్‌మన్ గిల్ సేన్ దుర్భేధ్యఫామ్‌లో ఉంది. ఇంటా, బయటా టెస్టుల్లో ఓటమి ఎరుగక జైత్రయాత్రను కొనసాగిస్తోంది. తొలి టెస్ట్‌కు ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. షమీ పునరాగమనం గురించి కీలకమైన వ్యాఖ్యలు చేశాడు. 'షమీ భాయ్‌లాంటి బౌలర్లు మనకు ఎక్కువగా లేరు. అయినప్పటికీ.. ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఫామ్‌లో ఉండడంతో అతడు జాతీయ జట్టులో చోటుకోసం కొంతకాలం వేచిచూడక తప్పదని పేర్కొన్నాడు. తదుపరి టెస్ట్ సిరీస్‌లపై కూడా ఒక కన్నేసి ఉంచామని, షమీకి ఏ క్షణంలోనైనా సెలెక్టర్లనుంచి పిలుపురావడం ఖాయమని పేర్కొన్నాడు. షమీ ఎంపికపై అంతిమ నిర్ణయం సెలెక్టర్లకే వదిలేస్తున్నా..' అని పేర్కొన్నాడు.

చివరిసారిగా ఈ మైదానంలో జరిగిన టెస్ట్‌లో బంగ్లాదేశ్‌పై టీమిండియా ఇన్నింగ్స్ 46పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దాదాపు ఆరేళ్ల తర్వాత ఇక్కడ మరో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. కరోనా తర్వాత ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్ జరిగిన దాఖలాలు లేవు. మరోవైపు నితీశ్ కుమార్ రెడ్డిని దక్షిణాఫ్రికా–ఎతో జరిగే వన్డే సిరీస్‌కు వెళ్లడంతో ధృవ్ జురెల్‌కు టీమిండియా జట్టులో చోటు ఖాయమైంది.

అందరి దృష్టి రిషబ్ పంత్ పైనే..

దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా–ఎతో జరిగిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి దిగి బ్యాటింగ్‌తో అలరించాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బిసిసిఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. తిరిగి మైదానంలోకి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు.

జట్లు(అంచనా)...

ఇండియా: శుభ్‌మన్ గిల్(కెప్టెన్), జైస్వాల్, సాయి సుదర్శన్, కెఎల్ రాహుల్, పంత్(వికెట్ కీపర్), జురెల్, జడేజా, సుందర్, కుల్దీప్, సిరాజ్, బుమ్రా.

దక్షిణాఫ్రికా: బవుమా(కెప్టెన్), మార్‌క్రమ్, రికెల్టన్, జోర్జి, స్టబ్స్, వెర్రెయనె, ముతుసామి, హేర్మర్, జాన్సెన్, మహరాజ్, రబడా.

గైక్వాడ్ సెంచరీ

- దక్షిణాఫ్రికా–ఎపై ఇండియా–ఎ గెలుపు

గైక్వాడ్ (117 పరుగులు

రాజ్‌కోట్: దక్షిణాఫ్రికా–ఎతో జరిగిన తొలి అనధికారిక వన్డేలో ఇండియా–ఎ జట్టు ఘన విజయం సాధించింది. దక్షిణాఫ్రికా–ఎ జట్టు నిర్దేశించిన 286పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా 49.3 ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్(117), అభిషేక్ శర్మ(31) తొలి వికెట్‌కు 64పరుగులు జతచేసి గట్టి పునాది వేశారు. ఆ తర్వాత కెప్టెన్ తిలక్ వర్మ(39) ఫర్వాలేదనిపించినా.. రియాన్ పరాగ్(8), వికెట్ కీపర్ ఇషాన్ కిషన్(17) నిరాశపరిచారు. చివర్లో తెలుగుతేజం నితీశ్ కుమార్ రెడ్డి(37)కి తోడు నిషాంత్ సద్ధు(29), హర్షిత్ రాణా(6) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. దక్షిణాఫ్రికా బౌలర్లు టియాన్, ఫోర్చ్యూన్‌కు రెండేసి బార్ట్‌మన్‌కు ఒక వికెట్ దక్కాయి. అంతకుముందు ఇండియా–ఎ బౌలర్లు రాణించడంతో దక్షిణాఫ్రికా–ఎ జట్టు 53పరుగులకే 5వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఫోరెస్టర్(77), డిలానో(90), ఫోర్చున్(59) అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో దక్షిణాఫ్రికా–ఎ జట్టు 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 285పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఇండియా–ఎ బౌలర్లు ఆర్షదీప్, హర్షిత్ రాణాకు రెండేసి, ప్రసిధ్, నిషాంత్, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డిలకు ఒక్కో వికెట్ దక్కాయి. ఇరుజట్ల మధ్య రెండో వన్డే ఆదివారం జరగనుంది.

ఒకేరోజు మూడు స్వర్ణ పతకాలు

- ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్



ఢాకా: ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో వెన్నం జ్యోతి సురేఖతో పాటు మిగిలిన ఆర్చర్లూ సత్తా చాటారు. దీంతో ఒకేరోజు భారత్‌కు మూడు స్వర్ణాలతో సహా మొత్తం నాలుగు పతకాలు దక్కాయి. జ్యోతి సురేఖ మహిళల వ్యక్తిగత విభాగంతో పాటు టీం విభాగాంలోనూ బంగారు పతకం సాధించగా.. మిక్స్‌డ్ విభాగంలో రజత పతకం సాధించడం కీలకపాత్ర పోషించింది. గురువారం జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం ఫైనల్లో 149–143పాయింట్ల తేడాతో తైపీ ఆర్చర్‌ను ఓడించింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో ప్రతికా ప్రదీప్‌పై 147–145పాయింట్ల తేడాతో చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. ఇక మహిళల కాంపౌండ్ టీం విభాగంలో జ్యోతి సురేఖ, ప్రతిక, దీప్‌క్షికలతో కూడిన భారతజట్టు 236–234 పాయింట్ల తేడాతో కొరియా జట్టును ఓడించి బంగారు పతకాన్ని ముద్దాడారు. తొలిరౌండ్‌లోనే భారత ఆర్చర్లు ఏకంగా 59పాయింట్లు సాధించి కొరియాకు ముచ్చెమటలు పట్టించారు. ఇక మిక్స్‌డ్ విభాగంలో వర్మ, ప్రథమేశ్, సాహిల్ జాదవ్‌లతో కూడిన భారతజట్టు స్వర్ణ పతక పోటీలో 229–230పాయింట్ల తేడాతో కజకిస్తాన్ చేతిలో ఓటమిపాలైంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68